సత్యం, సమర్థత, విశ్వసనీయత

WWW.SAKSHYAM.COM

# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

సంపుటి: 17 | సంచిక: 165

పేజీలు: 08 | వెల: రూ.2:00

హైదరాబాద్ | శుక్రవారం 12 జూన్ 2026

Published from Hyderabad, Vijayawada.

## ఖమ్మం రైతాంగానికి శాశ్వత సాగునీటి భద్రత

ప్రాజెక్టుల పూర్తి కోసం ప్రత్యేక కార్యాచరణ

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టీకరణ



హైదరాబాద్,జూన్11(సాక్ష్యం): ఖమ్మం రైతాంగానికి శాశ్వత సాగునీటి భద్రతే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా నీటిపారుదల ప్రాజెక్టుల పూర్తి కోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు. గురువారం జలసౌధలో ఉమ్మడి ఖమ్మం జిల్లా నీటిపారుదల ప్రాజెక్టులపై మంత్రి సమీక్ష నిర్వహించారు. సీతమ్మసాగర్ సహా అన్ని ప్రాజెక్టులను వేగవంతంగా

మిగతా 5 లో..



## ప్రత్యేక ప్రణాళికతో గోదావరి పుష్కరాలు

భక్తుల కోసం ఆర్టీసీ ప్రత్యేక సర్వీసులు

మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

సిద్దిపేట,జూన్11(సాక్ష్యం): రాబోయే 2027 గోదావరి పుష్కరాల కోసం ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళు_న్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు.

మిగతా 2 లో..




## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెరగాలి

డిఇవోలకు విద్యాశాఖ డైరెక్టర్ ఆదేశాలు

హైదరాబాద్,జూన్11(సాక్ష్యం): డీఈఓలకు తెలంగాణ ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచాలని

మిగతా 2 లో..



## కవిత టిఆర్ఎస్ పార్టీకి చిక్కులు

పార్టీ గుర్తింపుపై ఈసీకి అభ్యంతరాలు

న్యూఢిల్లీ,జూన్11(సాక్ష్యం): ఎమ్మెల్సీ కవిత కొత్త రాజకీయ పార్టీ పేరు చుట్టూ ఆసక్తికర పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. 'తెలంగాణ రక్షణ 'సేన' టిఆర్ఎస్ పార్టీకి ఊహించని అడ్డంకులు ఎదురవు తున్నాయి. ఈ పేరుపై ఇప్పటికే పలు అభ్యంతరాలు కేంద్ర ఎన్నికల సంఘం

మిగతా 2 లో..



# హైదరాబాద్‌కు లక్ష కోట్లివ్వండి

- మెట్రో నగరాల అభివృద్ధికి 'ఎం-6 టాస్క్‌ఫోర్స్'
- ప్రధాన నగరాలకు ప్రత్యేక నిధిని కేటాయించాలి
- 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా తెలంగాణ
- హైదరాబాద్‌కు ఐఐఎం కూడా రావాల్సిందే
- దేశాభివృద్ధికి విద్య, వైద్యమే బలమైన పునాది
- విద్య,వైద్యంతోనే వికసిత్ భారత్-2047 లక్ష్యం సాధ్యం
- వెనకబాటు నిర్మూలనకే యంగ్ ఇండియా స్కూల్స్ నిర్మాణం
- సామాజిక వెనుకబాటుకు విద్యలేమి కారణంగా తేలింది
- తెలంగాణ అభివృద్ధి నమూనాపై ప్రత్యేకంగా ప్రస్తావన
- నీతి ఆయోగ్ సమావేశంలో సీఎం రేవంత్ ప్రసంగం
- తెలంణాకు ఐఐఎం అసవరాన్ని గుర్తించాలని వినతి
- ప్రధాని మోడీతో ప్రత్యేక భేటీలో పలు ప్రాజెక్టులపై చర్చ

**దిల్లీ రాష్ట్రపతి భవన్‌లో ప్రధాని నరేంద్రమోదీ అధ్యక్షతన జరిగిన 11వ నీతి ఆయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఆ సమావేశంలో తెలంగాణ అభివృద్ధి నమూనాను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. దేశాభివృద్ధి అంటే.. ప్రజల అభివృద్ధేనని గుర్తుచేసిన సీఎం ప్రజలను ఆర్థిక శక్తులుగా, దేశనిర్మాతలుగా తీర్చిదిద్దడంలో విద్య, ఆరోగ్యం కీలక పాత్ర పోషిస్తాయని చెప్పారు.**

న్యూఢిల్లీ,జూన్11: దేశాభివృద్ధికి విద్య, వైద్యమే బలమైన పునాది అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. వికసిత్ భారత్-2047 లక్ష్యం నెరవేరాలంటే ప్రతి పౌరుడికి నాణ్యమైన విద్య, మెరుగైన వైద్యం అందాలని సూచించారు. తెలంగాణ కులసర్వేలో భూమి, డబ్బు కంటే విద్యే సామాజిక వెనుకబాటుకు కారణమని తేలిందని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన గురువారం ఢిల్లీలో జరిగిన 11వ నీతి ఆయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. నీతి ఆయోగ్ వేదికగా కులగణన తర్వాత తెలంగాణ అభివృద్ధి నమూనాను వివరించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ డబ్బు, భూమి కంటే విద్యే సామాజిక వెనుకబాటుతనాన్ని ప్రభావితం చేస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా కులసర్వే వివరాలను ప్రస్తావించారు. దేశంలో ఏ రాష్ట్ర సీఎం, అధికారులైనా వచ్చి తెలంగాణలో తాము కడుతున్న 'యంగ్ ఇండియా స్కూల్స్' చూడాలని సూచించారు. సంతోషంగా తాము దగ్గరుండి చూపిస్తామని పేర్కొన్నారు. దేశ ఆర్థికాభివృద్ధికి ఇంజిన్లుగా ఉన్న టాప్-6 నగరాల కోసం

మిగతా 2 లో..

## అనిశ్చితి, అస్థిరతలోనూ భారత్ అభివృద్ధి

- వికసిత్ భారత్ అనేది ఉమ్మడి లక్ష్యం
- కేంద్రం, రాష్ట్రాలు సమష్టిగా కృషి చేయాలి
- యువత, మహిళల సాధికారత ఎంతో కీలకం
- వికసిత్ భారత్ లో ప్రతి పౌరుడికి ప్రయోజనం
- నీతి ఆయోగ్ పాలకమండలి భేటీలో మోడీ



న్యూఢిల్లీ,జూన్11 : ప్రపంచవ్యాప్తంగా అనిశ్చితి, అస్థిరత ఉన్నప్పటికీ, భారత్ అభివృద్ధి పథంలో బలంగా ముందుకు సాగుతోందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. వికసిత్ భారత్ అనే ఉమ్మడి లక్ష్యాన్ని సాకారం చేయడానికి కేంద్రం, రాష్ట్రాలు సమష్టిగా కృషి చేయాలని తెలిపారు. వికసిత్ భారత్ లక్ష్య సాధనకు యువత, మహిళల సాధికారత ఎంతో కీలకమన్న మోదీ, దేశ ప్రగతి ప్రస్థానంలో వారి భాగస్వామ్యాన్ని మరింత పెంచాలని రాష్ట్రాలకు దిశానిర్దేశం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన నీతి ఆయోగ్ పాలకమండలి సమావేశం దిల్లీలో జరిగింది. రాష్ట్రపతి భవన్‌లోని కల్చరల్ సెంటర్‌లో జరిగిన ఈ సమావేశానికి పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్రపాలిత ప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్లు, కేంద్రమంత్రులు

మిగతా 2 లో..

## రాష్ట్ర ప్రాజెక్టులకు కేంద్రం సహకరించాలి

మెట్రో ఫేజ్-2 ను వెంటనే ఆమోదించాలి

వివిధ ప్రాజెక్టులపై ప్రధానితో సీఎం చర్చలు

ప్రధాని మోడీకి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి

మనోహర్ లాల్ ఖట్టర్‌తో సీఎం రేవంత్ భేటీ



న్యూఢిల్లీ,జూన్11(సాక్ష్యం): తెలంగాణ రాష్ట్రానికి కీలకమైన పలు మౌలిక వసతుల ప్రాజెక్టులపై కేంద్రం సహకారం అందించాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి ప్రధాని నరేంద్ర మోదీని కోరారు. సాగు, తాగునీటి అవసరాల దృష్ట్యా గోదావరి జలాలను సమర్థంగా వినియోగించుకునేలా మహారాష్ట్ర ప్రభుత్వంతో చర్చలకు కేంద్రం సహకరించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర భవిష్యత్తు అవసరాలకు గోదావరి జలాల వినియోగం అత్యంత ముఖ్యమని వివరించారు. హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్-2 విస్తరణ ప్రతిపాదనలను ఆమోదించాలని కూడా ప్రధానికి సీఎం విజ్ఞప్తి చేశారు. ఫేజ్-2లో 7 కారిడార్లలో 122.9 కిలోమీటర్ల మెట్రో విస్తరణకు 38,595 కోట్ల ప్రతిపాదనలు సమర్పించినట్టు వివరించారు. ఈ ప్రాజెక్టును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల జాయింట్ వెంచర్‌గా మంజూరు చేయాలని కోరారు. హైదరాబాద్ రీజినల్ రింగ్ రోడ్ పనులకు వెంటనే ఆమోదం తెలపాలని ముఖ్యమంత్రి

మిగతా 5 లో..

## మరోసారి భీకర దాడులు తప్పవు

- మరోమారు ఇరాన్‌కు ట్రంప్ హెచ్చరికలు
- హర్మూజ్ జలసంధి మూసివేత
- రణరంగంగా మారిన పశ్చిమాసియా
- ఇరాన్‌పై అమెరికా భీకర దాడులు
- అమెరికా దాడులకు ఇరాన్ ప్రతీకారం
- ఇరాన్ 12 బాలిస్టిక్ మిస్సైళ్ల ప్రయోగం

వాషింగ్టన్, జూన్11(సాక్ష్యం): అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ఇరాన్‌కు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. 'ఈరోజు రాత్రి ఇరాన్‌పై చాలా తీవ్రంగా దాడి చేస్తాం' అని తన సోషల్ మీడియా 'ట్రూత్' ద్వారా వెల్లడించారు. ట్రంప్ ప్రకటన పశ్చిమాసియా దేశాలలో ఉద్రిక్తతలను మరింత పెంచింది. కేవలం సైనిక చర్యలకే పరిమితం కాకుండా, ఇరాన్‌కు అత్యంత

మిగతా 5 లో..

### దాడులు వద్దు, సాకులు చెప్పొద్దు

- శాంతి కోసం చర్చలు జరపాలి
- పశ్చిమాసియాపై ఐరాస చీఫ్ ఆందోళన
- దౌత్యపరంగా పరిష్కరించుకోవాలని పిలుపు

న్యూఢిల్లీ,జూన్11(సాక్ష్యం): పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడడంపై ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రెస్ ఆవేదన వ్యక్తం చేశారు. పశ్చిమాసియా ప్రాంతంలో శాంతి కోసం దౌత్య మార్గాలను అనుసరించాలని పిలుపునిచ్చారు. ఇరాన్‌లోని పలు లక్ష్యాలపై అమెరికా దాడులు జరపడం, కువైట్, బహ్రెయిన్‌లోని అమెరికా స్థావరాలను ఇరాన్ టార్గెట్ చేసిన నేపథ్యంలో గుటెర్రెస్ ఈ వ్యాఖ్యలు చేశారు. "పశ్చిమాసియా మరింత తీవ్రమైన సంక్షోభంలోకి కూరుకుపోతోంది. ఆ పర్యవసానాలు

మిగతా 5 లో..



## పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో పాక్ నరమేధం

- మరోసారి కాల్పులకు తెగబడిన సైన్యం
- కాల్పుల్లో మరో 16మంది దుర్మరణం



న్యూఢిల్లీ,జూన్11(సాక్ష్యం): పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో ప్రజలపై అక్కడి సైన్యం మరోసారి కాల్పులకు తెగబడింది. రావలాకోట్ లోని ఈద్గా మైదానంలో కనీస అవసరాలు తీర్చాలని, ప్రాథమిక హక్కులను గుర్తించాలని ఆందోళన చేస్తున్న ప్రజలపై తుపాకులతో విరుచుకుపడింది. ఈ ఘటనలో 16 మంది ప్రాణాలు కోల్పోయారు. 37 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. సరసమైన ధరకు గోధుమ పిండి, బియ్యం, విద్యుత్ అందించాలని, తమ ప్రాథమిక హక్కులను గుర్తించాలని డిమాండ్ చేస్తూ ప్రజలు శాంతియుత నిరసన చేపట్టారు. పాక్ ప్రభుత్వ నియంతృత్వ ధోరణికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ క్రమంలో

మిగతా 5 లో..

## ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు

- ప్రజలకు గౌరవప్రదమైన సేవలే లక్ష్యం
- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి



హైదరాబాద్,జూన్11(సాక్ష్యం): రాష్ట్రంలో ప్రజలకు మరింత సౌకర్యవంతమైన, పారదర్శకమైన పరిపాలన అందించాలనే లక్ష్యంతో ఆర్డీవో, తహసీల్దార్ మరియు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు శాశ్వత భవనాలు నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ భవనాలను హౌసింగ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్మించాలని నిర్ణయించినట్లు తెలిపారు. గురువారం సచివాలయంలో తన కార్యాలయంలో రెవెన్యూ, హౌసింగ్ శాఖ ఉన్నతాధికారులతో మంత్రిగారు సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో రెవిన్యూ కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్, స్టాంప్స్/ రిజిస్ట్రేషన్ ఐ.జి. రాజీవ్ గాంధీ హనుమంతు,

మిగతా 5 లో..

## కోల్‌కతాలో భారీ అగ్నిప్రమాదం

4వేల ఈవీఎంలు దగ్ధంతో అనుమానాలు

కోల్‌కతా,జూన్11(సాక్ష్యం): పశ్చిమ బెంగాల్‌లోని కోల్‌కతాలో ఉన్న ఒక ప్రభుత్వ భవనంలో సంభవించిన భారీ అగ్నిప్రమాదంలో సుమారు 4,000 ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు దగ్ధమయ్యాయి. అగ్నిప్రమాదంపై కేసు నమోదు చేసిన పోలీసులు, అన్ని కోణాల్లో దర్యాప్తు ప్రారంభించారు. ఇది విధ్వంసక చర్య కావొచ్చని బెంగాల్ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి చంద్రిమ భట్టాచార్య అనుమానం వ్యక్తం చేశారు కోల్‌కతాలోని అలీపూర్ ప్రాంతంలో ఉన్న ఓ ప్రభుత్వ భవనంలో బుధవారం ఉదయం అగ్నిప్రమాదం సంభవించింది. మంటలు

మిగతా 5 లో..

## సర్ ప్రక్రియపై ఎందుకంత భయం

- దొంగ ఓట్లు తొలగిస్తే భయపడాలా
- విపక్షాలపై మండిపడ్డ రామచంద్రరావు

సిద్దిపేట,జూన్11(సాక్ష్యం): సర్ ప్రక్రియపై బురదజల్లడమే పనిగా ప్రతిపక్షాలు పెట్టుకున్నామయని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు విమర్శించారు. ఎందుకంత భయమో చెప్పాలన్నారు. దొంగోట్లను తొలగించడం ఎన్నిక లసంఘం విధి అన్నారు. గతంలో ఎస్ఐఆర్ నిర్వహించినప్పుడు భాజపా మద్దతిచ్చిందని, ఇప్పుడు మాత్రం రాజకీయ ప్రయోజనాల కోసం ప్రతిపక్షాలు భాజపాపై

మిగతా 2 లో..

## సంపాదకీయం

### మమత అరాచకాలకు కాంగ్రెస్ అండ !

మామూలు వావాయి చెప్పులు...ముతక చీర..చంకలో సంచీ వేసుకుని సామాన్య స్త్రీలా కనిపించే ఆహార్యంతో ..పదిహేనేళ్లపాటు బెంగాల్‌ను ఏలిని మమతా బెనర్జీ, ఆ రాష్ట్రాన్ని ఎంతమేరకు భ్రష్టు పట్టించాలో అంతగా భ్రష్టు పట్టించారు. ఏం సాధించారంటే ఏమీ లేదు. అధికారం కోసం ఎంతకైనా తెగించడం అలవాటు చేసుకున్నారు. సంసారం పిల్లలు లేరు. అయినా మేనల్లుడిని పెట్టుకుని బెంగాల్‌లో రాజ్యమేలారు. నందిగ్రామ్‌తో రాష్ట్రంలోకి పరిశ్రమలు రాకుండా అడ్డుకుని, ప్రజల్లో మంచి ఇమేజ్ సాధించి..అదే ప్రజలను రాచిరంపాన పెట్టిన రాక్షసిగా పేరుగడించారు. పదిహేనేళ్లుగా అధికార మదంతో తనకు తిరుగులేదనిపించారు. అన్నింటికి మించి భారత భద్రతకు విఘాతం కలిగించారు. పొరుగునే ఉన్న బంగ్లాదేశీయులు యధేచ్ఛగా బెంగాల్లోకి గోడదూకారు. ఇక్కడే తిష్టవేశారు. వారిని ఓటు బ్యాంకుగా మలచుకున్న మమత బెనర్జీ దేశానికి సవాల్ విసిరిన అక్రమ వలసదారుల ఆగడాలను గుర్తించలేదు. తనకు తిరుగులేదని భావించి అనరాచక పాలనకు తెరతీసారు. రేప్‌లు, మర్డర్లు, దోపిడీలు, దొమ్మీలు జరుగుతున్నా.. పట్టించుకోలేదు. సామాన్యులు భయంభయంగా బతికారు. బిజెపి దెబ్బతో ఇప్పుడు దిమ్మతిరిగి నేలమీద పడ్డారు. తన ఉనికికే సవాల్‌గా మారింది. దీంతో కాంగ్రెస్‌తో కాళ్బేరానికి వచ్చారు. అందుకే మమతాబెనర్జీకి వరుస దెబ్బలు తగులుతున్నాయి. టీఎంసీ సీనియర్ నేత సుఖేందు శేఖర్ రాయ్ తన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేసిన 3 రోజులకే మరో ఎంపీ సుష్మితా దేవ్ తన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. అనంతరం ఆమె అస్సాం సీఎం హిమంత శర్మతో సమావేశమయ్యారు. త్వరలో ఆమె బీజేపీలో చేరతారని సమాచారం. అస్సాంకు చెందిన సుష్మితా దేవ్ కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ కేంద్ర మంత్రి సంతోష్ మోహన్ దేవ్ కుమార్తె. గతంలో ఆమె అస్సాంలోని సిల్చార్ నుంచి గెలుపొందారు. ఇకపై అస్సాంలోనే రాజకీయాలు చేస్తానని, బెంగాల్‌లో కాదని ఆమె స్పష్టం చేశారు. తాజాగా ప్రకాశ్ చిక్ బరైక్ రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. దీంతో అక్కడ దాదాపు టిఎంసి ఖాళీ అవుతోంది. నిజానికి ప్రాంతీయ పార్టీలు ఇంతగా దెబ్బతిన్న దాఖాలు ఏ రాష్ట్రం లోనూ లేవు. మమత మీద విశ్వాసం లేదంటే ఆమె ఎంతగా నియంతలా వ్యవహరించారో తెలిసిపోతోంది. ఇప్పటికే అసెంబ్లీలో ఎమ్మెల్యేలు వేరుకుంపటి పెట్టుకున్నారు. టీఎంసీకి చెందిన 19 మంది ఎంపీలు తిరుగుబాటు చేసి వేరుకుంపటి పెట్టుకున్నారు. ఈ బృందానికి టీఎంసీ సీనియర్ ఎంపీ కాకోలీ ఘోష్ నేతృత్వం వహిస్తున్నారు. దీదీకి అత్యంత విధేయంగా ఉన్న శత్రుఘ్న సిన్హా, యూసుఫ్ పఠాన్, సయాని ఘోష్ కూడా తిరుగుబాటు బృందంతో చేతులు కలిపారు. జగదీశ్ చంద్ర మసునియా, ఖలి ఉర్ రహమాన్, అబు తాహిర్ ఖాన్, పార్థ భౌమిక్, బాపి హల్దార్, మాలా రాయ్, మితాలీ బాగ్, దీపక్ అధికారి, కాలీపాద సొరేన్, జూన్ మాలియా, అరూప్ చక్రవర్తి, షర్మిలా సర్కార్, అసిత్ కుమార్, శతాబ్ది రాయ్, రచనా బెనర్జీ కూడా తిరుగుబాటుదారుల బృందంలో ఉన్నారు. టీఎంసీకి లోక్‌సభలో 28 మంది సభ్యులుండగా 19 మంది రెబల్స్‌గా ప్రకటించుకున్నారు. మరోవైపు పశ్చిమబెంగాల్ శాసనసభకు ఇటీవల ఎన్నికైన 80 మంది టీఎంసీ ఎమ్మెల్యేల్లో 64 మంది తిరుగుబాటు చేశారు. పశ్చిమ బెంగాల్‌లో టీఎంసీ ఎమ్మెల్యేలు, ఎంపీల్లో చీలికలు, నేతల రాజీనామాల నేపథ్యంలో ఆ పార్టీని జాతీయ కాంగ్రెస్ పార్టీలో విలీనం చేయాలని కాంగ్రెస్ పార్టీ నేత సోనియాగాంధీ ప్రతిపాదించినట్టు సమాచారం. మమతను దారికి తెచ్చుకోవడానికి, బెంగాల్లో కాలు మోపడానికి కాంగ్రెస్‌కు ఇదొక్కటే అవకాశం. అయితే ఈ ప్రతిపాదనపై స్పందించేందుకు కొంత సమయం కావాలని టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ కోరినట్టు సమాచారం. ఇటీవల జరిగిన బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో టీఎంసీ అధికారం కోల్పోయి, బీజేపీ పాలన ప్రారంభమైన దరిమిలా.. టీఎంసీలో అంతర్గత కుమ్ములాటలు ప్రారంభమయ్యాయి. మరోవైపు బీజేపీ నుంచి ఒత్తిళ్లు కూడా పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో బీజేపీ ఒత్తిళ్ల నుంచి బయటపడేందుకు టీఎంసీని కాంగ్రెస్‌లో విలీనం చేయడమే పరిష్కారమని సోనియా సూచించినట్టు తెలిసింది. మరోవైపు, అభిషేక్ బెనర్జీ కాంగ్రెస్ నేత రాహుల్‌తో భేటీ అయ్యారు.టీఎంసీ అగ్రనేతలుగా ఉన్న వారు పార్టీపై తిరుగుబాటు జెండా ఎగరేయడంతో పాటు బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమికి మద్దతిస్తామని ప్రకటించారు. దీంతో పార్టీ భవితవ్యంపై మమత తల్లడిల్లుతున్నారు. భవిష్యత్తులో వచ్చే ఎన్నికల్లో ఏవిధంగా ముందుకు సాగాలన్నది మరింత ఇబ్బందికరంగా మారింది. 64 మంది ఎమ్మెల్యేలు.. రితబ్రత బెనర్జీ నేతృత్వంలో చీలిపోగా, 28 మంది ఎంపీల్లో 20 మంది కకోలీ ఘోష్ దస్తీదార్ నేతృత్వంలో విడిపోయి.. ఎన్డీయేకు మద్దతిస్తామని, తమను ప్రత్యేక సమూహంగా గుర్తించాలని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు లేఖరాశారు. ఈ పరిణామాలతో టీఎంసీ పార్టీ మమత చేతుల్లోంచి జారిపోయే ప్రమాదం ఏర్పడింది. చీలిక వర్గాలకు 'గుర్తింపు' లభిస్తే.. పార్టీ గుర్తు, జెండా సహా టీఎంసీ ఆస్తులపైనా హక్కులు లభించే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో మమతా బెనర్జీ ఢిల్లీలో సోనియాగాంధీని కలుసుకుని సుదీర్ఘంగా చర్చలు జరిపారు. అనంతరం బుధవారం కూడా మరోసారి ఇరువురు భేటీ అయ్యారు. ఈ సందర్భంగానే సోనియాగాంధీ.. విలీన ప్రతిపాదనను మమత ముందు ఉంచారని టీఎంసీ వర్గాలు చెబుతున్నాయి. కాంగ్రెస్‌లో విలీనం చేయడం ద్వారా బలమైన ప్రతిపక్షంగా బీజేపీని ఎదుర్కొనేందుకు అవకాశం ఉంటుందని ఆమె సూచించారని పేర్కొన్నాయి. టీఎంసీని కాంగ్రెస్‌లో విలీనం చేస్తే, మమతా బెనర్జీకి కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షురాలి పదవితోపాటు ఆమె మేనల్లుడు అభిషేక్ బెనర్జీకి ప్రధాన కార్యదర్శి పదవులు ఇస్తామని సోనియాగాంధీ హామీ ఇచ్చినట్టు తెలిపాయి. ఈ ప్రతిపాదనపై తక్షణమే నిర్ణయం తీసుకోలేనని, కొన్ని రోజుల సమయం కావాలని మమత కోరినట్టు టీఎంసీ వర్గాలు వెల్లడించాయి. టీఎంసీ విలీన ప్రతిపాదన వార్తలపై బెంగాల్ కాంగ్రెస్ విభాగం సీనియర్ నాయకులు తీవ్రస్థాయిలో స్పందిస్తున్నారు. అక్రమార్కులు, అన్యాయాలు చేసిన పార్టీని కాంగ్రెస్‌లో ఎలా కలుపుకొంటారని నిలదీస్తున్నారు. అధికారికంగా దీనిపై ప్రకటన వచ్చాక తమ నిర్ణయం వెల్లడిస్తామని కొందరు నేతలు తెలిపారు. దీంతో కాంగ్రెస్‌కు కూడా చిక్కులు తప్పేలా లేవు. గతంలో కాంగ్రెస్ పార్టీతోనే రాజకీయాల్లోకి ప్రవేశించిన మమత.. 28 ఏళ్ల కిందట 1998లో కాంగ్రెసతో విభేదించి తృణమూల్ కాంగ్రెస్ పార్టీని ఏర్పాటు చేసుకున్నారు. వరుసగా మూడు సార్లు బెంగాల్ ఎన్నికల్లో విజయం దక్కించుకుని అధికారంలోకి వచ్చారు.అయితే ఆమె పార్టీని కూడా సరిగా నడపలేరని తాజా పరిణామాలు రుజువు చేస్తున్నాయి. ఎన్నో అక్రమాలు చేఇవుంటే తప్ప ఇప్పుడు బిజెపికి భయపడాల్సిన అవసరం లేదు. కానీ అరాచక పాలన సాగించిన పాపానికి ఆమెకు భవిష్యత్ ఉంటుందా అన్నది అనుమానమే.

### సర్ ప్రక్రియపై ఎందుకంత భయం

మొదటిపేజీ తరువాయి..

బురదజల్లే ప్రయత్నం చేస్తున్నాయని రామచందర్‌రావు విమర్శించారు. సిద్దిపేట జిల్లా కుకునూర్‌పల్లి మండలం మాత్‌పల్లిలో నిర్వహిస్తున్న భాజపా జిల్లా స్థాయి శిక్షణ తరగతుల్లో రామచందర్‌రావు పాల్గొని మాట్లాడారు. కేరళ, కర్ణాటక, తెలంగాణ సహా పలు రాష్ట్రాల్లో ఎస్ఐఆర్ పక్రియ కొనసాగుతోందన్నారు. ఓటు హక్కు ఉన్న ప్రాంతంలోనే



ఓటు వినియోగించేందుకు వీలు కల్పించడమే ఎస్ఐఆర్ ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా ఎదుగుతుండటంతో ప్రజలు భాజపాను విశ్వసిస్తున్నారని పేర్కొన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు రైతులు, విద్యార్థులు, ఉద్యోగులతో పాటు అన్ని వర్గాలను మోసం చేశాయని ఆరోపించారు. ఓటర్ల జాబితా ప్రక్షాళన కోసమే ఎస్ఐఆర్ పక్రియను నిర్వహిస్తున్నట్లు మెదక్ ఎంపీ రఘునందన్‌రావు తెలిపారు. దీనిని రాజకీయ కోణంలో చూడకుండా ప్రజల్లో ఉన్న అపోహలు తొలగించాలని సూచించారు. ఎస్ఐఆర్ అమలులో ప్రభుత్వం పూర్తిస్థాయి పారదర్శకత పాటించాలని డిమాండ్ చేశారు.



# హైదరాబాద్‌కు లక్ష కోట్లివ్వండి

మొదటిపేజీ తరువాయి..

రూ.6 లక్షల కోట్లతో 'ఎం-6 టాస్క్‌ఫోర్స్' ఏర్పాటు చేయాలని పీఎంవోకు సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపాదించారు. దేశ అభివృద్ధి అంటే ప్రజల అభివృద్ధే.. విద్య, ఆరోగ్యమే దానికి బలమైన పునాది అని వ్యాఖ్యానించారు. వికసిత్ భారత్-2047 లక్ష్యం నెరవేరాలంటే ప్రతి పౌరుడికి నాణ్యమైన విద్య, మెరుగైన వైద్యం అందాలని సూచించారు. యువతకు ప్రపంచ స్థాయి నైపుణ్యాలు అందించేందుకే 'యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ' ఏర్పాటు చేశామని ప్రస్తావించారు. స్కిల్స్ యూనివర్సిటీ నిర్వహణలో ఆనంద్ మహీంద్రా, శ్రీనిరాజు వంటి కార్పొరేట్ దిగ్గజాలు భాగస్వామ్యంగా ఉన్నాయని వెల్లడించారు. టాటా గ్రూప్ సహకారంతో రూ.2,100 కోట్ల పెట్టుబడితో రాష్ట్రంలోని ఐటీఐలను ఆధునిక శిక్షణ కేంద్రాలుగా మారుస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. 'తెలంగాణ రైజింగ్' విజన్-2034 నాటికి వన్ ట్రిలియన్ డాలర్లు.. 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే తమ లక్ష్యమని ఉద్ఘాటించారు. హైదరాబాద్‌కు ఐఐఎం రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. తెలంగాణకు అంతర్జాతీయ వర్సిటీలు.. హైదరాబాద్‌లో 'యూనివర్సిటీ ఆఫ్ లండన్' ఆఫ్ షోర్ క్యాంపస్ ఏర్పాటు చేయడం తొలి విజయమని చెప్పుకొచ్చారు. ఢిల్లీ, ముంబై, కోల్‌కతా, చెన్నై, హైదరాబాద్, బెంగళూరు నగరాల అభివృద్ధికి 'ఎం-6 టాస్క్‌ఫోర్స్' ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ 6 ప్రధాన నగరాల మౌలిక వసతుల కోసం ఒక్కో నగరానికి రూ.6 లక్షల కోట్ల ప్రత్యేక నిధిని కేంద్రం ఇవ్వాలని కోరారు. రీజినల్ రింగ్ రోడ్, మెట్రోఫేజ్-2, మూసీ పునరుజ్జీవనం, ఫ్యూచర్ సిటీకి కేంద్ర ప్రభుత్వం సహకరించాలని సూచించారు. పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకం అనుమతులు, సెమీ కండక్టర్ పరిశ్రమల ఏర్పాటుకు కేంద్రం మద్దతు ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఇదిలావుంటే సమావేశానంతరం సిఎం ప్రధాని మోడీతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. తెలంగాణకు సంబంధించి వివిధ ప్రాజెక్టుల అనుమతులపై చర్చించారు. మూసీ రివర్ ఫ్రంట్, ట్రిపుల్ ఆర్, మెట్రో రెండో దశ తదితర ప్రాజెక్టులపై చర్చించారు.

కేంద్ర ప్రభుత్వం నిర్దేశించుకున్న వికసిత్ భారత్ 2047 లక్ష్యాన్ని సాధించాలన్నా.. దేశంలోని ప్రతీ విద్యార్థికి, పౌరుడికి నాణ్యమైన విద్య, మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. దేశాభివృద్ధి అంటే ప్రజల అభివృద్ధి అని.. ప్రజలను ఆర్థిక శక్తులుగా, దేశ నిర్మాతలుగా తీర్చిదిద్దడంలో విద్య, ఆరోగ్యం కీలక పాత్ర పోషిస్తాయని స్పష్టం చేశారు. 2024లో తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ, కుల సర్వేలో కీలక అంశాలు వెలుగులోకి వచ్చాయని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 3.55 కోట్ల మంది, 242 కులాలకు చెందిన ప్రజల వివరాలను సేకరించిన ఈ సర్వేలో ఆర్థిక స్థితిగతులు, భూమి కంటే విద్య.. సామాజిక వెనుకబాటుతనాన్ని ప్రభావితం చేస్తున్న ముఖ్యమైన అంశంగా వెల్లడైందన్నారు. అందుకే ప్రతి పౌరుడికి నాణ్యమైన విద్య అందించడం ద్వారా మాత్రమే వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాధించవచ్చని చెప్పారు. ఈ ప్రాధాన్యత నేపథ్యంలోనే విద్యా శాఖను స్వయంగా తానే నిర్వహిస్తున్న విషయాన్ని, విద్యా రంగంలో తీసుకురావలసిన సంస్కరణలను ప్రస్తావించారు. గడిచిన 75 ఏళ్లలో ఉచిత విద్య అందించేందుకు ప్రయత్నించారని.. కానీ నాణ్యమైన విద్యను అందించడం ఒక సవాలుగా మారిందని రేవంత్ రెడ్డి తెలిపారు. అందుకే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు చేరేందుకు అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పిస్తూ తెలంగాణ ప్రభుత్వం విద్యా విప్లవానికి శ్రీకారం చుట్టిందని పేర్కొన్నారు. తెలంగాణ పబ్లిక్ స్కూళ్లలో ఇంగ్లీష్ మీడియం, డిజిటల్ తరగతులు, ఉచిత అల్పాహారం, మధ్యాహ్న భోజనం, సాయంత్రం స్నాక్స్, పాఠశాల బస్సులు, క్రీడా సౌకర్యాలు, నాణ్యమైన బోధన అందిస్తున్నామని తెలిపారు. నర్సరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు ఒకే క్యాంపస్‌లో చదివే అవకాశం కల్పిస్తున్నామని వివరించారు.తెలంగాణలో నిర్మించే యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్లు కులాల మధ్య గోడలు కూల్చివేస్తాయని విశ్వాసం సీఎం రేవంత్ వ్యక్తం చేశారు. సమాజంలో సమానత్వం పెంపొందించేందుకు ప్రతి నియోజకవర్గంలో ఈ స్కూళ్లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అన్ని వర్గాల పిల్లలు కలిసి చదువుకోవడం, కలిసి జీవించడం ద్వారా కుల వివక్ష తగ్గుతుందని అభిప్రాయపడ్డారు. దేశంలో ఏ రాష్ట్రానికి చెందిన ముఖ్యమంత్రి అయినా, అధికారులైనా తెలంగాణలోని యంగ్ ఇండియా స్కూల్స్ సందర్శిస్తే సంతోషిస్తామని చెప్పారు. ఏఐ యుగంలో యువతకు కొత్త నైపుణ్యాలు అవసరమని.. తయారీ రంగం, సేవారంగాల్లో భారీ ఉపాధి అవకాశాలు సృష్టించేందుకు రీజినల్ రింగ్ రోడ్డు, రీజినల్ రింగ్ రైల్వే, గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. యువతకు ప్రపంచ స్థాయి శిక్షణ అందించేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు విషయాన్ని ప్రస్తావిస్తూ.. ప్రముఖ పారిశ్రామికవేత్తలు ఆనంద్ మహీంద్రా, శ్రీనిరాజు వంటి కార్పొరేట్ దిగ్గజాలు యూనివర్సిటీ నిర్వహణలో భాగస్వాములుగా ఉన్నారని తెలిపారు. టాటా టెక్నాలజీస్ సహకారంతో రాష్ట్రంలోని అన్ని ఐటీఐలను ఆధునిక సాంకేతిక శిక్షణ కేంద్రాలుగా మార్చేందుకు భాగస్వామ్యం కుదుర్చుకున్నామని వెల్లడించారు. టాటా సంస్థ రూ.2,100 కోట్ల పెట్టుబడి పెడుతుందని అన్నారు. తెలంగాణ రైజింగ్ విజన్‌లో భాగంగా 2034 నాటికి తెలంగాణను 1 ట్రిలియన్.. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఉన్నత విద్య, పరిశోధనలు, ఆవిష్కరణలు, స్టార్టప్‌ల అభివృద్ధికి తెలంగాణ కేంద్రంగా మారుతోందన్నారు. ఇప్పటికే ఐఐటీ, ఐఐఐటీ, నల్సార్, ఐఎస్‌బీ వంటి ప్రతిష్ఠాత్మక సంస్థలు ఉన్నాయని గుర్తుచేస్తూ.. హైదరాబాద్‌కు ఐఐఎం కూడా రావాల్సిన అవసరం ఉందని క్షోరు. అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలను తెలంగాణకు తీసుకురావడానికి కృషి చేస్తున్నామని.. ఈ దిశగా యూనివర్సిటీ ఆఫ్ లండన్ హైదరాబాద్‌లో ఆఫ్‌షోర్ క్యాంపస్ ఏర్పాటు చేయడం తొలి విజయమని చెప్పారు. దేశ ప్రజల ఆరోగ్యం, విద్యపై ప్రత్యేక దృష్టి పెడితే ప్రపంచంలోనే అత్యుత్తమ దేశంగా భారత్ అవతరిస్తుందని రేవంత్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

## అనిశ్చితి, అస్థిరతలోనూ భారత్ అభివృద్ధి

మొదటిపేజీ తరువాయి..

హాజరయ్యారు. నీతి ఆయోగ్ వైస్‌ఛైర్మన్, ఇతర సభ్యులు కూడా పాల్గొన్నారు. వికసిత్ భారత్ 2047 విజన్‌లో భాగంగా ప్రతి పౌరుడికి ప్రయోజనం చేకూరేలా సమగ్ర మానవాభివృద్ధిని సాధించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ప్రధాని మోదీ వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాకారం చేసుకునే ప్రయాణాన్ని ముందుకు నడిపించేలా రాష్ట్రాలు వారి విద్య, నైపుణ్యాభివృద్ధి, భద్రత, సాధికారతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని ప్రధాని మోదీ కోరారు. సహకార సమాఖ్య స్ఫూర్తితో దేశ అభివృద్ధి ప్రయాణాన్ని వేగవంతం చేయడానికి మనమంతా కలిసి పని చేస్తున్నామని, వికసిత్ భారత్ అనే ఉమ్మడి లక్ష్యాన్ని సాకారం చేయడంలో కేంద్రం, రాష్ట్రాల సమష్టి కృషి కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. రాష్ట్రాలు తమ ఆలోచనలను పంచుకోవడానికి, వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాధించడంలో కలిసి పనిచేయడానికి నీతి ఆయోగ్ కీలక పాత్ర పోషించగలదని ఆయన తెలిపారు. ఈ మేరకు ప్రధాని ప్రసంగానికి సంబంధించిన వివరాలను నీతి ఆయోగ్ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్ట్ చేసింది. దేశంలో యువత ఒక చారిత్రక అవకాశం అన్న మోదీ, వారిని ఎంతమాత్రం కోల్పోకూడదని అన్నారు.




దిశలో కేంద్ర, రాష్ట్రాల సమష్టి బాధ్యత మరింత పెరుగుతుందని తెలిపారు. వృద్ధి, ఎగుమతులకు కొత్త అవకాశాలను సృష్టించేందుకు వీలుగా భారత్ అనేక దేశాలతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలపై సంతకం చేసిందని ప్రధాని గుర్తుచేశారు. ఈ ఒప్పందాలు దేశంలోని మీఎస్ఎంఈలకు మంచి అవకాశాలు కల్పిస్తాయని పేర్కొన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా పోటీతత్వాన్ని పెంచుకుంటూ గ్లోబల్ మార్కెట్లకు సిద్ధం కావడానికి తోడ్పడతాయని వివరించారు. మహిళలు తమ పూర్తి సామర్థ్యాన్ని వెలికితీసి, భారతదేశ అభివృద్ధి నాణ్యమైన విద్య, డిమాండ్‌కు అనుగుణంగా నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాల ద్వారా భారతీయ యువతకు సరైన వాతావరణాన్ని సృష్టించడం మన ప్రాధాన్యంగా ఉండాలని ఆయన ఉద్ఘాటించారు. వికసిత్ భారత్ వైపు ప్రయాణంలో సాధికారత సాధించిన యువతే ప్రధాన చోదక శక్తిగా ఉంటుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. మహిళా నేతృత్వంలోని అభివృద్ధే వికసిత్ భారత్ దార్శనికతకు మూలస్తంభం అని ప్రధానమంత్రి పేర్కొన్నారు. వ్యవసాయం, స్టార్టప్‌లు, సైన్స్, ఇన్నోవేషన్ సహా అన్ని రంగాల్లో నారీ శక్తి తన వంతు కృషి చేస్తోందని ఆయన గుర్తు చేశారు.

## ప్రత్యేక ప్రణాళికతో గోదావరి పుష్కరాలు

మొదటిపేజీ తరువాయి..

ఇప్పటికే గోదావరి తీర ప్రాంతాల అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ తయారు చేశామన్నారు. పుష్కరాలకు ఆర్టీసి ప్రత్యేక బస్సులు నడుపుతుందన్నారు. నాలుగు జిల్లా కేంద్రాలకు ఫోర్‌లైన్స్ రోడ్డు ఉన్న హుస్నాబాద్‌ను మరింత అభివృద్ధి చేస్తున్నామని.. డ్రైనేజీ సిస్టమ్ అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. గురువారం హుస్నాబాద్ బస్టాండ్‌ని ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డితో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. బస్టాండ్‌లో ప్రయాణికులతో మాట్లాడి బస్సుల వివరాలు, మౌలిక సదుపాయాలు గురించి అడిగి మంత్రి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు. పెరుగుతున్న పట్టణానికి అనుగుణంగా ఇంజినీరింగ్ కాలేజీ, టూరిజం, మెడికల్ కాలేజీ ఇండస్ట్రీయల్ కారిడార్ ద్వారా అభివృద్ధి జరుగుతుందని వివరించారు. ప్రయాణికుల సంఖ్య.. బస్టాండ్ రెవెన్యూ పరంగా ముందుందని తెలిపారు. ప్రతిరోజూ 35 వేల మంది ప్రయాణికులు ఇక్కడి నుంచి వెళ్తుంటారని చెప్పుకొచ్చారు. హుస్నాబాద్ బస్టాండ్‌ని పెద్ద షాపింగ్ మాల్‌గా అభివృద్ధి చేస్తామని.. మౌలిక సదుపాయాలు కల్పిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెరగాలి

మొదటిపేజీ తరువాయి..

సూచించింది. ఈ మేరకు తెలంగాణ పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలాస్.. డీఈఓలకు పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు. పాఠశాలలు పున:ప్రారంభానికి ముందే అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. విద్యార్థుల అభ్యాస ఫలితాలు, విద్యా నాణ్యత మెరుగుదలకు అన్ని పాఠశాలల్లో అకాడమిక్ ప్యానెల్ తనిఖీలు నిర్వహించాలని మార్గనిర్దేశం చేశారు. ఏ పాఠశాలలోనూ ఉపాధ్యాయుల కొరత ఉండకూడదని అన్నారు. ఉపాధ్యాయుల నియామకాలు, సర్దుబాటు సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. పాఠశాల మౌలిక సదుపాయాలు పూర్తిస్థాయిలో పనిచేసేలా నిర్వహించాలని నవీన్ నికోలాస్ దిశానిర్దేశం చేశారు. విద్యార్థుల అభ్యాస ఫలితాల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ప్రాథమిక అక్షరాస్యత, సంఖ్యాజ్ఞానం బలోపేతం చేయడంతో పాటు ప్రీ-ప్రైమరీ విద్యకు ప్రాధాన్యం ఇవ్వాలని నిర్దేశించారు. యూనిఫారాలు, పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ తదితర విద్యార్థుల హక్కుల పంపిణీని సకాలంలో పూర్తి చేయాలని మార్గనిర్దేశం చేశారు. అన్ని పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం నాణ్యత, తయారీ, వడ్డింపు పక్రియలను నిరంతరం పర్యవేక్షించాలని నవీన్ నికోలాస్ ఆదేశించారు. విద్యార్థుల నమోదు పెంపు కార్యక్రమాల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులను సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు. 2026-27 విద్యా సంవత్సరానికి గానూ విద్యార్థుల అభ్యాస ఫలితాల మెరుగుదల సంవత్సరంగా మార్చేందుకు సమష్టి కృషి, నిబద్ధతతో పనిచేయాలని పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలాస్ సూచించారు.

## కవిత టిఆర్ఎస్ పార్టీకి చిక్కులు

మొదటిపేజీ తరువాయి..

దృష్టికి వెళ్లడంతో రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ నెలకొంది. కవిత పార్టీ ప్రకటనకు ముందే మహారాష్ట్రలోని సోలాపూర్ కేంద్రంగా పనిచేస్తున్న 'తెలంగాణ రాష్ట్రసామాజిక సేన' కూడా 'టీఆర్ఎస్' అనే పేరు తమ పార్టీకి కేటాయించాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని ఆశ్రయించినట్లు సమాచారం. సోలాపూర్‌కు చెందిన దయానంద్ మహాదేవ్ మామ్‌డ్యాల్ ఈ మేరకు కవిత పార్టీ ప్రకటనకు ఒక రోజు ముందే ఈసీఐకి దరఖాస్తు చేసినట్లు తెలుస్తోంది. ఇక కవిత పార్టీ పేరుపై భారత్ రాష్ట్ర సమితి కూడా తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. 14 ఏళ్ల తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో 'టిఆర్ఎస్ అనే పేరు తెలంగాణ ప్రజల భావోద్వేగాలతో ముడిపడి ఉందని, ఇప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు బీఆర్ఎస్‌ను 'టీఆర్ఎస్'గానే గుర్తిస్తున్నారని పేర్కొంటూ ఆ పేరును ఇతరులకు కేటాయించవద్దని ఈసీకి అధికారిక ఫిర్యాదు చేసింది. అంతేకాకుండా, కవిత పత్రికల్లో ఇచ్చిన ప్రకటనపై కూడా పెద్ద ఎత్తున అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. టిఆర్ఎస్ పేరును కేటాయించడంపై దాదాపు 600 నుంచి 700 వరకు ప్రజా అభ్యంతరాలు ఎన్నికల సంఘానికి అందినట్లు తెలుస్తోంది. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం వద్ద ఇప్పటికే 'ఁఖా' పేరుతో నమోదైన మరికొన్ని రాజకీయ పార్టీలు కూడా అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. 'తెలంగాణ రాజ్య సమితి' పేరుతో నమోదైన మరో రాజకీయ పార్టీ కూడా టిఆర్ఎస్ పేరును ఉపయోగించడాన్ని వ్యతిరేకిస్తూ ఎన్నికల సంఘాన్ని ఆశ్రయించింది. ఈ వివాదంపై వివరణ ఇచ్చేందుకు కవిత ప్రతినిధుల బృందం కూడా ఎన్నికల సంఘాన్ని కలిసేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. భారీ సంఖ్యలో అభ్యంతరాలు వ్యక్తమవుతుండటంతో కవిత కొత్త రాజకీయ పార్టీకి 'టీఆర్ఎస్' పేరు దక్కుతుందా లేదా అన్నది ఇప్పుడు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది.



## ఇడి సోదాలతో జగన్‌లో వణుకు

### అందుకే డైవర్షన్ పాలిటిక్స్
### చింతకాయల విజయ్ విమర్శలు

అమరావతి,జూన్11: వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై టిడిపి రాజ్యసభ అభ్యర్థి చింతకాయల విజయ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈడీ అధికారుల సోదాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే అసత్య ఆరోపణలతో జగన్ మీడియా ముందుకు వచ్చారని ధ్వజమెత్తారు. జగన్ పీఏ సహా అనుచరగణమంతా ఈడీ సోదాల్లో అడ్డంగా దొరుకుతుండటంతో డైవర్షన్ పాలిటిక్స్‌కు తెరతీశారని ఎద్దేవా చేశారు. గురువారం అమరావతిలో విజయ్ మీడియాతో మాట్లాడారు. ఈడీ సోదాలతో అసలు సూత్రధారి జగన్‌కు వెన్నులో వణుకు మొదలైందని విజయ్ విమర్శించారు. ఈడీ తన దాకా వస్తుందని.. ఆయనకు భయం పట్టుకుందని ఎద్దేవా చేశారు. కా్రక్రోచ్‌లు వచ్చేది జగన్ కోసమేనని సెటైర్లు గుప్పించారు. జెన్ జీ, జెన్ ఆల్ఫాతో ఉండటంతోనే.. గత ఎన్నికల్లో 11సీట్లకు గొడ్డలి పార్టీని ప్రజలు పరిమితం చేశారని విమర్శించారు. వెన్నుపోటు, గొడ్డలి పార్టీ, కోడి కత్తి, డైవర్షన్ రాజకీయాలకు ప్యాంటు, షర్టు వేస్తే అది జగన్‌లాగా ఉంటుందని సెటైర్లు గుప్పించారు. చంద్రబాబు, లోకేశ్‌లు తమపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఇచ్చిన బాధ్యతను నిర్వర్తిస్తామని చెప్పుకొచ్చారు. టీడీపీలో బీసీలకు ఎప్పుడూ న్యాయం జరుగుతూనే ఉంటుందని స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీకి ప్రయోగాలు కొత్త కాదని.. పార్టీ ఐడియాలజీని ముందుకు తీసుకెళ్తామని చింతకాయల విజయ్ పేర్కొన్నారు.

## ఎపి నలుగురు రాజ్యసభ అభ్యర్థుల ఏకగ్రీవం

### పోటీలో మరెవరూ లేకపోవడంతో ప్రకటన

అమరావతి,జూన్11: ఆంధ్రప్రదేశ్ నుంచి రాజ్యసభకు పోటీ చేసిన నలుగురు అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగియడంతో ఎన్నికల సంఘం ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించింది. రాజ్యసభ సభ్యులుగా భాష్యం రామకృష్ణ, సానా సతీష్, చింతకాయల విజయ్, లింగమనేని రమేష్‌లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల కమిషన్ వెల్లడించింది. నామినేషన్ల పరిశీలన అనంతరం ఇతర అభ్యర్థులు ఎవరూ పోటీలో లేకపోవడంతో ఎన్నిక అవసరం లేకుండానే వీరి ఎన్నిక ఖరారైంది. రాజ్యసభ ఎన్నికల ప్రక్రియలో భాగంగా నామినేషన్ల ఉపసంహరణకు నిర్ణయించిన గడువు ముగియడంతో, మిగిలిన అభ్యర్థులందరూ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లుగా ఎన్నికల అధికారులు ప్రకటించారు. దీంతో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన నాలుగు రాజ్యసభ స్థానాలు భర్తీ అయ్యాయి. కొత్తగా ఎన్నికైన సభ్యులు త్వరలోనే రాజ్యసభ సభ్యులుగా బాధ్యతలు స్వీకరించనున్నారు. వీరి ఎన్నికపై ఆయా రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## జగన్, షర్మిల శవ రాజకీయాలు మానుకోవాలి

### బీజేపీ ఏపీ చీఫ్ పీవీఎన్ మాధవ్ విమర్శలు

విజయవాడ,జూన్11: జగన్, షర్మిల శవ రాజకీయాలు మానుకోవాలని బీజేపీ ఏపీ చీఫ్ పీవీఎన్ మాధవ్ ధ్వజమెత్తారు. విజయవాడలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఏపీలో ఎన్డీఏ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లేందుకు విస్తృతమైన కార్యాచరణను సిద్ధం చేసినట్లు వెల్లడించారు. తిరుపతి వేదికగా జరగబోయే భారీ ఎన్డీఏ సభలో ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, బీజేపీ అగ్రనేతలు పాల్గొని కూటమి భవిష్యత్తు ప్రణాళికను వివరించనున్నారని తెలిపారు. 12 ఏళ్ల మోదీ పాలనలో దేశం సాధించిన ప్రగతిని, ఏపీలో జరుగుతున్న అభివృద్ధిని ప్రతి ఇంటికీ తీసుకెళ్తామని, 2047 నాటికి 'వికసిత్ భారత్, వికసిత్ ఏపీ' లక్ష్యంగా తాము ముందుకు సాగుతున్నామని స్పష్టం చేశారు. ఇటీవల విశాఖ స్టీల్ ఎ÷-లాంట్ ఐరన్ ఓర్ ప్రమాదంలో కార్మికులు మరణించడం అత్యంత బాధాకరమని పీవీఎన్ మాధవ్ అన్నారు. జగన్ అక్కడకు వెళ్లి మొసలి కన్నీరు కారుస్తున్నారని మండిపడ్డారు. శవాలను అడ్డం పెట్టుకుని జగన్ రాజకీయం చేయడం మానుకోవాలని హితవుపలికారు. విశాఖ స్టీల్ ఎ÷-లాంట్‌కు కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించి, అది ప్రైవేటు పరం కాకుండా ఆపింది తామేనని స్పష్టం చేశారు. 'స్టీల్ ఎ÷-లాంట్ ప్రైవేటు పరం కాకుండా నేనే చేశాను అని జగన్ ఎలా చెప్పుకుంటారు?' అని ప్రశ్నించారు.

## ఎపిలో నేటినుంచి బడిగంటలు

### రెండు నెలల విరామం తరవాత తెరుచుకుంటున్న స్కూళ్లు

అమరావతి,జూన్11: ఆంధ్రప్రదేశ్‌లో బడిగంటకు వేళాయింది. దాదాపు రెండు నెలల విరామం తర్వాత స్కూళ్లు తెరుచుకోబోతున్నాయి. శుక్రవారం నుంచి స్కూళు పున:ప్రారంభం అవుతున్నాయని విద్యాశాఖ తెలిపింది. ఈ మేరకు ఏడాది క్యాలెండర్‌ను విడుదల చేసింది. 229 పని దినాలు, 87 రోజులు సెలవు దినాలుగా ప్రకటించింది. పరీక్షల షెడ్యూల్‌ను సైతం విద్యాశాఖ విడుదల చేసింది. రెండు నెలల పాటు చిన్నారులు ఆటాపాటలతో ఎంజాయ్ చేశారు. కుటుంబ సభ్యులతో సరదాగా గడిపారు. ఇప్పుడు మళ్లీ బ్యాగ్‌లు భుజాన వేసుకుని.. పుస్తకాలతో కుస్తీ పట్టే సమయం దగ్గర పడింది. నేటితో వేసవి సెలవులు ముగియడంతో లక్షలాది మంది విద్యార్థులు మళ్లీ బడి బాట పట్టనున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర విద్యాశాఖ 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించిన అకడమిక్ క్యాలెండర్‌ను విడుదల చేసింది. విద్యాశాఖ రూపొందించిన షెడ్యూల్ ప్రకారం.. ఈ విద్యా సంవత్సరంలో మొత్తం 229 పని దినాలు ఉండగా, 87 రోజులు సెలవులు కేటాయించారు. విద్యార్థుల విద్యా ప్రగతితో పాటు పాఠ్యాంశాల పూర్తి, పరీక్షల నిర్వహణకు అనుగుణంగా ఈ క్యాలెండర్‌ను రూపొందించినట్లు అధికారులు తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో దసరా, సంక్రాంతి, క్రిస్మస్ తదితర ప్రధాన పండుగల సందర్భంగా సెలవులను ప్రకటించారు. అలాగే ప్రభుత్వ సెలవులు, ఆదివారాలు కలిపి మొత్తం 87 రోజుల విరామం లభించనుంది. అంతేకాకుండా విద్యాశాఖ వార్షిక పరీక్షలు, త్రైమాసిక, అర్ధవార్షిక పరీక్షల షెడ్యూల్‌ను కూడా విడుదల చేసింది. విద్యా ప్రమాణాలను మెరుగుపరచడం, సమయపాలన పాటించడం లక్ష్యంగా పరీక్షల తేదీలను ముందుగానే ప్రకటించినట్లు పేర్కొంది. దీంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తమ ప్రణాళికలను ముందుగానే సిద్ధం చేసుకునే అవకాశం లభించనుంది. రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలల ప్రారంభానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు విద్యాశాఖ అధికారులు వెల్లడించారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు, పాఠ్యపుస్తకాల పంపిణీ, మధ్యాహ్న భోజన పథకం అమలు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. కొత్త విద్యా సంవత్సరం ప్రారంభం కావడంతో విద్యార్థులు ఉత్సాహంగా పాఠశాలలకు హాజరై విద్యలో మరింత రాణించాలని విద్యాశాఖ ఆకాంక్షించింది.

## రొట్టెల పండుగకు భారీగా ఏర్పాట్లు

### మంత్రి పి. నారాయణ వెల్లడి

నెల్లూరు,జూన్11: జిల్లాలోని బారా షహీద్ దర్గాలో నిర్వహించే రొట్టెల పండుగకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి. నారాయణ వెల్లడించారు.



పండుగ సందర్భంగా ఏర్పాట్లపై గురువారం నెల్లూరులో మంత్రి నారాయణ సమీక్ష నిర్వహించారు. జూన్ 24 నుంచి 30వ తేదీ వరకు బారా షహీద్ దర్గాలో రొ÷-టటెల పండగ జరుగుతుందన్నారు. ఈ ఏడాది ఈ పండగకు దేశ విదేశాల నుంచి 16 లక్షల నుంచి 20 లక్షల మంది భక్తులు వస్తారని అంచనా వేస్తున్నట్లు తెలిపారు. మతసామరస్యానికి ప్రతీకగా ఈ రొ÷-టటెల పండుగ జరుపుకుంటారని పేర్కొన్నారు. బారా షహీద్ దర్గాకు 415 సంవత్సరాల చరిత్ర ఉందని గుర్తు చేశారు. రొ÷-టటెలు పట్టుకుంటే కోరిన కోర్కెలు తీరతాయని భక్తులు ప్రగాఢంగా విశ్వసిస్తారని చెప్పారు. అందుకే ప్రతీ ఏడాది భక్తుల రద్దీ అంతకంతకు పెరుగుతోందన్నారు. క్తులకు తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్తు సరఫరా, వాహనాల పార్కింగ్ తదితర ఏర్పాట్లపై చర్చించారు. అలాగే సీసీ టీవీ కెమెరాలు, డ్రోన్లతో నిఘాపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. జూన్ 24వ తేదీ లోపు ఏర్పాట్లన్నీ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో నెల్లూరు గ్రామీణ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్‌తోపాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# పాలనలో డిజటలైజేషన్‌కు ప్రాధాన్యం

**కొత్తగా పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీ**

**విద్యార్థుల కోసం ఏఐ లెర్నింగ్, క్వాంటం టెక్నాలజీస్**

**వికసిత్ భారత్ 2047' లక్ష్యానికి అనుగుణంగా 'స్వర్ణాంధ్ర 2047'**

**నీతి ఆయోగ్ భేటీలో సిఎం చంద్రబాబు వెల్లడి**

న్యూఢిల్లీ,జూన్11: పాలనలో డిజటలైజేషన్‌కు ప్రాధాన్యం ఇస్తున్నామని అలాగే ఏపీలో కొత్త పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీ తీసుకువస్తామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. విద్యార్థుల కోసం ఏఐ లెర్నింగ్, క్వాంటం టెక్నాలజీస్, అడ్వాన్స్‌డ్ ప్రోగ్రామ్స్ తీసుకువస్తామని పేర్కొన్నారు. ఢిల్లీలో గురువారం నీతి ఆయోగ్ 11వ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశానికి సీఎం చంద్రబాబు హాజరయ్యారు. 'వికసిత్ భారత్ 2047' లక్ష్యానికి అనుగుణంగా 'స్వర్ణాంధ్ర 2047' ప్రతిష్ఠాత్మక విజన్ ప్లాన్‌ను సమర్పించారు. పేదరిక నిర్మూలన, భారీస్థాయిలో ఉపాధి కల్పన, నైపుణ్యాభివృద్ధి లక్ష్యాలుగా స్వర్ణాంధ్ర రోడ్‌మ్యాప్ ప్రకటించారు. గడిచిన రెండేళ్లలో ఏపీ పారదర్శక



విధానాల వల్ల రూ. 23 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులని ఆకర్షించామని వెల్లడించారు. ఆర్టీజీఎస్ , ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, 'అవేర్' వంటి ప్రిడిక్టివ్ టూల్స్‌తో ఏపీలో సాంకేతిక పాలన కొనసాగిస్తున్నామని సీఎం చంద్రబాబు వివరించారు. పెట్టుబడుల కోసం రాష్ట్రాల మధ్య అనారోగ్యకర పోటీ వద్దని సూచించారు. మౌలిక వసతులు, స్థిరమైన విధానాలపై దృష్టి పెట్టాలని ఆయా రాష్ట్రాలకు చంద్రబాబు పిలుపునిచ్చారు. ప్రతి కుటుంబానికి ఇళ్లు, తాగునీరు, విద్యుత్, డిజిటల్ కనెక్టివిటీ సహా 7 ప్రాథమిక అవసరాలు కల్పించడమే ఏపీ ప్రభుత్వ లక్ష్యమని ఉద్ఘాటించారు. సమాజంలో ఉన్నత స్థానంలో ఉన్న 10శాతం మంది.. వెనుకబడిన 20శాతం మందిని ఆదుకునేలా వినూత్న కార్యక్రమం తీసుకువచ్చినట్లు సీఎం చంద్రబాబు ప్రకటించారు. ఏపీలో నివారణ ఆరోగ్య సంరక్షణ, డిజిటల్ హెల్త్ రికార్డుల కోసం 'ప్రాజెక్ట్ సంజీవని' అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. విద్యార్థులను భవిష్యత్తుకు సిద్ధం చేసేలా ఏఐ లెర్నింగ్, క్వాంటం టెక్నాలజీస్, అడ్వాన్స్‌డ్ స్కిల్లింగ్ ప్రోగ్రామ్స్ తీసుకువస్తున్నట్లు వివరించారు. ఏపీలో సంతానోత్పత్తి రేటు 1.5శాతం కంటే తగ్గడంపై సీఎం చంద్రబాబు ఆందోళన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మానవ వనరుల కొరత, వృద్ధాప్య సమస్యలను అధిగమించేందుకు ఏపీలో కొత్త 'పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీ' తీసుకువస్తామని వివరించారు. వికసిత్ భారత్ 2047 సాధన కోసం కేంద్ర ప్రభుత్వం, నీతి ఆయోగ్‌తో కలిసి పనిచేస్తామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

# డిఎస్సీ అభ్యర్థులకు న్యాయం చేయాల్సిందే

### అన్యాయన్ని ప్రశ్నించే వారంతా కా్రక్రోచ్‌లే
### మయరోమారు విమర్శలు గుప్పించిన జగన్

అమరావతి,జూన్11: డీఎస్సీ నియామకాల అంశంపై మాజీ సీఎం, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మరోసారి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు



చేశారు. డీఎస్సీ అభ్యర్థులు యువత భవిష్యత్తు కోసం పోరాడుతున్నారని, వారికి న్యాయం చేయడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. ప్రభుత్వం తీసుకునే నిర్ణయాల వల్ల యువత నష్టపోతే ప్రశ్నించే హక్కు ప్రతి పౌరుడికి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. జగన్ మాట్లాడుతూ.. 'ఎవరైనా మమ్మల్ని కా్రక్రోచ్ పార్టీ అని పిలుస్తారా లేదా అనేది పక్కన పెడితే.. డీఎస్సీ అభ్యర్థులు యువకులు. వారి భవిష్యత్తు, వారి ఉద్యోగ అవకాశాల గురించి మాట్లాడుతున్నాం. వారికి న్యాయం చేయకపోతే ప్రభుత్వం తన బాధ్యతను ఎలా నిర్వర్తించినట్లు అవుతుంది' అని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వం చేసే తప్పులను ప్రశ్నించే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంటుందని వైఎస్ జగన్ అన్నారు. యువత, విద్యార్థులు, ఉద్యోగార్థులు తమ హక్కుల కోసం గళమెత్తడం సహజమని పేర్కొన్నారు. ప్రస్తుతం తరచూ ప్రస్తావనలోకి వస్తున్న 'జెన్ జీ' యువత కూడా ఈ వ్యవస్థలో భాగమేనని.. వారి ఆశయాలు, ఆకాంక్షలను నిర్దాక్షిణ్యంగా అణచివేస్తే తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతుందని వ్యాఖ్యానించారు. 'యువత కలలను, ఆశలను నలిపేస్తే కోట్లాది మంది ప్రజలు ఒకేసారి బయటకు వస్తారు. వారిని ఎవరైనా కా్రక్రోచ్‌లు అని పిలిస్తే, న్యాయం కోసం పోరాడే వారందరూ కా్రక్రోచ్‌లే అవుతారు. అలాంటి పోరాటంలో నేను కూడా వారిలో ఒకడిని' అని జగన్ అన్నారు. డీఎస్సీ అభ్యర్థుల సమస్యలపై తమ పార్టీ నిరంతరం పోరాడుతుందని, యువతకు అన్యాయం జరిగితే మౌనంగా ఉండబోమని వైఎస్ జగన్ స్పష్టం చేశారు. ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరించి అభ్యర్థుల సందేహాలకు సమాధానాలు ఇవ్వాలని, వారి భవిష్యత్తుతో ఆటలాడకూడదని సూచించారు. డీఎస్సీ అవకతవకలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా నిరసన ర్యాలీలు నిర్వహించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. దగా పడ్డ ప్రతి వర్గాన్ని కలుపుకుని ఉద్యమాన్ని మరింత బలంగా కొనసాగిస్తామని జగన్ స్పష్టం చేశారు. ప్రస్తుతం డీఎస్సీ నియామకాలపై రాష్ట్రంలో కొనసాగుతున్న వివాదాల నేపథ్యంలో మాజీ సీఎం జగన్ చేసిన ఈ వ్యాఖ్యలు రాజకీయంగా చర్చనీయాంశంగా మారాయి.

## ఎపి మద్యం కేసులో ఇడి దూకుడు

### రాజ్‌కసిరెడ్డి, కారుమూరిల అరెస్ట్
### పలుచోట్ల ఇడి ముమ్మర సోదాలు

హైదరాబాద్,జూన్11: ఏపీ మద్యం కుంభకోణం కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) దూకుడు పెంచింది. ఏపీ మద్యం స్కామ్‌లో కీలక సూత్రధారి రాజ్‌కెసిరెడ్డిని ఈడీ అధికారులు అరెస్ట్ చేశారు. ఈ కేసులో మరో నిందితుడు మాజీ మంత్రి, వైసీపీ నేత కారుమూరి నాగేశ్వరరావును ఈడీ అరెస్ట్ చేసింది. హైదరాబాద్ ఫిలింనగర్‌లోని నివాసంలో కారుమూరిని అధికారులు అదుపులోకి తీసుకున్నారు. లిక్కర్ స్కామ్‌లో విచారణను వేగంతం చేసిన ఈడీ.. గురువారం ఉదయం హైదరాబాద్ నగరవ్యాప్తంగా పదిచోట్ల ఏకకాలంలో సోదాలు నిర్వహించింది. ఇందులో భాగంగా ఈ కేసులో ప్రధాన నిందితుడు రాజ్ కసిరెడ్డిని అరెస్ట్ చేసి ఈడీ కార్యాలయానికి తరలించారు. అనంతరం మరో నిందితుడిగా ఉన్న కారుమూరిని అదుపులోకి తీసుకున్నారు. లిక్కర్ స్కామ్‌కు సంబంధించి తెలుగు రాష్ట్రాల్లో మరోసారి ఈడీ అధికారులు సోదాలు చేపట్టారు. ఈ కేసులో కీలక సూత్రధారి రాజ్ కెసిరెడ్డి ఇళ్లతోపాటు మరో ఆరుగురి నిందితుల ఇళ్లలో గురువారం ఉదయం నుంచి తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఏపీ బేవరేజెస్ కార్పొరేషన్ ఎండీ వాసుదేవరెడ్డి, ఆయన బంధువు నరసింహారెడ్డి ఇల్లు, కార్యాలయాల్లోనూ దాడులు కొనసాగుతున్నాయి. ఏపీ మద్యం కుంభకోణంలో రూ.వేల కోట్లు చేతులు మారాయన్న ఆరోపణలు ఉన్నాయి.



హవాలా, మనీలాండరింగ్ ద్వారా నిధులు తరలించినట్లు ఈడీ గుర్తించింది. ఈ క్రమంలో నానక్‌రామ్‌గూడలోని నివాసంలో రాజ్‌కెసిరెడ్డిని ఈడీ అరెస్ట్ చేసింది. ఏపీలోని మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు ఇల్లు, కార్యాలయంలోనూ సోదాలు కొనసాగాయి. వైకాపా ప్రభుత్వ హయాంలో జరిగిన రూ.వేల కోట్ల విలువైన మద్యం కుంభకోణంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) రంగంలోకి దిగింది. ప్రాథమిక విచారణ జరిపిన ఈడీ అధికారులు.. మనీ లాండరింగ్ నిరోధక చట్టం(పీఎంఎల్ఏ) కింద అభియోగాలు మోపి, తాజాగా ఎన్‌ఫోర్స్‌మెంట్ కేస్ ఇన్ఫర్మేషన్ రిపోర్టు (ఈసీఐఆర్) నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. కేసులో 33 మందిని నిందితులుగా చేర్చారు. వైకాపా ప్రభుత్వ పెద్దల తరఫున మద్యం కుంభకోణంలో అన్నీ తానై వ్యవహరించిన రాజ్ కెసిరెడ్డితో పాటు వైకాపా ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, ఆ పార్టీ మాజీ నేత విజయసాయిరెడ్డి, జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నంత కాలం సీఎంవో కార్యదర్శిగా పనిచేసిన విశ్రాంత ఐఏఎస్ అధికారి ధనుంజయరెడ్డి, జగన్ ఓఎస్డీ కృష్ణమోహన్‌రెడ్డి, భారతి సిమెంట్స్ పూర్తికాలపు డైరెక్టర్ గోవిందప్ప బాలాజీలతో పాటు ఏపీఎస్‌బీసీఎల్ పూర్వపు ఎండీ డి.వాసుదేవరెడ్డి, ఏపీఎస్‌బీసీఎల్ ప్రత్యేకాధికారి సత్యప్రసాద్, ఎస్పీవై ఆగ్రో ఇండస్ట్రీస్ పూర్వపు డైరెక్టర్ సజ్జల శ్రీధర్‌రెడ్డి, మద్యం ముడుపుల వసూళ్లలో కీలకంగా వ్యవహరించిన రాజ్ కెసిరెడ్డి తోడల్లుడు ముప్పిడి అవినాష్‌రెడ్డి, వీరి అనుచరులు బూనేటి చాణక్య, టి.కిరణ్‌కుమార్‌రెడ్డి, సైఫ్ అహ్మద్‌తో పాటు మద్యం ముడుపుల సొత్తు రూటింగ్ కోసం వినియోగించిన పలు డొల్ల సంస్థల యాజమాన్యాలను నిందితులుగా ఈడీ చేర్చింది. దేశ చరిత్రలోనే ఇది అతిపెద్ద మద్యం కుంభకోణం కావటంతో పాటు సరఫరా కంపెనీలు, డిస్టిలరీల నుంచి వసూలు చేసిన దాదాపు రూ.3,200 కోట్ల ముడుపులను కల్పిత, ఊహాజనిత కంపెనీల ద్వారా వివిధ దశల్లో రూటింగ్ చేసి అంతిమ లబ్దిదారుకు చేర్చినట్లు ప్రాథమికంగా గుర్తించిన ఈడీ.. దర్యాప్తులో మూలాలను వెలికితీస్తోంది.

# పారదర్శకంగానే డిఎస్సీ నియామకాలు

### 'సర్టిఫికెట్ వెరిఫికేషన్' పై కనీస అవగాహన లేని జగన్
### ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి

అమరావతి,జూన్11: పారదర్శకంగా జరిగిన డీఎస్సీ ఉపాధ్యాయ నియామకాల్లో కూడా వైఎస్ జగన్ గొడ్డలి రాజకీయాలు చేస్తున్నారని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి మండిపడ్డారు. వైసీపీ నేతలకు 'సర్టిఫికెట్ వెరిఫికేషన్' అంటే ఏమిటో కూడా కనీస అవగాహన లేదని టీడీపీ




ఎమ్మెల్సీ ఎద్దేవా చేశారు. వైసీపీ తమ రాజకీయ విద్రోహ కార్యకలాపాల కోసం నిరుద్యోగ యువతను వాడుకుంటోందని విమర్శించారు. గురువారం రాజధాని అమరావతిలో ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. 'నవ్వి పోదురు గాక నాకేటి సిగ్గు' అన్న చందంగా జగన్మోహన్ రెడ్డి ప్రెస్ మీట్ సాగిందన్నారు. కూటమి ప్రభుత్వం ప్రతి ఆరోపణను ఆధారాలతో సహా నిరూపిస్తుంటే.. జగన్ కళ్లున్నా చూడలేని కబోదిలా మాట్లాడుతున్నారని వ్యంగ్యంగా పేర్కొన్నారు. వైసీపీ ముఠా కంటే తీవ్రవాదులు, ఉగ్రవాదులే నయమని.. వారి కంటే దారుణంగా వైసీపీ వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతేడాది సెప్టెంబర్ 15వ తేదీన అభ్యంతరాలన్నింటినీ సమగ్రంగా పరిశీలించిన తర్వాతే డీఎస్సీ 'ఫ÷నైల్ సెలక్షన్ లిస్ట్' విడుదల చేశామని గుర్తు చేశారు. ఎస్సీఈఆర్టీ నిపుణుల ప్రత్యేక భద్రత నడుమ మొత్తం ప్రక్రియ అత్యంత పారదర్శకంగా జరిగిందని వివరించారు. సమాచార వ్యవస్థ లేని రోజుల్లో ఆఫీసుల వద్ద రిజల్ట్స్ నోట్స్ పెట్టే వారని.. కానీ నేడు అంతా ఆన్‌లైన్‌లో స్పష్టంగా ఉందన్నారు. వైసీపీ హయాంలో దొంగ సర్టిఫికెట్లతో అనర్హులకు ఉద్యోగాలు ఇచ్చిన చరిత్ర ఉందని ఎమ్మెల్సీ భూమిరెడ్డి వివరించారు. ఇంటర్ కాలేజియేట్ క్రికెట్ పోటీల్లో కేవలం పాల్గొన్న వారికి దొంగ సర్టిఫికెట్లతో సచివాలయ ఉద్యోగాలు కట్టబెట్టారని విమర్శించారు. బాల్ బ్యాడ్మింటన్ క్రీడ గురించి తెలియకుండా వైఎస్ జగన్ సచివాలయ ఉద్యోగాలు ఇచ్చారా? అంటూ సందేహం వ్యక్తం చేశారు. సచివాలయ ఉద్యోగాల్లో క్రీడాకారులకు న్యాయం చేశానని జగన్ సిగ్గు లేకుండా అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ ద్వారా దేశవ్యాప్తంగా ఆమోదించిన 65 ఆటల జాబితానే పోర్టల్‌లో ఉంచామని టీడీపీ ఎమ్మెల్సీ భూమిరెడ్డి వివరించారు. అందులో కూటమి ప్రభుత్వం సొంతంగా చేర్చిన ఆట ఒక్కటి కూడా లేదన్నారు. యాదయ్య అనే క్రీడాకారుడు సరైన సర్టిఫికెట్స్ సమర్పించ లేదు.. ఆ విషయమే అతడు గ్రీవెన్స్‌లో కూడా ఒప్పుకున్నారని వివరించారు. డీఎస్సీ పేరుతో నిరుద్యోగులను మోసం చేస్తున్న బొంత రోశయ్య అనే వ్యక్తిపై ఫోన్ నెంబర్‌తో సహా ఎఫ్ఐఆర్ నమోదైందని ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి తెలిపారు.

వ్యవస్థలను మేనేజ్ చేసే వైఎస్ జగన్‌కు..7 ఏళ్ల లోపు శిక్ష పడే కేసుల్లో నోటీసులు ఇచ్చి వివరణ తీసుకుంటారనే కనీస చట్ట పరిజ్ఞానం కూడా లేదా? అంటూ వైసీపీ అధినేతను ఆయన ప్రశ్నించారు. దేశంలోనే అత్యంత అవినీతిపరుడైన జగన్మోహన్ రెడ్డి.. నేడు అవినీతికి వ్యతిరేకంగా పోరాడతాననడం హాస్యాస్పదంగా ఉందని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. ÷ాజశేఖర రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు డీఎస్సీ స్కామ్‌పై చర్చించే దమ్ము వైఎస్ జగన్‌కు ఉందా? అని సవాల్ విసిరారు. కూనా రవికుమార్, భరత్‌లపై వైసీపీ చేస్తున్న ఆరోపణలను నిరూపించాలని మొన్ననే వైసీపీకి ఛాలెంజ్ చేశామని గుర్తు చేశారు. దమ్మంటే ఎక్కడైనా, ఎప్పుడైనా బహిరంగ చర్చకు రావాలని వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌కు ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి సవాల్ విసిరారు.

## పారదర్శకంగానే డిఎస్సీ నిర్వహణ

### పలుమార్లు వివరణ ఇచ్చాం
### ఆన్‌లైన్‌లో వివరాలు పెట్టినా పదేపదే విమర్శలు
### మరోమారు మీడియాతో కోనశశిధర్ వెల్లడి

అమరావతి,జూన్11: డీఎస్సీపై రెండుసార్లు సమగ్ర వివరణ ఇచ్చినా నిరాధార ఆరోపణలే మళ్లీ మళ్లీ వస్తున్నాయని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ తెలిపారు. అక్టోబర్‌లో జాబ్ క్యాలెండర్‌లో భాగంగా మళ్లీ డీఎస్సీ నోటిఫికేషన్ వస్తోందని చెప్పుకొచ్చారు. దీనిపై ఎవరికీ ఎలాంటి అపోహలు వద్దని అన్నారు. గురువారం కోన శశిధర్ మీడియాతో మాట్లాడారు. లీక్‌కు ఎలాంటి స్కోప్ లేకుండా డీఎస్సీ నిర్వహించామని స్పష్టం చేశారు. హారిజాంటల్ రిజర్వేషన్ అర్థం చేసుకోని వాళ్లే అనవసర విమర్శలు చేస్తున్నారని చెప్పారు. కాల్ లెటర్ వచ్చినంత మాత్రాన ఉద్యోగం వచ్చినట్లు కాదని నోటిఫికేషన్‌లోనే స్పష్టం చేశామని అన్నారు. సర్టిఫికేట్ ధ్రువీకరణ కోసమే కాల్ లెటర్‌లు పంపిస్తామని వివరించారు.ఎక్కడైనా సెలెక్షన్ లిస్ట్ ఉంటుంది తప్ప రిజెక్షన్ లిస్ట్ ఉండదని చెప్పుకొచ్చారు. ఇంకో డీఎస్సీ కూడా వస్తున్నందున అభ్యర్థులు ఈ విధానాన్ని అర్థం చేసుకోవాలని సూచించారు. ఎవరికైనా ఇంకా అనుమానాలు ఉంటే కమిషనర్ కార్యాలయంలో సమాచారం కోసం అందుబాటులో ఫోన్‌నంబర్ ఉందని, అందరి అనుమానాలు నివృత్తి అవుతాయని కోన శశిధర్ పేర్కొన్నారు. డీఎస్సీలో స్పోర్ట్స్ కోటా విధానంపై ఏపీ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ పవర్ పాయింట్



ప్రజెంటేషన్ ఇచ్చారు. డీఎస్సీలో క్రీడా కోటా పారదర్శకంగా అమలు చేశామనటానికి అన్నీ ఆన్‌లైన్‌లో ఉంచామని స్పష్టం చేశారు. ఇప్పుడున్న ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారమే పకడ్బందీగా డీఎస్సీ పరీక్ష నిర్వహించామని తేల్చిచెప్పారు. 2019లో ఇంటర్ కాలేజ్ రిక్రూట్‌మెంట్ జరిగిందని, కానీ ఇప్పుడలా చేయలేదని వివరించారు. ఇంటర్ డిస్ట్రిక్ట్, స్టేట్, ఇంటర్నేషనల్, ఒలింపిక్స్ వరకు సర్టిఫికెట్లు స్పోర్ట్స్ కోటాలో చూశామని వెల్లడించారు. నిబంధనల ప్రకారం ధ్రువపత్రాలు అప్‌లోడ్ చేయని వారికి ఉద్యోగం రాలేదని అన్నారు. అలాంటి వారు కొందరు కోర్టుకు వెళ్లారని, కోర్టు ఇచ్చే ఆదేశాల ప్రకారం ప్రభుత్వం నడుచుకుంటుందని అజయ్ జైన్ స్పష్టం చేశారు.

## దాడులు వద్దు, సాకులు చెప్పొద్దు

మొదటిపేజీ తరువాయి..

ఆ ప్రాంతాన్ని దాటి మరింత దూరం విస్తరిస్తున్నాయి. ఈ వారం పశ్చిమాసియాలో విస్తృతమైన దాడులు జరిగాయి. దీంతో పరిస్థితి మరింత దిగజారింది. దీంతో కాల్పుల విరమణ అనేది ఒక చిన్నపాటి మంటలా మారింది. ఈ చిన్నపాటి మంట పూర్తిస్థాయి మంటగా మారే ప్రమాదాన్ని మనం తక్కువ అంచనా వేయకూడదు. అన్ని పక్షాలు దౌత్యపరమైన పరిష్కారం కోసం కృషి చేయాలి. ఇకపై దాడులు వద్దు. దాడులకు సాకులు చెప్పొద్దు. “ అని ఐరాస చీఫ్ ఆంటోనియో గుటెర్రెస్ ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు.

## ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాలు విడుదల

హైదరాబాద్,జూన్11(సాక్ష్యం): తెలంగాణ ఇంటర్ బోర్డు.. అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలపై విద్యార్థులకు కీలక అప్‌డేట్ ఇచ్చింది. తెలంగాణ బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఇంటర్ మొదటి, రెండో సంవత్సర అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలను విడుదల చేసింది. జనరల్, ఒకేషనల్ కోర్సుల విద్యార్థుల మార్కుల మెమోలను వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు పేర్కొంది. విద్యార్థులు తమ ఫలితాలను బోర్డు అధికారిక వెబ్‌సైట్ల ద్వారా చెక్ చేసుకోవచ్చు. మే 13 నుంచి 21 వరకు నిర్వహించిన సప్లిమెంటరీ పరీక్షలకు రాష్ట్రవ్యాప్తంగా 889 పరీక్షా కేంద్రాలలో 3,98,459 మంది విద్యార్థులు హాజరయ్యారు. 17 స్పాట్ వాల్యుయేషన్ కేంద్రాలలో జవాబు పత్రాల మూల్యాంకనం పూర్తిచేసిన బోర్డు.. సకాలంలో ఫలితాలను ప్రకటించింది. విద్యార్థులు తమ హాల్ టికెట్ నంబర్ ఉపయోగించి స్కోర్ కార్డును డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. విద్యార్థులు అధికారిక వెబ్‌సైట్ల ద్వారా తమ మార్క్స్ మెమోను సులువుగా చెక్ చేసుకోవచ్చు.

## సీబీఎస్ఈ ఆన్ స్క్రీనింగ్ లోపాలు

### బయటపెట్టిన 19 ఏళ్ల కుర్రాడు
### ఏకంగా కాన్పూర్ ఐఐటిలో జాబ్

కాన్పూర్,జూన్11(సాక్ష్యం): సీబీఎస్ఈ ఈ ఏడాది కొత్తగా ప్రవేశపెట్టిన ఆన్-స్క్రీన్ మార్కింగ్ మూల్యాంకన పద్ధతిలో లోపాలపై దేశవ్యాప్తంగా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ లోపాలను బయటపెట్టిన యువతలో 19 ఏళ్ల నిసర్గ అధికారి కూడా ఒకరు. తాజాగా అతడిని ఐఐటీ కాన్పూర్ నియమించుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది. తమ సైబర్ డిఫెన్స్ రీసెర్చ్ సెంటర్ నిసర్గ అధికారిని ఓపెన్ సోర్స్ ఇంటెలిజెన్స్, థ్రెట్ ఇంటెలిజెన్స్ ఇంజినీర్‌గా నియమిస్తున్నట్లు ఐఐటీ కాన్పూర్ వెల్లడించింది. దీనిపై ఈ విద్యాసంస్థ డైరెక్టర్ ప్రొఫెసర్ మహీంద్ర అగర్వాల్ మాట్లాడుతూ.. 'నిసర్గ అధికారి ఎంతో నైపుణ్యం ఉన్న యువ ఇంజినీర్. అతడికి చిన్న వయసులోనే అద్భుతమైన సాంకేతిక సామర్థ్యాలున్నాయి. ఈ నియామకంతో సైబర్ సెక్యూరిటీ రంగంలో అతడికి మరిన్ని అవకాశాలు లభిస్తాయి. దీంతోపాటు మా విభాగం కూడా బలోపేతం అవుతుందని భావిస్తున్నాం. గతంలోనూ మా సైబర్ విభాగంలో ఇలా యువ ఇంజినీర్లను నియమించుకున్నాం అని వెల్లడించారు. కాంట్రాక్టు విధానంలో అతడిని ఐఐటీ కాన్పూర్ నియమించుకున్నట్లు యాజమాన్యం తెలిపింది. అయితే, అతడి వేతనం, ఇతర వివరాలను విద్యాసంస్థ వెల్లడించలేదు.నిసర్గ అధికారి ఈ ఏడాదే 12వ తరగతి పూర్తిచేశాడు. అతడి కుటుంబంలో ఎవరూ సైబర్ సెక్యూరిటీ రంగంలో లేరు. తల్లిదండ్రులిద్దరూ ఫైనాన్స్ రంగంలో పనిచేస్తున్నారు. కోడింగ్ మీదున్న ఆసక్తితో ఆరేళ్ల వయసు నుంచే దాన్ని నేర్చుకోవడం మొదలుపెట్టాడు. ఆరోతరగతికి వచ్చాక.. సైబర్ సెక్యూరిటీపై దృష్టిపెట్టాడు. 'క్యాప్చర్ ది ఫ్లాగ్' వంటి హ్యాకింగ్ పోటీల్లో పాల్గొని పలు బహుమతులు గెలుచుకున్నాడు. ఇటీవల సీబీఎస్ఈలోని ఆన్ స్క్రీన్ మార్కింగ్ పోర్టల్‌లో లోపాలను గుర్తించిన నిసర్గ.. ఆ విషయాన్ని కేంద్ర ప్రభుత్వానికి చెందిన సైబర్ సెక్యూరిటీ విభాగం సెర్ట్-ఇన్ దృష్టికి తీసుకెళ్లాడు. దీంతో అతడి పేరు జాతీయ మీడియాలో మార్మోగింది. తాజా నియామకంపై నిసర్గ మాట్లాడుతూ.. 'ఫుల్‌టైమ్ సైబర్ సెక్యూరిటీ విభాగంలో పనిచేయడం ఆనందంగా ఉంది. అయితే, వేతనం నేను అనుకున్న దానికంటే తక్కువగానే ఉందని పేర్కొన్నాడు.

## అప్పులతో కాలక్షేపం చేసిన కెసిఆర్

### మంత్రి వివేక్ ఘాటు విమర్శలు

సిద్దిపేట,జూన్11(సాక్ష్యం): కేసీఆర్ హయాంలో ఇష్టమొచ్చినట్లుగా అప్పులు చేశారని మంత్రి వివేక్ వెంకటస్వామి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శిలాఫలకాలు వేయడమే తప్ప.. నిధులు ఇవ్వలేదని ధ్వజమెత్తారు. గురువారం అక్బర్‌పేట భూంపల్లి మండలం నగరం రామలింగేశ్వర ఫంక్షన్ హాల్లో లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి వివేక్, ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, కలెక్టర్ హైమావతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ మాట్లాడారు. కాంగ్రెస్‌ది పేదల ప్రభుత్వమని వ్యాఖ్యానించారు. సిద్దిపేటకు పదివేల ఇళ్లు ఇచ్చామని స్పష్టం చేశారు.
ఇందిరమ్మ ఇళ్లు 50 శాతం వరకు స్లాబ్ లెవల్‌కు వచ్చాయని మంత్రి వివేక్ వెంకటస్వామి వివరించారు. ఎవరైనా ఇళ్లు లేని వారు కట్టుకుంటామని చెబితే.. ఇందిరమ్మ ఇళ్లను ఇస్తామని స్పష్టం చేశారు. 200 యూనిట్ల కరెంట్ ఫ్రీగా ఇస్తున్నామని వెల్లడించారు. రూ.300 కోట్లు తెలంగాణ ఆర్టీసీకి కేటాయించామని వివరించారు. సిద్దిపేట జిల్లాకు కొత్త రేషన్ కార్డులు ఇచ్చామని చెప్పుకొచ్చారు. అర్హులైన వారికి కొత్త పింఛన్లు ఇస్తున్నామని అన్నారు. స్కూల్ పిల్లలకు ఫ్రీ బ్రేక్‌ఫాస్ట్, ఇంటర్‌మీడియట్ విద్యార్థులకి మధ్యాహ్న భోజనం ఫ్రీగా అందజేస్తున్నామని అన్నారు. రెండు రోజుల్లో ధాన్యం మొత్తం కొనుగోలు చేస్తామని కలెక్టర్ అన్నారని చెప్పారు. రాష్ట్రంలో సరిపోయినంత యూరియా ఉందని.. కొరతలేదని చెప్పుకొచ్చారు. ఎకరాకు రెండు బస్తాల యూరియా రైతన్నలకు ఇస్తామని మంత్రి వివేక్ వెంకటస్వామి పేర్కొన్నాడు.

## ఇగ్నైట్ పేరుతో క్యూనెట్ కొత్త అవతారం

### 5వేల కోట్ల భారీ కుట్ర భగ్నం చేశాం: సిపి సజ్జన్నార్

హైదరాబాద్,జూన్11(సాక్ష్యం): గతంలో నిషేధానికి గురైన క్యూనెట్ సంస్థ సరికొత్తగా ఇగ్నైట్ పేరుతో అవతారమెత్తిందని సీపీ సజ్జనర్ తెలిపారు. ఆ సంస్థ చేయాలనుకున్న దాదాపు రూ.5వేల కోట్ల భారీ మోసం కుట్రను భగ్నం చేసినట్లు ఆయన వెల్లడించారు. గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో సీపీ మాట్లాడారు. ఈ అంతర్జాతీయ నెట్‌వర్క్ గత 25 ఏళ్లుగా 'గోల్డ్ క్వెస్ట్', 'క్వెస్ట్ నెట్' 'క్యూనెట్'.. ప్రస్తుతం 'ఇగ్నైట్'గా పేరు మార్చుకుని అమాయకులను దోచుకుందని సీపీ వివరించారు. దేశంలో లక్షల్లో బాధితులున్నారని తెలిపారు. ఇలాంటి మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మామిడిపండ్లు తిని అక్కాచె÷-లెల్లు చనిపోయిన ఘటనపై సీపీ సజ్జనర్ స్పందించారు. బాలికల అంతర్గత అవయవాల నమూనాలు భద్రపరచాలని ఆదేశించామని.. వైద్య నిపుణుల అభిప్రాయాలు తీసుకుంటున్నామని చెప్పారు. బాలికల మరణాలకు కారణాలు కనుగొంటామన్నారు. నారాయణగూడ పీఎస్ పరిధి విఠల్‌వాడిలో ఇద్దరు బాలికలు మృతిచెందిన విషయం తెలిసిందే.

# రాష్ట్ర ప్రాజెక్టులకు కేంద్రం సహకరించాలి



మొదటిపేజీ తరువాయి..

కోరారు. ఉత్తర భాగంలో భూసేకరణ ఖర్చులో 50 శాతం వాటా భరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే అంగీకరించిందని, ఎన్‌హెచ్‌ఏఐకి 626 కోట్లు విడుదల చేసినట్టు తెలిపారు. ఉత్తర భాగానికి సంబంధించి 90 శాతానికి పైగా భూసేకరణ అవార్డు పూర్తయిందని ప్రధాని దృష్టికి తీసుకెళ్లారు. ట్రిపుల్ ఆర్‌లో దక్షిణ భాగం నిర్మాణం కూడా అంతే కీలకమని ముఖ్యమంత్రి వివరించారు. చౌటుప్పల్ నుంచి సంగారెడ్డి వరకు దక్షిణ కారిడార్ నిర్మాణం పూర్తయితే హైదరాబాద్ చుట్టూ రవాణా వ్యవస్థ మరింత బలోపేతమవుతుందని తెలిపారు. దక్షిణ భాగానికి సంబంధించిన అలైన్‌మెంట్ మ్యాపులు, హెచ్ఎండీఏ మాస్టర్ ఎ÷-లాన్ నోటిఫికేషన్లను ఇప్పటికే కేంద్ర రోడ్డు రవాణా శాఖకు అందించామని చెప్పారు. ఉత్తర, దక్షిణ కారిడార్లను ఒకేసారి ఆమోదించి అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ల్గ÷దరాబాద్? అమరావతి?బందర్ పోర్ట్ ఎక్స్‌ప్రెస్‌వేకు కేంద్రం అనుమతి ఇవ్వాలని ముఖ్యమంత్రి కోరారు.

హైదరాబాద్ నుంచి అమరావతి మీదుగా బందర్ పోర్టును కలిపే 12 లేన్ ఎక్స్‌ప్రెస్‌వే తెలంగాణకు వ్యూహాత్మకంగా ఉపయోగపడుతుందని చెప్పారు. 120 మీటర్ల రైట్ ఆఫ్ వే తో ప్రతిపాదించిన ఈ హైవే ద్వారా సముద్ర తీరం లేని తెలంగాణకు పోర్ట్ కనెక్టివిటీ లభిస్తుందని వివరించారు. ఫార్మా, ఎలక్ట్రానిక్స్, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల ఎగుమతులకు ఇది కీలక మార్గంగా నిలుస్తుందని తెలిపారు. వరంగల్ ఎయిర్‌పోర్ట్ పనులను ప్రారంభించాలన్న అంశాన్ని కూడా ముఖ్యమంత్రి ప్రధానంగా ప్రస్తావించారు. ఇప్పటికే అవసరమైన భూసేకరణ పూర్తిచేసి ఎయిర్ పోర్ట్ అథారిటీకి అప్పగించామని తెలిపారు. వరంగల్ ఎయిర్‌పోర్ట్ అందుబాటులోకి వస్తే ఉత్తర తెలంగాణ పారిశ్రామిక, విద్యా, పర్యాటక రంగాలకు మరింత లబ్ధి చేకూరుతుందని అన్నారు. హైదరాబాద్‌లో ఐఐఎం ఏర్పాటు చేయాలని కోరారు. ఐఐఎంకు అవసరమయ్యే 200 ఎకరాల స్థలం కేటాయించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. తెలంగాణలో ఇప్పటికే ఐఐటీ, ఐఐఐటీ, నల్సార్, టీఐఎఫ్ఆర్ వంటి ప్రముఖ జాతీయ విద్యాసంస్థలున్నాయని, ఐఐఎం ఏర్పాటు చేస్తే నూతన విద్యావిధానం-2020 ఆశించిన లక్ష్యం కూడా నెరవేరుతుందని ప్రస్తావించారు.

ఢిల్లీ పర్యటనలో బిజీగా ఉన్న సిఎం రేవంత్ రెడ్డి గురువారం నీతి ఆయోగ్ సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం ప్రధాని మోడీతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. రాష్ట్రానికి సంబంధించినే పలు ప్రాజెక్టులపై చర్చించారు. ఇకపోతే కేంద్ర విద్యుత్, గృహనిర్మాణ / పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ ను కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలిశారు. తెలంగాణలె చేపడుతున్న వివిధ ప్రాజెక్టులు, గృహనిర్మాణంపై చర్చించారు.

# ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు

మొదటిపేజీ తరువాయి..

హౌసింగ్ సెక్రటరీ వి.పి. గౌతమ్ తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రంలో ఎన్ని తహసీల్దార్, ఆర్డీవో, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు అ÷-దదె భవనాల్లో కొనసాగుతున్నాయి, శిధిలావస్థ, పాలనకు అనువుగా లేని భవనాలు వివరాలను సేకరించారు. ప్రభుత్వ కార్యాలయాలు అ÷-దదె భవనాల్లో కొనసాగడం సరైంది కాదు. ప్రజలకు సేవలందించే కేంద్రాలు గౌరవప్రదంగా ఉండాలనే గౌరవ



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆలోచనకు అనుగుణంగా ఈ నిర్ణయం తీసుకున్నామని మంత్రి స్పష్టం చేశారు. మొదటి దశలో అద్దె భావనాలల్లో, శిథిలావస్థలో ఉన్న 125 తహసీల్దార్ కార్యాలయాలు, 11 ఆర్డీవో కార్యాలయాలకు ఆధునిక సౌకర్యాలతో శాశ్వత భవనాలు నిర్మిస్తామని వెల్లడించారు. అలాగే అవసరమైన చోట్ల మరమ్మతులు చేపట్టడానికి నివేదికలు అందించాలని రెవెన్యూ సెక్రటరీని ఆదేశించారు. ఇందుకు అవసరమైన స్థలాలను తక్షణమే గుర్తించి నిర్మాణ పనులు వీలైనంత త్వరితగతిన ప్రారంభించేలా కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని భవనాలు ఒకే నమూనాలో, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా డిజైన్ చేయనున్నట్లు తెలిపారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారితో చర్చించి డిజైన్లకు తుది రూపు ఇస్తామని చెప్పారు. తక్కువ ఖర్చుతో ప్రజలకు అత్యుత్తమ సేవలు అందేలా ఈ భవనాల నిర్మాణం ఉంటుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు, ఏర్పడిన తర్వాత కూడా రెవెన్యూ కార్యాలయాలు ప్రజలకు సౌకర్యవంతంగా లేకపోవడంతోపాటు చాలా వరకు అ÷-దదె భవనాలలోనే కొనసాగుతున్నాయని అన్నారు. గత ప్రభుత్వం ముందుచూపు లేకుండా, ప్రణాళికాబద్ధత లేకుండా మండలాల పునర్విభజన చేపట్టిందని, కొన్ని మండలాలు రెండు మూడు జిల్లాల పరిధిలోకి వచ్చే విధంగా రూపొందించిందని మంత్రి విమర్శించారు. అనేక కార్యాలయాల్లో కనీస వసతులు లేకపోవడం, సిబ్బంది కొరత తీవ్రంగా ఉండడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడ్డారని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్త మండలాలకు అవసరమైన పోస్టులు మంజూరు చేసి పరిపాలనను బలోపేతం చేశామని తెలిపారు. స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ శాఖలో అత్యాధునిక వసతులతో ఇప్పటికే సమీకృత భవనాల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని మంత్రి తెలిపారు. ఔటర్ రింగ్ రోడ్ పరిధిలోని హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి, సంగారెడ్డి జిల్లాల్లోని 39 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను 12 క్లస్టర్లుగా విభజించి సమీకృత భవనాలు నిర్మిస్తున్నామని చెప్పారు.ఇప్పటికే గచ్చిబౌలి, మేడ్చల్-మల్కాజిగిరి, పఠాన్ చెరువు, కోహెడ లలో భవనాలకు శంకుస్థాపన చేసుకొని పనులు కూడా ప్రారంభించుకున్నామని తెలిపారు. జిల్లా నియోజక వర్గ కేంద్రాలల్లో ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు సంబంధించి డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ సంఖ్యకు అనుగుణంగా భవనాలు నిర్మిస్తామని వెల్లడించారు. రెండు డిఐజి, నాలుగు జిల్లా సబ్ రిజిస్ట్రార్, 52 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను నాలుగు వేల చదరపు అడుగుల నుంచి పది వేల చదరపు అడుగులు ఉండేలా ఒకే నమూనాలో నిర్మించాబోతున్నామని తెలిపారు. క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల కోసం అవసరమైన స్థలాలను గుర్తించే కార్యక్రమం ముమ్మరంగా సాగుతుందని త్వరలోనే క్యూర్ పరిధిలోని జిల్లా కలెక్టర్లతో సమావేశం నిర్వహించబోతున్నామని వెల్లడించారు.

# ఖమ్మం రైతాంగానికి శాశ్వత సాగునీటి భద్రత

మొదటిపేజీ తరువాయి..

పూర్తి చేస్తామని వెల్లడించారు. ఖమ్మం జిల్లాలో ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని వెల్లడించారు. భూసేకరణ, అటవీ అనుమతులు, నిధుల సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరిస్తామని చెప్పారు. సీతారామ ప్రాజెక్టు ఖమ్మం భవిష్యత్తును మార్చే ప్రాజెక్టు అని మంత్రి తెలిపారు. పాలేరు లింక్ కెనాల్ ద్వారా కొత్త ఆయకట్టుకు సాగునీరు, పాత ఆయకట్టుకు స్థిరీకరణ చేస్తామన్నారు. మున్నేరు - పాలేరు అనుసంధానం.. ఖమ్మం, సూర్యాపేట రైతులకు వరమన్నారు. విద్యుత్ ఖర్చు లేకుండా గ్రావిటీతో నీటిని మళ్లించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. భద్రాచలం, ఖమ్మం వరద రక్షణ పనులకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందన్నారు. రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని.. ప్రతి ప్రాజెక్టుకు గడువులు నిర్దేశిరచి నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సమావేశానికి ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వాకిటి శ్రీహరి, ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.



# మరోసారి భీకర దాడులు తప్పవు

మొదటిపేజీ తరువాయి..

కీలకమైన చమురు, సహజవాయు మౌలిక వసతులపై కూడా నియంత్రణ సాధించే దిశగా అడుగులు వేయనున్నట్లు ట్రంప్ ప్రకటించారు. ఇరాన్‌కు ప్రధాన చమురు ఎగుమతి కేంద్రంగా ఉన్న ఖర్గ్ ద్వీపం సహా పలు చమురు మౌలిక



వసతులను నియంత్రణలోకి తీసుకుంటామని పేర్కొన్నారు. గతంలో వెనెజువెలాపై అనుసరించిన వ్యూహంతోనే ఇరాన్‌ను నియంత్రణలోకి తీసుకుంటామన్నారు. ఇరాన్ నౌకాదళం, వాయుసేన, రాడార్, క్షిపణి నిరోధక వ్యవస్థలతో పాటు రక్షణ రంగానికి చెందిన అన్ని వ్యవస్థలు ఇప్పటికే నాశనమయ్యాయి. సమీప భవిష్యత్తులో ఖర్గ్ ద్వీపాన్ని, ఇతర చమురు కేంద్రాలను స్వాధీనం చేసుకుని ఆయా మార్కెట్లపై నియంత్రణ సాధిస్తాం. వెనెజువెలాలో చేసిన మాదిరిగానే ఇరాన్‌లో కూడా మా ప్రణాళిక ఉంటుంది' అని ట్రంప్ పేర్కొన్నారు.
ఇరాన్‌పై భారీ స్థాయిలో దాడులు చేస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చెప్పిన కొద్దిసేపట్లోనే ఆ హెచ్చరికలను నిజం చేశారు. దీంతో పశ్చిమాసియాలో మళ్లీ యుద్ధ మంటలు చెలరేగాయి. ఇరాన్‌లోని పలు లక్ష్యాలపై దాడులు చేసినట్లు అమెరికా సెంట్రల్ కమాండ్ తెలిపింది. ఇవి ట్రంప్ ఆదేశాల మేరకు కేవలం ఆత్మరక్షణ కోసం చేశామని చెప్పింది. ఇరాన్ వ్యాప్తంగా ఉన్న ఆ దేశ సైనిక నిఘా సామర్థ్యాలు, కమ్యూనికేషన్ వ్యవస్థలు, వాయు రక్షణ స్థావరాలపై ఈ దాడులు జరిపినట్లు స్పష్టం చేసింది.తమపై అమెరికా జరిపిన దాడుల నేపథ్యంలో ఇరాన్ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రపంచ చమురు రవాణాకు కీలకమైన హర్మూజ్ జలసంధిని మూసివేసింది. ఇకపై ఈ మార్గంలో ప్రయాణించే అన్ని నౌకలను లక్ష్యంగా చేసుకుంటామని వార్నింగ్ ఇచ్చింది. ఎవరైనా తమ మాటలను అతిక్రమిస్తే నౌకలను కాల్చేస్తామని చెప్పింది. హర్మూజ్‌ను దాటేందుకు ప్రయత్నించిన రెండు నౌకలపై దాడి చేసింది.మరోవైపు, అమెరికా దాడులకు ఇరాన్ ప్రతీకారం తీర్చుకుంది. కువైట్‌లోని అలీ అల్ సలేం, అహ్మద్ అల్ జాబెర్ స్థావరాలు, బహ్రెయిన్‌లోని షేక్ ఇసా ఎయిర్‌బేస్‌తో సహా అమెరికా సైనిక సంబంధిత 18 ముఖ్యమైన స్థావరాలను లక్ష్యంగా చేసుకుంది. అలాగే జోర్డాన్‌లోని అమెరికా ఎయిర్‌బేస్‌పై 12 బాలిస్టిక్ మిస్సైళ్లను ప్రయోగించగా, ఆ స్థావరం ధ్వంసమైంది. ఈ మేరకు ఐఆర్‌జీసీ వెల్లడించింది.తమపై దాడులతో ఇరాన్ విరుచుకుపడుతుండడంతో కువైట్ కీలక నిర్ణయం తీసుకుంది. ఇరాన్ దాడుల కారణంగా తమ గగనతలాన్ని మూసివేసినట్లు కువైట్ కువైట్ పౌర విమానయాన డైరెక్టరేట్ జనరల్ గురువారం ప్రకటించింది. విమానాలను ఇతర విమానాశ్రయాలకు మళ్లిస్తున్నట్లు తెలిపింది. ఇరాన్ దురాక్రమణలకు కువైట్ గురవుతున్నందున ఈ ప్రాంతంలోని పౌర విమానయాన రాకపోకలపై సంభవించే ప్రమాదాల దృష్ట్యా ఈ చర్య తీసుకున్నామని స్పష్టం చేసింది.

## పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో పాక్ నరమేధం

మొదటిపేజీ తరువాయి..

సైన్యం రంగ ప్రవేశంతో పరిస్థితి ఒక్కసారిగా ఉద్రిక్తంగా మారింది. ప్రజలపై సైన్యం విచ్చలవిడి కాల్పులకు తెగబడింది. మరోవైపు, మంగళవారం ఆందోళనలు చేస్తున్న ప్రజలపై పాక్ సైన్యం జరిపిన కాల్పుల్లో 30 మంది చనిపోయారు. మరో 200 మందికిపైగా గాయపడ్డారు. బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని గురువారం నిరసనకారులు డిమాండ్ చేయగా తుపాకులతో వారి గళాన్ని పాక్ సైన్యం అణిచివేసింది. సైన్యం కాల్పుల అనంతరం ఆ ప్రాంతంలోని రోడ్లు, పొలాలు రక్తసిక్తం కాగా బాధిత కుటుంబాలు తమ వారి కోసం రోదిస్తూ వెతుకుతున్న దృశ్యాలు అందరినీ కలచివేశాయి. రానున్న ప్రాంతీయ ఎన్నికల నేపథ్యంలో పాక్‌లో నిరసనలపై పాకిస్థాన్ ఉక్కుపాదం మోపడాన్ని, అమ్నెస్టీ ఇంటర్నేషనల్ తీవ్రంగా ఖండించింది. పాక్ అధికారులు మితిమీరిన బలప్రయోగానికి పాల్పడుతున్నారని, అసమ్మతి గళాలను అణచివేస్తూ ప్రజల ప్రాథమిక హక్కులను కాలరాస్తున్నారని ఆరోపించింది. పాక్‌లో ప్రజలపై దమనకాండను ఆపాలంటూ శ్రీనగర్‌లో ఉగ్రవాద బాధిత సంఘం సభ్యులు నిరసన తెలియజేశారు. సైన్యం కాల్పుల్లో చనిపోయినవారి కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఇదిలా ఉండగా, పాకిస్థాన్‌లోని బలూచిస్థాన్ ప్రావిన్స్‌లో వివిధ వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలు, అక్కడ నెలకొన్న అరాచక పరిస్థితులకు నిరసనగా గురువారం సంపూర్ణ బంద్ పాటించారు. బలూచిస్థాన్‌లోని అన్ని ప్రధాన నగరాలు, పట్టణాల్లో ప్రజా రవాణా స్తంభించింది. సంపూర్ణ బంద్, రవాణా స్తంభన కారణంగా ప్రావిన్స్ రాజధాని క్వెట్టాలోని మార్కెట్లు, రోడ్లు నిర్మానుష్యంగా కనిపించాయని వర్గాలు




వెల్లడించాయి. క్వెట్టా ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ, కోల్ మైన్స్ అసోసియేషన్, అంజుమన్-ఎ-తజ్రాన్, ఎల్‌పీజీ అసోసియేషన్, యంగ్ డాక్టర్స్ అసోసియేషన్ ట్రాన్స్‌పోర్ట్ అసోసియేషన్ల జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు బలూచిస్థాన్‌లోని అన్ని ప్రధాన నగరాలు, పట్టణాలు బంద్‌లో పాల్గొన్నాయి. “జాతీయ రహదారులపై సరకు రవాణా, ప్రజా రవాణా వాహనాలను అపహరించి తగులబెడుతున్నారు. వ్యాపారులు, దుకాణదారులకు బలవంతపు వసూళ్ల డిమాండ్లు వస్తున్నాయి. వైద్యులకు భద్రత లేదు. గని కార్మికులు అసురక్షిత పరిస్థితుల్లో పనిచేస్తున్నారు. జూన్ 5న క్వెట్టా సివిల్ ఆసుపత్రిలో యాసిడ్ దాడికి గురైన డాక్టర్ మహ్నూర్ నాసిర్‌కు సంఘీభావం తెలిపేందుకు కూడా మేం ఈ సమ్మెను పాటిస్తున్నాం. ఈ ఘటన ప్రావిన్స్‌లోని అరాచక పరిస్థితిని ఎత్తిచూపుతోంది. మొత్తంగా చూస్తే ఈ ప్రావిన్స్‌లో చట్టం అనేదే లేనట్లుగా ఉంది. అంతేకాదు, మేం మానసిక ఒత్తిడి, ఆర్థిక అనిశ్చితి, అనేక సమస్యలను ఎదుర్కొంటున్నాం. కానీ మా సమస్యలను వినడానికి ప్రభుత్వం ఎటువంటి నిర్దిష్ట చర్యలు తీసుకోలేదు” అని ఓ కమిటీ అధ్యక్షుడు తెలిపారు. మరోవైపు, జాతీయ రహదారులపై జరిగిన దోపిడీలు, హింస కారణంగా డజన్ల కొద్దీ సరకు రవాణా ట్రక్కులు, ప్రజా రవాణా బస్సులను కోల్పోయామని బలూచిస్థాన్ ట్రాన్స్‌పోర్టర్స్ అసోసియేషన్‌కు చెందిన హకీమ్ బలోచ్ తెలిపారు. తన కార్మికులు సురక్షితంగా లేరని ఆయన పేర్కొన్నారు.

## కోల్‌కతాలో భారీ అగ్నిప్రమాదం

మొదటిపేజీ తరువాయి..

వేగంగా వ్యాపించడంతో భవనంలో ఉంచిన వేలాది ఈవీఎంలు కాలిపోయాయి. ఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది దాదాపు 24 గంటలపాటు శ్రమించి మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ఈవీఎంలను ఉంచిన ప్రాంతంలోనే మంటలు తీవ్రంగా వ్యాపించడం పలు అనుమానాలకు తావిస్తోంది. అగ్నిప్రమాదంలో దాదాపు 4 వేల ఈవీఎంలు కాలిపోయాయి ఈ ఈవీఎంలను ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల సమయంలో పది నియోజకవర్గాల్లో ఉపయోగించారు. ఇది సాధారణ అగ్ని ప్రమాదంలా కనిపించడం లేదు. ఏదైనా కుట్ర జరిగిందా అనే అంశాన్ని దర్యాప్తు చేస్తున్నాం. ఫోరెన్సిక్ నివేదిక అనంతరం పూర్తి స్పష్టత వస్తుంది' అని బెంగాల్ మంత్రి కౌశిక్ చౌధురీ తెలిపారు.



## హకీంపేట్ భూముల ఈ-వేలం వాయిదా

**హైదరాబాద్ జూన్ 11(సాక్ష్యం):** ఇందుమూలముగా తెలియజేయదేమనగా హకీంపేట్‌లోని విలువైన భూముల విక్రయానికి సంబంధించి నిర్వహించనున్న ఈ-వేలం షెడ్యూల్ సవరింపబడింది. పరిపాలనా కారణాల దృష్ట్యా ముందుగా ప్రకటించిన ప్రీ-బిడ్ సమావేశం, ఈ-వేలం తేదీలు మార్చడం జరిగింది. హకీంపేట్ గ్రామం, షేక్‌పేట్ మండల పరిధిలోని సర్వే నంబర్ 102/1, టి.ఎస్. నంబర్లు 1/పీ, 3/పీ పరిధిలో ఉన్న బంజారాహిల్స్ సమీప భూభాగాన్ని విక్రయించేందుకు ఈ-వేలం నోటిఫికేషన్ జారీ చేయబడింది. ఈ భూమి విస్తీర్ణం 8 ఎకరాలు 24 గుంటలుగా ఉంది. ముందుగా ప్రీ-బిడ్ సమావేశాన్ని జూన్ 12, 2026న, ఈ-వేలాన్ని జూన్ 19, 2026న నిర్వహించాలని నిర్ణయించబడింది. అయితే పరిపాలనా కారణాల వల్ల ఈ కార్యక్రమాల తేదీలు మార్చడం జరిగింది. సవరించిన షెడ్యూల్ ప్రకారం ప్రీ-బిడ్ సమావేశం జూన్ 19, 2026న మరియు ఈ-వేలాన్ని జూలై 2, 2026న నిర్వహించబడతాయి. ఈ వేలంలో పాల్గొనదలచిన పెట్టుబడిదారులు, ప్రతినిధులు, ఇతర భాగస్వాములు కొత్త తేదీలను గమనించి తగిన ఏర్పాట్లు చేసుకోవాలని కోరడమైనది.

## వీధికుక్కల స్వైరవిహారం.. దూడను పీక్కుతిన్న కుక్కలు

- సుప్రీంకోర్టు మార్గదర్శకాలు అమలు కావట్లేదని గ్రామస్తుల ఆవేదన
- పాలకవర్గం నిర్లక్ష్యంతో భయానక పరిస్థితులు నెలకొన్నాయని ఆరోపణ





**పాలకుర్తి జూన్ 10 ( సాక్ష్యం):** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో వీధికుక్కల స్వైరవిహారం రోజు రోజుకూ పెరుగుతూ ప్రజలను భయాందోళనలకు గురిచేస్తోంది. గ్రామ పంచాయతీ అధికారులు, పాలకవర్గం నిర్లక్ష్యం కారణంగా వీధికుక్కల సంఖ్య అదుపు తప్పి తరచూ పశువులు, ప్రజలపై దాడులకు పాల్పడుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాజాగా మండల కేంద్రానికి చెందిన ఎడవెల్లి (గంపల) కుమార్కు చెందిన సుమారు ఏడాది వయస్సు గల గేద దూడపై వీధికుక్కల గుంపు దాడి చేసి తీవ్రంగా గాయపరిచింది. దాడి తీవ్రతకు తట్టుకోలేక ఆ దూడ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కుక్కల దాడిలో దూడ శరీరంలోని భాగాలను పీక్కుతినడంతో ఘటన స్థానికంగా కలకలం రేపింది. గ్రామస్తుల కథనం ప్రకారం, రాత్రి వేళల్లో వీధికుక్కల గుంపులు కాలనీలు, ప్రధాన రహదారులపై స్వేచ్ఛగా సంచరిస్తూ పశువులు, చిన్నారులు, వృద్ధులపై దాడి చేసే పరిస్థితులు ఏర్పడు తున్నాయి. ఇప్పటికే పలువురు కుక్కల దాడులకు గురైనప్పటికీ గ్రామ పంచాయతీ అధికారులు శాశ్వత చర్యలు తీసుకోవడం లో విఫలమయ్యారని ఆరోపిస్తున్నారు. వీధికుక్కల నియంత్రణ, వాటి నిర్వహణపై సుప్రీంకోర్టు మార్గదర్శకాలు ఉన్నప్పటికీ పాలకుర్తిలో వాటి అమలు కనిపించడం లేదని గ్రామస్తులు విమర్శిస్తున్నారు. కుక్కల సంఖ్య నియంత్రణ, స్టెరిలైజేషన్, వ్యాక్సినేషన్ కార్యక్రమాలను వెంటనే చేపట్టాలని, ప్రజల ప్రాణాలు, పశువుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ ఘటనపై జిల్లా అధికారులు స్పందించి వీధికుక్కల బెడద నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, బాధిత రైతుకు తగిన నష్టపరిహారం అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు. ప్రస్తుతం ఈ ఘటన పాలకుర్తి మండలంలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

## జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో విధులు నిర్వహణ

- వేరే ప్రాంతాలకు బదిలీపై వెళ్లిన అధికారులు
- ధన్యవాదాలు తెలిపిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**(సాక్ష్యం) జయశంకర్ - భూపాలపల్లి, జూన్ 11 :** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో విధులు నిర్వహించి వేరే ప్రాంతాలకు బదిలీపై వెళ్లిన అధికారులకు ధన్యవాదాలు తెలిపిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ బదిలీపై జగిత్యాల జిల్లాకు వెళ్లిన జిల్లా రవాణ శాఖ అధికారి మహమ్మద్ సంధాని, క్వాలిటీ కంట్రోల్ ఈఈగా వెళ్లిన భూపాలపల్లి డివిజన్ ఈఈ బసవ ప్రసాద్, పరకాల ఉద్యాన అధికారిగా నియమితులైన జిల్లా ఉద్యాన అధికారి సునీల్ కుమార్ గురువారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మను కలిసి మొక్కను అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ జిల్లాలో విధులు నిర్వహించిన కాలంలో అధికారులు అందించిన సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా తమ తమ బాధ్యతల్లో ఉత్తమ సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అధికారులు కలెక్టర్‌కు ధన్యవాదాలు తెలిపారు.

## సమన్వయంతో అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేయాలి

- జిల్లా పంచాయతీ అధికారి కటకం కల్పన



**రాయపర్తి, జూన్11(సాక్ష్యం):** గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్రణాళికలు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో సిద్ధం చేయాలని జిల్లా పంచాయతీ అధికారి కటకం కల్పన అన్నారు. రాయపర్తి మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికల జీపిడీపి తయారీ పై వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో ఒక రోజు ప్రత్యేక సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాయపర్తి ఎంపీడీవో కూచన ప్రకాశ్అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా జిల్లా పంచాయతీ అధికారి కటకం కల్పన, ప్రోగ్రామ్ మేనేజర్ జానకీరామ్ లు ముఖ్య అతిథులుగా హాజరై ప్రశాంగింగించారు. ఈ సందర్భంగా జిల్లా పంచాయతీ అధికారి కటకం కల్పన మాట్లాడుతూ గ్రామాల సమగ్ర ప్రగతిని దృష్టిలో ఉంచుకుని, పూర్తి నాణ్యతా ప్రమాణాలతో అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో ప్రణాళికలను సిద్ధం చేయాలని ఆదేశించారు. వివిధ శాఖల నిధులు, పథకాలను అనుసంధానం చేసుకోవడం ద్వారా గ్రామాభివృద్ధి వేగవంతం అవుతుందని ఆమె పేర్కొన్నారు. ప్రోగ్రామ్ మేనేజర్ జానకీరామ్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలను కేవలం ఏకపక్షంగా కాకుండా, గ్రామాల్లోని ప్రతి ఒక్క పౌరుడిని, ముఖ్యంగా మహిళలు, వెనుకబడిన వర్గాల ప్రజలను భాగస్వామ్యం చేస్తూ ప్రజాస్వామ్యయుతంగా తయారు చేయాలని కోరారు. అనంతరం మండల పరిషత్ అభివృద్ధి అధికారి కూచన ప్రకాశ్ మాట్లాడుతూ ఒక పక్కా ప్రణాళికే ఆ గ్రామ అభివృద్ధికి తొలిమెట్టు అని స్పష్టం చేశారు. ఇందుకోసం పంచాయతీ కార్యదర్శులు, లైన్ డిపార్ట్‌మెంట్‌ల అధికారులు క్షేత్రస్థాయిలో అందరినీ సమన్వయం చేసుకుంటూ, గ్రామానికి అవసరమైన మౌలిక వసతులు, ఉపాధి, పారిశుధ్యం తదితర అంశాలతో కూడిన నివేదికను రూపొందించాలని సూచించారు. ఈ సమన్వయ సమావేశంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, వివిధ లైన్ డిపార్ట్‌మెంట్‌ల మండల స్థాయి అధికారులు, కొత్తూరు, మైలారం గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ నుండి ఆశిష్, సీనియర్ నాలెడ్జ్ మేనేజర్, అనిల్ కుమార్ రీసెర్చ్ అనలిస్ట్, శేఖర్ కన్సల్టెంట్, తదితరులు పాల్గొన్నారు.

## 16న వ్యవసాయ కార్మిక సంఘం
## మూడవ జిల్లా మహాసభను జయప్రదం చేయండి

- విబిజి రాంజీ పథకాన్ని ఉపసంహరించుకోవాలి
- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సోమసత్యం





**పాలకుర్తి, జూన్ 11(సాక్ష్యం):** తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మూడవ జిల్లా మహాసభ ఈ నెల 16న లింగాల గణపురం మండల కేంద్రంలో నిర్వహిస్తున్న ఈ మహాసభను వ్యవసాయ కూలీలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సోమసత్యంకోరారు. గురువారం పాలకుర్తి మండలం లోని బొమ్మర గ్రామంలో ఉపాధి హామీ పనులు జరుగుతున్న ప్రాంతాన్ని సందర్శించి పలు సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాలకుర్తి మండల కేంద్రంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అధ్యక్షులు కాకర్ల బాబు అధ్యక్షత వహించగా. మహాసభల కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సోమ సత్యం పాల్గొని మాట్లాడుతూ అట్టడుగు వర్గాల ప్రజల కోసం వారి హక్కుల కోసం 1934 సంవత్సరంలో కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య గారు సంఘాన్ని స్థాపించారని, ఈ సంఘం నేడు దేశవ్యాప్తంగా లక్షోపాల క్షలు గా శాఖలు కలిగి పేద ప్రజల హక్కుల కోసం సమరశీల ఉద్యమాలు నిర్వహిస్తూ అనేక విజయాలు సాధించిందని, దేశవ్యాప్తంగా భూసంస్కరణల చట్టం, పౌర హక్కులు, కనీస వేతన చట్టం, అటవీ హక్కుల చట్టం, ఉపాధి హామీ చట్టం లాంటి అనేక చట్టాలు సాధించడంలో వ్యవసాయ కార్మిక సంఘం కీలక భూమిక పోషించిందన్నారు, రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీలలో వ్యవసాయ కార్మికులకు ఇందిరమ్మ భరోసా కింద 12000 రూపాయలు, అలాగే ప్రతి మహిళకు 2500 రూపాయలు, ఇందిరమ్మ గృహాలు పెన్షన్ పెంపు లాంటి పథకాలు అమలుకు నోచుకోలేదని, దేశవ్యాప్తంగా వామపక్షాల ఒత్తిడితో సాధించుకున్న మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్రంలో మోడీ సర్కార్ తన మంద బలంతో రద్దుచేసి విబిజి రాంజీ పథకాన్ని తెచ్చి వ్యవసాయ కార్మికులకు తీవ్ర నష్టం చేసింది, ఫలితంగా గ్రామీణ పేదలకు చేతినిండా పని లేక వలసల బాట పట్టవలసి వస్తుందన్నారు, వ్యవసాయ కార్మిక సంఘం కూలి, భూమి, ఉపాధి హామీ చట్టం అమలు కోసం సామాజిక సమస్యల పోరాటాలు నిర్వహించి వ్యవసాయ కార్మికుల పక్షాన నిరంతరం పోరాడి వారి హక్కుల కోసం నిలబడుతుందని ఈ నేపథ్యంలో రానున్న కాలంలో వ్యవసాయ కార్మిక మరియు గ్రామీణ పేదల సమస్యల పైన అనేక ఉద్యమాలు నిర్వహించేందుకు మహాసభలో చర్చించి భవిష్యత్తు కార్యచరణ రూపొందిస్తామని వారు తెలిపారు, ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చిట్యాల సోమన్న, మాసంపల్లి నాగయ్య, కాకర్ల పద్మ, కొడగాని మల్లేష్, చెరుపెల్లి కొమురయ్య, కడారి పెద్ద యాకయ్య, ఏనుగ తల నాగమ్మ, ఏ కమలమ్మ, ఒగ్గుల లక్ష్మణ్, దండ బోయిన కొమురయ్య, గాదరి రాములు, లక్కు మల్లయ్య, శాస్త్రవేణి సోమయ్య, పేరపు యాదగిరి, అలాకుంట్ల సోమయ్య, దేవసాని వినోద, దొడ్డ లక్ష్మి, ఉపేంద్ర,తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావుకు చేనేత కార్మికులకు న్యాయం చేయాలని
## వినతి పత్రాన్నిసమర్పించిన వరంగల్ మాజీ మేయర్ గుండు సుధారాణి



**హనుమకొండ, జూన్ 11 (సాక్ష్యం)** చేనేత కార్మికుల ఉపాధి కొరకు జీవో నెం.1 నీ పునరుద్ధరించి, టెండర్ విధానాన్ని రద్దుచేసి, చేనేత సహకార సంఘాల ద్వారా చేనేత ఉత్పత్తులను కొనుగోలు చేయడం గురించి రాష్ట్ర చేనేత, జౌళి శాఖ, వ్యవసాయ, మార్కెటింగ్, మరియు సహకార శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ను కలిసి గుండు సుధారాణి కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. చేనేత పరిశ్రమపై తెలంగాణ రాష్ట్రంలోని లక్షలాదిమంది చేనేత కార్మికులు ముఖ్యంగా ఉమ్మడి వరంగల్, కరీంనగర్ జిల్లాల లోని వేలాదిమంది కార్మికులు వారి కుటుంబాల వారు ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం చేనేత ఉత్పత్తులపై టెండర్ విధానాన్ని అమలు చేయడం ద్వారా, ప్రభుత్వం టెస్కో ద్వారా చేనేత సహకార సంఘాల నుండి చేనేత ఉత్పత్తులను నేరుగా కొనుగోలు చేయకపోవడం వలన చేనేత ఉత్పత్తుల నిల్వలు పేరుకుపోయి "చేనేత కార్మికులకు ఉపాధి" లేక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా ఉమ్మడి వరంగల్ జిల్లా బెడ్ షీట్లు మరియు జంపఖాణా లకు చాలా ప్రసిద్ధి. సుమారు 10 వేల మంది చేనేత కార్మికులు మగ్గాల మీద బెడ్ షీట్లు, జంపఖానా లను నేస్తూ ఉపాధి పొందుతూ జీవనం సాగిస్తున్నారు. ఇంతకుముందు గత రెండు నెలల క్రితం వరకు రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 1 ప్రకారం టెస్కో ద్వారా చేనేత సహకార సంఘాల నుండి నేరుగా బెడ్ షీట్లు, జంపఖానాలను కొనుగోలు చేసి ప్రభుత్వ హాస్టల్లకు పంపిణీ చేసేవారు. ప్రస్తుతం జీవో నెంబర్ 1 ని రద్దు చేసి, టెండర్ విధానాన్ని ప్రవేశపెట్టడం వలన చేనేత ఉత్పత్తులను పంపిణీ చేసే అవకాశం చేనేత సహకార సంఘాలకు లేకుండా పోతున్నది. దీనివలన చేనేత సహకార సంఘాలలో చేనేత కార్మికులు నేసిన చేనేత ఉత్పత్తులైన బెడ్ షీట్లు జంపఖాణాల నిలువలు బాగా పేరుకుపోయినాయి. గత రెండు నెలలుగా ఈ నిలువలు బాగా పేరుకుపోవడం వలన తేదీ: 01-06-2026 రోజు నుండి వరంగల్ లో మగ్గాలను బంద్ చేయడం జరిగినది. తద్వారా దీనిపై ఆధారపడిన ఉమ్మడి వరంగల్ జిల్లాలోని సుమారు 10 వేల మంది చేనేత కార్మికులు మరియు వారి కుటుంబ సభ్యులకు ఉపాధి లేక తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. కావున చేనేత రంగంపై ఆధారపడిన రాష్ట్రంలోని చేనేత కార్మికులు ముఖ్యంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలోని చేనేత కార్మికుల ఉపాధి, సంక్షేమం కొరకు చేనేత ఉత్పత్తులపై ప్రస్తుతం ప్రవేశపెట్టిన "టెండర్ విధానాన్ని రద్దు చేసి," ఇంతకుముందు ఉన్న "జీవో నెంబర్ 1 ని యధావిధిగా పునరుద్ధరించి," టెస్కో ద్వారా ప్రభుత్వం నేరుగా చేనేత సహకార సంఘాల నుండి చేనేత ఉత్పత్తులను కొనుగోలు చేసి ప్రభుత్వ హాస్టళ్లకు పంపిణీ చేసి మళ్లీ చేనేత కార్మికులకు పని కల్పించే విధంగా చర్యలు తీసుకొని న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## విధి నిర్వహణలో ఆలసత్వం వహిస్తే చర్యలు తప్పదు

- వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్






**హనుమకొండ, జూన్ 11 (సాక్ష్యం)** నిర్వహించాల్సిన విధులను నిర్వహించకుండా అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులను ఆదేశించారు. నెలవారి నేర సమీక్షా సమావేశాన్ని గురువారం హనుమకొండ కిట్స్ కళాశాల సమావేశ ప్రాంగణంలో నిర్వహించారు. ఈ సమావేశంలో తొలిసారిగా గతంలో ఎన్నడు లేని విధంగా సిసిటిఎన్ఎస్ అప్లికేషన్ 2.0 ద్వారా పోలీస్ కమిషనర్ పరిధిలోని పెండింగ్ కేసులు, నిందితుల అరెస్టులు కేసుల దర్యాప్తు, నేర నియంత్రణ కోసం సంబంధిత పోలీస్ అధికారులు తీసుకుంటున్న చర్యలపై పోలీస్ కమీషనర్ ఆన్‌లైన్ పద్దతిలో సంబంధిత స్టేషన్ అధికారులను అడిగి తెలుకోవడంతో పాటు, పెండింగ్ కేసుల, కేసుల పురోగతికై తీసుకోవాల్సిన చర్యలపై పోలీస్ కమిషనర్ అధికారులు సూచనలు, సలహాలను అందజేసారు. అనంతరం అధికారులను ఉద్దేశిస్తూ పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లను స్టేషన్ అధికారులు వ్యక్తిగతంగా వెళ్ళి తనిఖీ చేయాలని, ఎట్టి పరిస్థితుల్లో విద్యా సంస్థల 100 మీటర్ల పరిధిలో ఎలాంటి పోగాకు ఉత్పత్తుల విక్రయాలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని, రానున్న విద్యా సంవత్సరాన్ని పురస్కరించుకోని విద్యార్థుల భద్రతను దృష్టిలో పెట్టుకొని విద్యార్థులను పాఠశాలలకు తరలించే స్కూల్ బస్‌ల స్థితిగతులపై స్థానిక పోలీస్ అధికారులు వ్యక్తిగతం వెళ్ళి బస్సులను తనిఖీ చేయాలని. ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన వరుస సంఘటనలను దృష్టిలో వుంచుకోని నగరంలో నేపాల్ దేశానికి చెందిన పౌరులు ఎక్కడ పనిచేస్తున్నారు, ఎక్కడ నివస్తున్నారు, ముఖ్యంగా ఇండ్లల్లో పనిచేసే వారి వివరాలను సేకరించాలని రాబోవు లోక్ ఆదాలత్ ద్వారా పెద్ద సంఖ్యలో కేసులు పరిష్కారం అయ్యే విధంగా అధికారులు కృషి చేయాలని, పెండింగ్ కేసులను పరిష్కరించడంతో పాటు, పెండింగ్ డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను త్వరగా పరిష్కారించాలని పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో డిసిపిలు అంకిత్ కుమార్, రాజమహేంద్ర నాయక్, దార కవిత, అదనపు డిసిపిలు రవి,బాలస్వామి, ప్రభాకర్ రావు, సురేష్‌కుమార్‌తో పాటు ఏసిపిలు, ఇన్స్‌స్పెక్టర్లు, సబ్ ఇన్స్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నాయకుల అవాస్తవ ప్రచారాలను మానుకోవాలి

- అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్దమేనా
- కాంగ్రెస్ నేత ఈగ దామోదర్ సవాల్

**వర్ధన్నపేట, జూన్ 11(సాక్ష్యం):** బీఆర్ఎస్ నాయకులు అవాస్తవ ప్రచారాలను వెంటనే మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఈగ దామోదర్ డిమాండ్ చేశారు. ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు మంచిది కాదని, వాస్తవాలతోనే రాజకీయం చేయాలని హితవు పలికారు. గురువారం వర్ధన్నపేట లో ఆయన మాట్లాడుతూ గత పది ఏళ్లలో బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి ఎంతో రెండున్నర ఏళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్దే ఎక్కువ అని ఈ విషయంపై చర్చకు తాము సిద్ధమని మీరు సిద్దమేనా అని బీఆర్ఎస్ నాయకులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈగ దామోదర్ సవాల్ విసిరారు. వర్ధన్నపేట పట్టణంలో 12 డివిజన్లో నీటి సమస్య కానీ చెత్త బండి రాకపోవడం గాని సైడు మురికి కాల్వలను శుభ్రపరచక పోవడం గాని సమస్యలు లేవు కానీ బిఆర్ఎస్ నాయకులు అబద్ధ ప్రచారం చేస్తున్నారని, పైగా కాంగ్రెస్ పార్టీ నాయకులే సమస్యలపై మున్సిపాలిటీలో చెప్తున్నారని అబద్ధ ప్రచారం చేస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ నాయకులు రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని పక్కదారి పట్టించేందుకు అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని, ప్రజలు ఇప్పుడు చాలా చైతన్యవంతంగా ఉన్నారు. ఎవరు ఏం చేస్తున్నారో, ఎవరు ఏం మాట్లాడుతున్నారో అంతా గమనిస్తున్నారని అన్నారు. రాజకీయం అంటే ఒకరిపై ఒకరు బురద చల్లుకోవడం కాదు. చేసిన పనులు చెప్పుకోవాలి, చేయబోయే పనులు చెప్పాలి. అబద్ధాలతో, దుష్ప్రచారాలతో ప్రజలను మోసం చేయడం మానుకోవాలి. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా అమలు చేస్తోంది. కాంగ్రెస్ పార్టీకి చెందిన కౌన్సిలర్లు ప్రజలకు ఎలాంటి సమస్య లేకుండా ఎండలో సైతం పాటు పడుతూ ప్రజలకు ఎలాంటి సమస్యలు రాకుండా చూసుకుంటున్నార న్నారు. ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు పార్టీల కతీతంగా పారదర్శకంగా అర్హులైన వారికి సంక్షేమ పథకాలు చేరవేస్తూ ప్రజలు ఎలాంటి సమస్యలు రాకుండా తన బాధ్యతగా శ్రద్ధ తీసుకుంటూ ముందుకు సాగుతున్నారన్నారు. గతంలో ఏ నాయకుడు కూడా చేయని పనులు ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు ప్రజల అభివృద్ధి పట్ల చర్యలు తీసుకుంటున్నారన్నారు. గత పది సంవత్సరాలలో ఒక్క ఇల్లు ఒక్క రేషన్ కార్డు ఇవ్వని వారు కూడా ఈరోజు ప్రజల అభివృద్ధి గురించి మాట్లాడుతున్నారు. అబద్ధ ప్రచారాలు మానుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం చేసే ప్రతి పనిని ప్రజలు గమనిస్తున్నారని మీరు అబద్ధ ప్రచారం చేసినంత మాత్రాన ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరుఅన్నారు. ఇందిరమ్మ ఇండ్లను ఒక్క రూపాయి లంచం తీసుకోకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుందన్నారు. ఇండ్లు ఇచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే ఇది ప్రజలు గమనించాలని కోరారు. వర్ధన్నపేట మున్సిపాలిటీ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి పార్టీల కతీతంగా 12 డివిజన్లోని ప్రజల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ ప్రజా సమస్యలకు ప్రాధాన్యత ఇచ్చి ప్రజా సమస్యల పరిష్కారం కోసం పాటుపడుతున్నారని వివరించారు.



# ఘనంగా కోదాడ కాంగ్రెస్ నాయకులు రావెళ్ల కృష్ణారావు జన్మదిన వేడుకలు

## – శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ చైర్మన్ ఎర్నేని కుసుమ వెంకట్ రత్నం బాబు

**కోదాడ, జూన్ 11( సాక్ష్యం):** కోదాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకుడు రావెళ్ల కృష్ణారావు జన్మదిన వేడుకలు గురువారం కోదాడ మున్సిపల్ చైర్మన్ ఎర్నేని కుసుమ వెంకట్ రత్నం బాబు నివాసంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కృష్ణారావు మిత్ర మండలి సభ్యులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఎర్నేని కుసుమ వెంకట్ రత్నం బాబు, మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబులు రావెళ్ల కృష్ణారావుతో కేక్ కట్ చేయించి పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు. ప్రజలతో సన్నిహిత సంబంధాలు కలిగి, సామాజిక సేవా కార్యక్రమాలలో చురుకైన పాత్ర పోషిస్తూ, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాల ప్రచారం, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలులో కృషి చేస్తున్న నాయకుడిగా కృష్ణారావు ప్రత్యేక గుర్తింపు పొందారని కొనియాడారు. గోపిరెడ్డి నగర్ ప్రాంతంలో వినాయక చవితి ఉత్సవాలు, బతుకమ్మ సంబరాలు, సంక్రాంతి పర్వదినం సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలు, యువతకు క్రీడా కార్యక్రమాలు, వివిధ సామాజిక సేవా కార్యక్రమాల



నిర్వహణ ద్వారా ప్రజల మన్ననలు పొందిన నాయకుడిగా రావెళ్ల కృష్ణారావు ఎదిగారని పలువురు వక్తలు పేర్కొన్నారు. సేవా దృక్పథం, సామాజిక బాధ్యత, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేసే నాయకత్వ లక్షణాలు ఆయనను ప్రజలకు మరింత చేరువ చేశాయని అభిప్రాయపడ్డారు. భగవంతుని అనుగ్రహంతో ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు కలిగి మరెన్నో జన్మదిన వేడుకలను సంతోషంగా జరుపుకోవడంతో పాటు రాజకీయ, సామాజిక రంగాలలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం మిత్రులు, అభిమానులు శాలువాలతో ఘనంగా సత్కరించి,



పుష్పగుచ్ఛాలు అందజేసి, కేక్ తినిపిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రావెళ్ల కృష్ణారావు మాట్లాడుతూ తన జన్మదినాన్ని పురస్కరించుకుని శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. తనపై చూపుతున్న ప్రేమ, ఆదరణ, అభిమానాన్ని జీవితాంతం గుర్తుంచుకుంటానని పేర్కొన్నారు. ప్రజల ఆశీస్సులు, మిత్రుల సహకారం, పార్టీ నాయకత్వ ప్రోత్సాహంతో మరింత సేవాభావంతో ముందుకు సాగుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఖాజా, పాశం శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు అత్తూరి ప్రసాద్ ( లైటింగ్), మైలార్శెట్టి భాస్కర్, మట్టపల్లి సాలయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మిత్రులు, అభిమానులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రి భువనగిరి జిల్లా టీపీసీసీ ఆధ్వర్యంలో బిఎల్ఏలకు ప్రత్యేక శిక్షణ

## – పాల్గొన్న బీర్ల అయిలయ్య, చామల కిరణ్ కుమార్, సచిన్ సావంత్

**యాదగిరిగుట్ట సాక్ష్యం న్యూస్...** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) ఆధ్వర్యంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సార్) కార్యక్రమంపై బూత్ లెవల్ ఏజెంట్లు ( బి ఎల్ ఏ లు) కోసం ప్రత్యేక శిక్షణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఓటర్ల జాబితాలో అర్హులైన ప్రతి ఒక్కరి పేర్లు నమోదు కావడం, అనర్హుల పేర్ల తొలగింపు, వివరాల సవరణ వంటి అంశాలపై బి ఎల్ ఏ లకు సమగ్ర అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి మరియు తెలంగాణ ఇన్‌చార్జి సచిన్ సావంత్, మహిళా కార్పొరేషన్ చైర్‌పర్సన్ బండ్రు శోభారాణి హాజరయ్యారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ, ఓటర్ల జాబితా ప్రజాస్వామ్యానికి మూలస్తంభమని పేర్కొన్నారు. ప్రతి అర్హుడైన ఓటరు పేరు జాబితాలో ఉండేలా బి ఎల్ ఏ లు క్షేత్రస్థాయిలో చురుకుగా పనిచేయాలని సూచించారు. ఇంటింటికీ వెళ్లి కొత్త ఓటర్ల



నమోదు, చిరునామా మార్పులు, పేరు లేదా ఇతర వివరాల్లో ఉన్న తప్పులను సరిచేయించే ప్రక్రియలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. అలాగే ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలను కచ్చితంగా పాటిస్తూ ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను విజయవంతం చేయాలని తెలిపారు. పార్టీ శ్రేణులు, బి ఎ ల్ ఏ లు సమన్వయంతో పనిచేసి ప్రజలకు అవగాహన కల్పించాలని, ఓటు హక్కు వినియోగంపై ప్రతి



కుటుంబానికి సమాచారం చేరవేయాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు జిల్లా, మండల స్థాయి నాయకులు, ప్రజాప్రతినిధులు, బిఎల్ఏలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శిక్షణ అనంతరం ఓటర్ల జాబితా సవరణకు సంబంధించిన సందేహాలను నాయకులు నివృత్తి చేసి, కార్యాచరణపై మార్గనిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్పర్సన్ వాణి భరత్ గౌడ్, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య రెడ్డి, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

# సంస్థ మనుగడకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

## – రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించాలి – సింగరేణి జీఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి
## – కేటీకే ఓసీ 3 ప్రాజెక్టులో నూతన 12 టన్నుల క్రేన్ ప్రారంభం



**(సాక్ష్యం) జయశంకర్ భూపాలపల్లి, జూన్ 11 :** సింగరేణి సంస్థ మనుగడకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించాలని సింగరేణి జీఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి అన్నారు. సింగరేణి భూపాలపల్లి ప్రాంతంలోని కేటీకే ఓసీ 3 ప్రాజెక్టులో నూతనంగా ఏర్పాటు చేసిన 12 టన్నుల సామర్థ్యంతో కూడిన క్రేన్‌ను సింగరేణి జీఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి గురువారం ప్రారంభించారు. గనులకార్యకలాపాలను మరింత బలోపేతం చేయడంతో పాటు ఉత్పత్తి, ఉత్పాదకతను పెంపొందించే లక్ష్యంతో ఈ క్రేన్‌ను వినియోగంలోకి తీసుకువచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ, భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ ఉత్పత్తి లక్ష్యాలను సాధించాల్సిన అవసరం ఉందని సూచించారు. ప్రాజెక్ట్ నిర్దేశిత లక్ష్యాలను విజయవంతంగా చేరుకోవడానికి అవసరమైన సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రాంత ఇంజనీర్ బాధ్యతలలో ఉన్న వి. రాజారావు, ప్రాజెక్ట్ అధికారి బిక్షమయ్య, ప్రాజెక్ట్ నిర్వహణాధికారి రాంబాబు, కార్యకలాపాల నిర్వహణాధికారి సంపత్, ప్రాజెక్ట్ ఇంజనీర్ బి. శ్రీనివాస్ కుమార్ తదితర అధికారులు పాల్గొన్నారు. అలాగే గుర్తింపు పొందిన కార్మిక సంఘాల ప్రతినిధులు, గని ప్రతినిధులు, ఉద్యోగులు హాజరయ్యారు.

# సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

**(సాక్ష్యం) జయశంకర్ – భూపాలపల్లి, జూన్ 11 :** తనపై సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని భూపాలపల్లి 26వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ దుర్గం రాధ సానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు.



ఈనెల 10న పట్టణంలోని కృష్ణ కాలనీ క్వార్టర్స్ లో భూపాలపల్లి మున్సిపాలిటీ పాలకవర్గం ఆధ్వర్యంలో 7, 26 వార్డులకు సంబంధించిన ప్రజా పాలన ప్రగతిపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ క్రమంలో కొంతమంది టిఆర్ఎస్ కు చెందిన మహిళలు సభకు హాజరై తమపై దుష్ప్రచారం చేయటంతో పాటు సమావేశానికి సంబంధించిన వీడియోలను సోషల్ మీడియాలో ప్రచారం చేయడం జరిగిందన్నారు. సోషల్ మీడియాలో ప్రచారం చేసిన వీడియోలు తప్పుగా ఉన్నాయని తనపై తప్పుడు ప్రచారం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు కౌన్సిలర్ దుర్గం రాద కోరారు.

# బైక్ అదుపు తప్పి చెయిన్ మెన్ మృతి

## – తహసీల్దార్ కార్యాలయంలో విషాదం

**వర్ధన్నపేట, జూన్ 11(సాక్ష్యం):** తహసీల్దార్ కార్యాలయం లో విధులు నిర్వయిస్తున్న సమయం లో మధ్యాహ్నం భోజనం తేవటానికి సెంటర్ వస్తున్నా క్రమంలో వాహనం అదుపు తప్పి డీ వైడర్ ను ఢీకొని మృతి చెందిన ఓ చెయిన్ మెన్ సంఘటన గురువారం వర్దన్నపేటలో జరిగింది. వర్దన్నపేట ఎస్సై సాయిబాబా తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. వర్ధన్నపేట పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద ద్విచక్ర వాహనంపై వెళ్తున్న బుంగ వెంకటనర్సు (46) వాహనం నియంత్రణ కోల్పోయి ఫుట్ పాత్ గోడను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలపాలు అయినా వెంకటనర్సును స్థానికులు చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. కాని అప్పటికే వెంకటనర్సు మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతుడు వర్ధన్నపేట మండలం దివిటిపల్లి గ్రామానికి చెందినవాడు, మృతుడు వెంకటనర్సు వర్ధన్నపేట తహసీల్దార్ కార్యాలయంలో చెయిన్ మెన్ గా విధులు నిర్వహిస్తున్నాట్లు తెలిపారు. మృతుడికి భార్య రజిత ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సాయిబాబా తెలిపారు.

**తహసీల్దార్ కార్యాలయంలో విషాదఛాయలు**



తమతో కొద్దిసేపటి క్రితం విధులు నిర్వహించిన వ్యక్తి మృతి చెందడంతో తహసీల్దార్ కార్యా లయంలో విషాదఛాయలు అలుముకున్నాయి. సమాచారం అందుకున్న వర్దన్న పేట తహసీల్దార్ విజయసాగర్ ఆసుపత్రి కి చేరుకొని ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**యాదగిరిగుట్ట సాక్ష్యం న్యూస్..** ఆలేరు నియోజకవర్గం పరిధిలోని ఎనిమిది మండలాలకు చెందిన కళ్యాణ లక్ష్మి పథకం లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేసిన లితెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య తన కార్యాలయం వద్ద లబ్ధిదారులకు స్వయంగా చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని అమలు చేస్తున్న పథకాలలో కళ్యాణ లక్ష్మి ఒక ముఖ్యమైన పథకమని తెలిపారు. ఈ పథకం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు కుమార్తెల వివాహ సమయంలో ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తూ భరోసా కల్పిస్తున్నదని చెప్పారు. అలాగే ఆలేరు నియోజకవర్గంలో అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలు సమన్వయంతో కొనసాగుతున్నాయని, ప్రతి అర్హుడికి ప్రభుత్వ పథకాలు చేరేలా చర్యలు తీసుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమం ఆనందోత్సవాల మధ్య విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, మహిళా లబ్ధిదారులు, వీరి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# కోదాడ ప్రాంత విద్యార్థులకు ఎన్ఆర్ఎస్ విద్యాసంస్థలు అందిస్తున్న సేవలు అభినందనీయం

## – మున్సిపల్ చైర్ పర్సన్ యెర్నేని కుసుమ – కోదాడలో ఎన్ఆర్ఎస్ స్కూల్ ప్రారంభం

**కోదాడ జూన్ 11, (సాక్ష్యం)** కోదాడ పట్టణంతో పాటు పరిసర ప్రాంత విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు ఎన్ ఆర్ ఎస్ విద్యాసంస్థలు చేస్తున్న కృషి అభినందనీయమని మున్సిపల్ చైర్ పర్సన్ యెర్నేని కుసుమ బాబు అన్నారు. పట్టణంలోని విద్యానగర్ లో ఎన్ ఆర్ ఎస్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎన్ ఆర్ ఎస్ స్కూల్ ను శుక్రవారం ఆమె ప్రారంభించి మాట్లాడుతూ పాఠశాల స్థాయిలోనే విద్యార్థులకి మెరుగైన విద్య అందించి వారిని బాధ్యత గల పౌరులుగా తీర్చి దిద్దేలా ఎన్ ఆర్ ఎస్ యాజమాన్యం, ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. విద్యతో పాటు విద్యార్థులకు నైతిక, మానవతా విలువలు బోధించి విద్యార్థులను ఉన్నత పౌరులుగా తయారు చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీ పీ సీ సీ డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీ నారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ



చైర్మన్ వంగవీటి రామారావు, పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ జాస్తి సుబ్బారావు, స్తానిక కౌన్సిలర్ తోట జ్యోతి, కాంగ్రెస్ నాయకులు తోట శ్రీను, కంభంపాటి శ్రీనివాస్, ఎన్ ఆర్ ఎస్ విద్యా సంస్థల చైర్మన్ వడ్డే రాజేష్ చౌదరి, అడ్వైజరీ చైర్మన్ రవిశంకర్ రెడ్డి, డైరెక్టర్ మనోహర్ రెడ్డి, కరస్పాండెంట్ వేణుగోపాలరావు, ప్రిన్సిపాల్ గంధం వెంకటరమణ, వైస్ ప్రిన్సిపల్ పీ ఎన్ ఆర్, లెక్చరర్లు నటరాజ్, ఉపేందర్, రజనీ కుమార్, పీ ఆర్ వో మల్లికార్జున రావు పాల్గొన్నారు.





# ఇంటర్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ ఫలితాల్లో ఎన్ ఆర్ ఎస్ విద్యార్థిని ప్రతిభ

## 470 మార్కులకు 469 మార్కులు సాధించిన విమల

**కోదాడ, జూన్ 11(సాక్ష్యం)** ఇంటర్మీడియట్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్ష ఫలితాల్లో కోదాడ పట్టణంలోని ఎన్ ఆర్ ఎస్ కాలేజీ కి చెందిన ఎస్. విమల ఎం పీ సీ విభాగంలో 470 మార్కులకు గాను 469 మార్కులు. సాధించి రాష్ట్ర స్థాయిలో ఫస్ట్ ర్యాంకు సాధించింది. గురువారం కళాశాల లో జరిగిన కార్యక్రమంలో విమలను టీపీసీసీ డెలిగేట్ చింతకుంట లక్ష్మీనారాయణ రెడ్డి, కాలేజ్ చైర్మన్ వడ్డే రాజేష్ చౌదరి లు అభినందించారు. ఎన్ ఆర్ ఆర్ఎస్ కాలేజీ విద్యార్థులు భవిష్యత్తులో కూడా ఇలాంటి ఫలితాలను సాధించాలని వారు ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో కాలేజ్ అడ్వైజరీ చైర్మన్ రవిశంకర్ రెడ్డి, డైరెక్టర్ మనోహర్ రెడ్డి, కరస్పాండెంట్



వేణుగోపాలరావు, ప్రిన్సిపల్ గంధం వెంకటరమణ, వైస్ ప్రిన్సిపల్ పీ ఎన్ ఆర్, పలువురు లెక్చరర్లు పాల్గొన్నారు.

# సాయిబాబా గుడిలో పూజలు, అన్నదానం


## ఆలయ చైర్మన్ నల్లపాటి నరసింహారావు

**కోదాడ జూన్ 11(సాక్ష్యం)** కోదాడ మండలంలోని నల్లబండగూడెం గ్రామంలో ఉన్న షిర్డీ సాయిబాబా గుడిలో ఆలయ చైర్మన్ నల్లపాటి నరసింహారావు ఆధ్వర్యంలోగురువారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో అర్చకుడు సాయి శర్మ, గురవయ్య, గోపి, కోటేశ్వరరావు, వెంకన్న, ఆదినారాయణ, భక్తులు పాల్గొన్నారు.



# స్వామివారిని దర్శించుకున్న వెన్నవరం భూపాల్ రెడ్డి

**యాదగిరి కొండ సాక్ష్యం న్యూస్..** యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారిని తెలంగాణ రాష్ట్ర శాసన మండలి ప్రోటెం మాజీ చైర్మన్ వెన్న వరం భూపాల్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆయనకు మొదటగా ఆలయ సంప్రదాయ ప్రకారంస్వాగతం పలికి ప్రత్యేక వేద ఆశీర్వాదం అందచేశారు..ఆలయంలో స్వయంభూ మూర్తులను దర్శించుకుని,ఆలయ ముఖ మండపంలో సువర్ణ పుష్పార్చన పూజల్లో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. వీరి వెంట టిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్ రెడ్డి ఉన్నారు.



# ఆలయంలో ఏకాదశి లక్ష పుష్పార్చన పూజలు

**యాదగిరి కొండ సాక్ష్యం న్యూస్..** ఏకాదశి పర్వదినం సందర్భంగా గురువారం యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో లక్ష్మీ నరసింహులకు లక్ష పుష్పార్చన ఆలయ అర్చకులు ఘనంగా నిర్వహించారు. ప్రధానాలయం లోని ముఖమండపంలో నయన మనోహరంగా అలంకరించిన ఉత్సవ మూర్తులకు వేద మంత్రాలు,మంగళ వాయిద్యాల నడుమ సహస్రనామలతో లక్ష





పుష్పార్చన అత్యంత వైభవంగా చేపట్టారు. పాంచ రాత్ర ఆగమ శాస్త్రోక్తంగా లక్ష్మీ నరసింహుడికి వివిధ రకాల పుష్పాలతో లక్ష పుష్పార్చన నిర్వహించారు. లక్ష పుష్పార్చన విశిష్టతను ఆలయ అర్చకులు భక్తులకు తెలియజేసారు. లక్ష పుష్పార్చనలో భక్తులు పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. గురువారం వివిధ కైంకర్యాలలో 28,65,591/– ఆదాయం వచ్చినదని ఆలయ అధికారులు తెలిపారు.



# టీమ్ఇండియాపై అఫ్గానిస్థాన్ గెలుపు

## డక్‌వర్త్ లూయిస్ పద్ధతిలో 4 పరుగుల తేడాతో విజయం

2026 ట్రై సిరీస్‌లో యువ భారత్‌కు షాక్ తగిలింది. దంబుల్లా వేదికగా జరిగిన రెండో మ్యాచ్‌లో భారత్- ఏపై అఫ్గానిస్థాన్- ఏ డక్ వర్త్ లూయిస్ పద్ధతిలో 4 పరుగుల తేడాతో నెగ్గింది. మ్యాచ్‌కు వర్షం అంతరాయం కలిగించడంతో తొలుత ఆటను 49ఓవర్లకు కుదించారు. మొదట బ్యాటింగ్ చేసిన టీమ్‌ఇండియా 349-9 భారీ స్కోర్ చేసింది. అనంతరం మరోసారి వర్షం ఆటకు అంతరాయం కలిగించింది. దీంతో అఫ్గాన్ టార్గెట్‌ను 38 ఓవర్లలో 294గా నిర్ణయించారు. అయితే రెండో ఇన్నింగ్స్‌లో అఫ్గాన్ 25.5 ఓవర్లకు 177-2 వద్ద ఉన్న సమయంలో మళ్లీ వర్షం కురిసి మళ్లీ ఆట ఆగిపోయింది. డక్‌వర్త్ లూయిస్ ప్రకారం అప్పటికి అఫ్గాన్ నాలుగు పరుగుల ముందంజలో ఉంది. దీంతో డీఎల్ఎస్ పద్ధతిలో అఫ్గాన్ ఏ విజయం సాధించింది. అఫ్గాన్ జట్టులో ఇమ్రాన్ మీర్ (75లి పరుగులు), బషీర్ షా (51లి పరుగులు) హాఫ్ సెంచరీలతో రాణించారు. భారత బౌలర్లలో అర్షద్ ఖాన్, అనుకుల్ రాయ్ చెరో 1 వికెట్ దక్కించుకున్నారు. అంతకుముందు బ్యాటింగ్ చేసిన భారత్ 49 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 349 పరుగులు చేసింది. ప్రభ్‌సిమ్రన్ సింగ్ (84 పరుగులు), రుతురాజ్ గైక్వాడ్ (66 పరుగులు), తిలక్ వర్మ (66 పరుగులు) హాఫ్ సెంచరీలతో అదరగొట్టారు.

వైభవ్ సూర్యవంశీ (44 పరుగులు), సుయాన్ష్ షెడ్గే (40 పరుగులు) ఆకట్టుకున్నారు. అఫ్గాన్ బౌలర్లలో అబ్దుల్లా అహ్మద్జాయ్ 5 వికెట్లు, ఫర్మానుల్లా సఫీ 3, ఇమ్రాన్ మీర్ 1 వికెట్ దక్కించుకున్నారు. కాగా, ప్రస్తుత ట్రై సిరీస్‌లో భారత్ ఏ కు ఇది తొలి ఓటమి. గత మ్యాచ్‌లో శ్రీలంకతో నెగ్గిన తిలక్ సేన, ఈ మ్యాచ్‌లో ఓడింది. తదుపరి మ్యాచ్ జూన్ 15న శ్రీలంకతో ఆడాల్సి ఉంటుంది. ఆ తర్వాత 17న అఫ్గాన్‌తో తలపడాల్సి ఉంటుంది. అయితే ఈ సిరీస్‌లో భారత్ ఫైనల్‌కు చేరాలంటే ఈ రెండింటిలో కనీసం ఒక్కదాంట్లోనైనా నెగ్గాల్సిందే! తొలి మ్యాచ్‌లో శ్రీలంకపై విఫలమైన యువ ఆటగాడు వైభవ్ సూర్యవంశీ ఈ మ్యాచ్‌లో చెలరేగిపోయాడు. తొలి నుంచే దూకుడు ప్రదర్శిస్తూ స్కోర్ బోర్డును పరుగులు పెట్టించాడు. ఎడాపెడా బౌండరీలు బాదుతూ అదిరే ఆరంభం అందించాడు. అతడి దూకుడుకు భారత్ 7 ఓవర్లకు 74 పరుగులు చేసింది. అయితే 7.1 ఓవర్ వద్ద అబ్దుల్లా అహ్మద్జాయ్ బౌలింగ్‌లో వైభవ్ ఔటయ్యాడు. దీంతో తొలి వికెట్‌కు 74 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. అతడు 22 బంతుల్లోనే 200 స్ట్రైక్ రేట్‌తో 44 రన్స్ చేశాడు. ఆ తర్వాత ప్రియాంశ్ (8) విఫలమైనా, రుతురాజ్- తిలక్ అద్భుతంగా ఆడారు. చెరో హాఫ్ సెంచరీ బాదారు. చివర్లో సుయాన్ష్ మెరుపులు మెరిపించడంతో స్కోర్ 350కి చేరువగా వెళ్లింది.

## టీ20 శైలిలో ఆడిన వైభవ్

భారత మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ, 15 ఏళ్ల వైభవ్ సూర్యవంశీపై అధిక అంచనాలు పెట్టుకోవద్దని హెచ్చరించారు. వైభవ్ లాంటి ప్రతిభావంతుడైన యువ క్రికెటర్‌ను తనదైన శైలిలో ఎదగనివ్వాలని సౌరవ్ అన్నారు. అయితే, వైభవ్ రోజూ తనపై తానే అంచనాలను పెంచుకుంటున్నాడు. ప్రస్తుతం జాతీయ జట్టులో ఉన్న వైభవ్, ఇండియా 'ఎ' జట్టు తరఫున ఆడినప్పటి నుంచి మంచి ఫామ్‌లో ఉన్నాడు.అద్భుతమైన, ఆశాజనకమైన ఆరంభం లభించినప్పటికీ, యువ బ్యాటింగ్ సంచలనం వైభవ్ సూర్యవంశీ ఈరోజు ఇండియా 'ఎ' తరఫున తన తొలి అర్ధశతకాన్ని సాధించలేకపోయాడు. గురువారం దంబుల్లాలో ఆఫ్ఘనిస్తాన్ 'ఎ'తో జరిగిన ఇండియా 'ఎ' రెండవ లీగ్ మ్యాచ్‌లో, సూర్యవంశీ 44 పరుగులు చేసి పెవిలియన్‌కు తిరిగి వచ్చాడు. అంతకుముందు వరుస బౌండరీలతో మెరిసిన వైభవ్, అర్ధశతకం సాధించలేకపోయాడు.టాస్ ఓడిపోయి బ్యాటింగ్ ఎంచుకున్న భారత ఆటగాళ్లు ప్రభసిమ్రన్ సింగ్, వైభవ్ ఆరంభం నుంచే ఆఫ్ఘన్ బౌలర్లను దండించారు. వైభవ్ 22 బంతుల్లో 9 ఫోర్ల సహాయంతో 44 పరుగులు



చేశాడు. అతను అర్ధశతకానికి 6 పరుగుల దూరంలో అవుటయ్యాడు. కానీ, 15 ఏళ్ల బ్యాట్స్‌మెన్ వైభవ్ బ్యాటింగ్ శైలి అందరి దృష్టిని ఆకర్షించింది. వైభవ్ సూర్యవంశీ ఆడిన తీరు చూస్తే, అతను ఒక వన్డే మ్యాచ్‌ను టీ20 మ్యాచ్‌గా మార్చేశాడు. అతను వరుసగా రెండు బౌండరీలతో జట్టుకు బలమైన ఆరంభాన్ని అందించాడు. అంతకుముందు, శ్రీలంక 'ఎ' జట్టుపై వైభవ్ కేవలం 14 పరుగులకే ఔటయ్యాడు, కానీ ఆఫ్ఘనిస్తాన్ 'ఎ' జట్టుపై అతను అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడని నిరూపించుకున్నాడు.గత సంవత్సరం, వైభవ్ ఇంగ్లాండ్ అండర్-19 జట్టుపై కేవలం 52 బంతుల్లోనే సెంచరీ సాధించి వన్డే క్రికెట్‌లో అత్యంత వేగవంతమైన సెంచరీ రికార్డును నెలకొల్పాడు. ఆ సమయంలో ఆ రికార్డు గురించి తనకు తెలియదని చెప్పినప్పటికీ, వైభవ్ ఇలా అన్నాడు, "తదుపరి మ్యాచ్‌లో, పూర్తి 50 ఓవర్లు ఆడి 200 పరుగులు చేయడానికి ప్రయత్నిస్తాను. నేను ఎంత ఎక్కువ పరుగులు చేస్తే, జట్టుకు అంత ఎక్కువ ప్రయోజనం చేకూరుతుంది." నేటి మ్యాచ్‌లో, ఆఫ్ఘనిస్తాన్ ఆఫ్-సైడ్ ఫీల్డర్లు చాలా పటిష్టంగా ఉన్నా, బౌండరీ వద్ద స్వీపర్ కవర్ కీపర్ ఉన్నా, సూర్యవంశీ తాను క్రీజులో ఉన్న 22 బంతుల సమయంలో అసాధారణమైనదేమీ చేయడానికి ప్రయత్నించలేదు. దానికి బదులుగా, అతను బంతి తన వద్దకు వచ్చే వరకు వేచి ఉండి, ఆలస్యంగా ఆడాడు. దీనివల్ల అతను ఆఫ్-సైడ్‌లోని ఖాళీలోకి బంతిని సులభంగా పంపగలిగాడు. వైభవ్‌ను అవుటయ్యేలా చేసిన బంతి ఆఫ్ స్టంప్‌కు బయటగా వచ్చిన బౌన్సర్ అని గమనించాలి. మరోసారి, ఆఫ్ స్టంప్‌కు బయటగా వచ్చిన బౌన్సర్‌కే వైభవ్ అవుటయ్యాడు. ఇన్నింగ్స్‌లోని ఏడవ ఓవర్‌లో అతను చేసిన మరో పొరపాటు అతనికి భారీ మూల్యం చెల్లించేలా చేసింది.



## సచిన్ ఇచ్చిన ఆ చిన్న మెసేజ్ నా మైండ్‌ను రీసెట్ చేసింది

### టీమిండియా స్టార్ బ్యాటర్లు జెమిమా రోడ్రిగ్స్

భారత మహిళా క్రికెట్ జట్టు సాధించిన చరిత్రాత్మక వన్డే ప్రపంచకప్ విజయం వెనుక ఉన్న కొన్ని ఆసక్తికరమైన రహస్యాలను టీమిండియా స్టార్ బ్యాటర్లు జెమిమా రోడ్రిగ్స్, షెఫాలీ వర్మ తాజాగా వెల్లడించారు. గతేడాది నవీ ముంబై వేదికగా జరిగిన ప్రపంచకప్ సెమీఫైనల్‌లో ఆస్ట్రేలియాపై అద్భుత ఇన్నింగ్స్ ఆడిన తర్వాత.. క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ పంపిన ఒక ట్రైమ్లీ మెసేజ్ తనను మైండ్ రీసెట్ చేసుకునేలా చేసిందని జెమిమా రోడ్రిగ్స్ పేర్కొంది.

ఆస్ట్రేలియాపై జెమిమా ఆడిన అజేయ 127 పరుగుల ఇన్నింగ్స్ భారత్‌ను తొలిసారి ప్రపంచకప్ ఫైనల్‌కు చేర్చడమే కాకుండా.. దేశవ్యాప్తంగా ఆమెపై ప్రశంసల జల్లు కురిపించింది. అయితే ఆ ఆనందంలో కొట్టుకుపోకుండా సచిన్ ఇచ్చిన సలహా తనను గ్రౌండెడ్‌గా ఉంచిందని ఆమె తెలిపింది. ఆనాటి జ్ఞాపకాలను జెమిమా గుర్తుచేసుకుంటూ.. "సెమీఫైనల్లో ఆస్ట్రేలియాపై భారీ ఇన్నింగ్స్ ఆడటం, వారిని ఓడించిన ఆనందంలో గత రెండు రోజులుగా నా చుట్టూ చాలా హడావుడి నడిచింది. ఆ సమయంలో సచిన్ సర్ నా కోచ్ ప్రశాంత్ శెట్టికి ఫోన్ చేసి, నాకు ఒక సందేశాన్ని చేరవేయమని చెప్పారు" అని తెలిపింది. సచిన్ పంపిన సందేశాన్ని వివరిస్తూ.. "అసలు పని ఇంకా పూర్తి కాలేదని సచిన్ సర్ నాకు గుర్తుచేశారు. మనం ఇంకా ఫైనల్ గెలవాల్సి ఉంది. ఆ సెమీస్ విజయాన్ని పక్కన పెట్టి, ఫైనల్లో మళ్లీ 'జీరో' నుండి ఇన్నింగ్స్ ప్రారంభించాలని ఆయన చెప్పారు. ఆ మెసేజ్ నా మైండ్‌ను రీసెట్ చేసుకోవడానికి ఎంతగానో ఉపయోగపడింది" అని జెమిమా పేర్కొంది. గతంలో మనం ఏం చేశామనేది తర్వాతి మ్యాచ్‌లో మనల్ని గెలిపించదని, ప్రతి మ్యాచ్‌ను ఒక కొత్త ఆరంభంగా చూడాలని తాను అర్థం చేసుకున్నానని, ఆ దిగ్గజం ఇచ్చిన సలహా ఫైనల్‌కు ముందు తనకు ఎంతో స్పష్టతనిచ్చిందని జెమిమా జోడించింది. ఆస్ట్రేలియాను దాటుకుని ఫైనల్ చేరిన భారత్.. టైటిల్ పోరులో సౌతాఫ్రికాను ఓడించి సరికొత్త చరిత్ర సృష్టించింది. ఆ ఫైనల్ మ్యాచ్‌లో 87 పరుగులతో పాటు 2/36 వికెట్లు తీసి ఆల్‌రౌండ్ ప్రదర్శనతో భారత్‌ను గెలిపించిన షెఫాలీ వర్మ.. ఫైనల్‌కు ముందు తన తండ్రి ఇచ్చిన మోటివేషన్ గురించి మాట్లాడింది. "ఫైనల్‌కు ముందు మాకు రెండు రోజులు గ్యాప్ దొరికింది. ఆ సమయంలో మా నాన్న నాకు ఒక వాయిస్ నోట్ పంపారు. 'కష్టపడి ఆడు, మైదానంలో నీ అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వు. షెఫాలీ వర్మ భారత్‌కు ప్రపంచకప్ అందించిందని చరిత్రలో లిఖించబడాలి' అని ఆ వాయిస్ నోట్‌లో చెప్పారు" అని షెఫాలీ తెలిపింది. ఆ వాయిస్ నోట్ తనలో మరింత కసిని రగిల్చిందని, కేవలం తన కోసమే కాకుండా తన తండ్రి కోసం, దేశం కోసం రాణించాలనే పట్టుదలతో మైదానంలో సర్వస్వం ఒడ్డి ఆడానని షెఫాలీ వివరించింది.

## లియోనెల్ మెస్సీ పాస్‌పోర్ట్ డేటా లీక్

ప్రపంచంలో అత్యధిక ఆదరణ కలిగిన క్రీడల్లో ఫుట్‌బాల్ ముందు వరుసలో ఉంటుంది. మ్యాచ్‌లను చూసేందుకు కోట్లాది మంది. మరి అలాంటి ఫుట్‌బాల్ సంగ్రామం జూన్ 11 నుంచి ప్రారంభం కానుంది. అమెరికా, కెనడా, మెక్సికో సంయుక్తంగా ఈ ప్రపంచ కప్‌కు ఆతిథ్యం ఇస్తున్నాయి. కానీ, ఈ టోర్నీ ప్రారంభానికి ముందు అనేక వివాదాల్లో ఇరుక్కొంటోంది.




తాజాగా, ప్రపంచ దిగ్గజ ఆటగాడు లియోనెల్ మెస్సీ, ఆయన సహచరుల పాస్‌పోర్ట్ డేటా ఇప్పుడు లీకయ్యింది. మరో 24 గంటల్లో ప్రారంభం కానున్న ఫీఫా ప్రపంచ కప్ 2026ను వరుస వివాదాలు వెంటాడుతున్నాయి. తాజాగా, లియోనెల్ మెస్సీతో పాటు ఆయన అర్జెంటీనా సహచరుల పాస్‌పోర్ట్ డేటా లీక్ అయ్యింది. మంగళవారం ఐస్‌లాండ్‌తో జరిగిన ప్రపంచ కప్‌కు ముందు వార్మప్ మ్యాచ్ కోసం అర్జెంటీనా జట్టులోని లియోనెల్ మెస్సీతో సహా ప్రతి ఆటగాడి పాస్‌పోర్ట్ వివరాలు, ఒక భద్రతా లోపం కారణంగా లీక్ అయ్యాయని రాయిటర్స్ వార్తా సంస్థ ఒక నివేదికలో పేర్కొంది. అధికారిక జట్టు జాబితాలో ఉన్న పాస్‌పోర్ట్ నంబర్లు, మీడియా, ప్రజలకు విడుదల చేసే ముందు వాటిని బ్లర్ చేయాల్సి ఉంది. కానీ అలబామాలోని జోర్డాన్-హేర్ స్టేడియంలో వాటిని ఎటువంటి మార్పులు చేయకుండానే విడుదల చేశారు. కానీ, ఐస్‌లాండ్ ఆటగాళ్లు తమ పాస్‌పోర్ట్ వివరాలను సమర్పించకపోవడంతో అవి బయటకు రాలేదు. దీనిపై స్పందించాల్సింగా అర్జెంటీనా ఫుట్‌బాల్ ఫెడరేషన్, ఫీఫాను రాయిటర్స్ సంప్రదించింది. ఫిఫా ప్రపంచకప్‌ను చుట్టుముట్టిన వివాదాల్లో ఇది తాజాది. ప్రపంచకప్‌లో పాల్గొనడానికి వచ్చిన సెనెగల్ ఆటగాళ్లను అమెరికాలోని విమానాశ్రయంలో మితిమీరిన భద్రతా తనిఖీలకు గురిచేశారంటూ వచ్చిన ఒక వీడియో తీవ్ర కలకలం రేపింది. సాడియో మానే, కాలిడౌ కౌలిబాలీ వంటి సూపర్ స్టార్స్ ఉన్న ఈ సెనెగల్ జట్టు... విమానం దిగిన తర్వాత శాన్ ఆంటోనియోలోని ఎయిర్‌పోర్ట్ టార్మాక్‌పైనే మెటల్ డిటెక్టర్లతో భద్రతా తనిఖీలు చేయించుకుంటుండగా ఎవరో వీడియో తీసినట్లు ఆరోపణలు వచ్చాయి. స్పెయిన్ వంటి జట్లకు ఇలాంటి కఠినమైన తనిఖీలు చేయలేదని, కేవలం సెనెగల్ జట్టుకే ఎందుకు చేశారని పలువురు నెటిజన్లు ప్రశ్నించారు. న్యూయార్క్‌లో ఉజ్బెకిస్థాన్ జట్టుకు కూడా ఇలాంటి అనుభవమే ఎదురైందని మరికొందరు ఆరోపించారు. మరోవైపు, అమెరికాలో ప్రవేశానికి అనుమతించకపోవడంతో సోమాలియాకు చెందిన ప్రపంచకప్ రెఫరీ ఒకరు బుధవారం తన దేశానికి చేరుకున్నారు. అక్కడ ఆయనకు మద్దతుదారులు, అధికారులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తదుపరి ప్రపంచకప్‌లో తాను భాగం కావాలని కోరుకుంటోన్నానని, సోమాలియా యువత తమ దేశాన్ని చూసి గర్వపడాలని పిలుపునిచ్చారు. టోర్నమెంట్ కోసం ఫీఫా తుది జాబితాలో చోటు దక్కించుకున్న తర్వాత ఒమర్ అర్తాన్ ప్రపంచ కప్‌లో అధికారికంగా వ్యవహరించనున్న సోమాలియాకు చెందిన మొదటి రిఫరీ కానున్నారు. ఆఫ్రికాలోని అగ్రశ్రేణి రిఫరీలలో ఒకరైన ఆయన.. 2025లో ఆ ఖండంలోని ఉత్తమ పురుష రిఫరీగా ఎంపికయ్యారు. శనివారం మియామి అంతర్జాతీయ విమానాశ్రయంలో అతడ్ని అడ్డుకోవడంపై అమెరికా కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ స్పందించింది. భద్రతాపరమైన ఆందోళన కారణంగా అనుమతించలేదని ఒక ప్రకటనలో తెలిపింది. అయితే ఆ వివరాలను మాత్రం వెల్లడించలేదు. ఈ నేపథ్యంలో ఆయన టోర్నమెంట్ రిఫరీల జాబితా నుంచి ఫీఫా తొలగించింది.గత వారం అర్తాన్‌కు అమెరికా పర్యటనకు వీసా జారీ అయిందని, దానిని ప్రాసెస్ చేసిన కెన్యాలోని సోమాలియా రాయబార కార్యాలయం తెలిపింది. అమెరికా, మెక్సికో, కెనడా సంయుక్తంగా ఈ టోర్నమెంట్‌కు ఆతిథ్యం ఇస్తున్నాయి. మియామిలోని వారి శిక్షణా కేంద్రంలో ఇతర ప్రపంచ కప్ రిఫరీలను అర్తాన్ కలవాల్సి ఉంది.

## సిరాజ్‌ను తప్పించడంపై విమర్శలు

ఐర్లాండ్, ఇంగ్లాండ్ టీ20 సిరీస్‌ల కోసం ఎంపిక చేసిన భారత జట్టు నుంచి మహమ్మద్ సిరాజ్‌ను తప్పించి, ప్రసిద్ధ్ కృష్ణను ఎంపిక చేయడంపై సర్వత్రా చర్చ జరుగుతోంది. వైట్ బాల్ క్రికెట్‌లో సిరాజ్‌కు వరుసగా అవకాశాలు రావడం లేదని, కేవలం బుమ్రా అందుబాటులో లేనప్పుడే అతడిని ఆడిస్తున్నారని గణాంకాలు చెబుతున్నాయి. అలాంటప్పుడు జట్టును ప్రకటించిన కొద్ది రోజులకే 'పనిభార నిర్వహణ' పేరిట సిరాజ్‌కు విశ్రాంతి ఇవ్వడంపై సెలక్టర్ల నిర్ణయాన్ని విశ్లేషకులు తప్పుబడుతున్నారు. ఐర్లాండ్, ఇంగ్లాండ్‌లతో జరగబోయే టీ20 సిరీస్‌ల కోసం భారత జట్టులో మహమ్మద్ సిరాజ్ పేరు కనిపించడం కొంత ఆశ్చర్యం కలిగించింది. ఎందుకంటే, అంతర్జాతీయ టీ20ల్లో సిరాజ్‌ను.. ఇటీవల పెద్దగా ఆడిన దాఖలాలు లేవు. రోహిత్ శర్మ సారథ్యంలో జూన్ 2024లో బార్బడోస్‌లో టీ20 ప్రపంచకప్ గెలిచినప్పటి నుంచి, సిరాజ్ కేవలం ఒకే ఒక ద్వైపాక్షిక టీ20ఐ సిరీస్ ఆడాడు. 2024లో శ్రీలంకతో సిరీస్‌లో బరిలోకి దిగాడు. 2026 టీ20 ప్రపంచ కప్‌లో, జస్‌ప్రీత్ బుమ్రాకు విశ్రాంతి ఇచ్చినప్పుడు యూఎస్‌ఏతో జరిగిన ఒకే ఒక్క మ్యాచ్‌లో సిరాజ్ ఆడాడు. హర్షిత్ రాణా గాయ పడటం వల్ల సిరాజ్‌కు అనివార్యంగా చోటు దక్కింది. లేకపోతే బెంచ్‌పై కూర్చొనేవాడే. మరోవైపు వన్డేలలో కూడా భారత జట్టు



ప్రణాళికల్లో సిరాజ్ ప్రాధాన్యత క్రమంగా తగ్గింది. 2023 ప్రపంచ కప్ తర్వాత, భారత్ ఆడిన 23 వన్డేలలో అతడు కేవలం తొమ్మిదింటిలో మాత్రమే ఆడాడు; ఛాంపియన్స్ ట్రోఫీ జట్టులో చోటు కోల్పోయాడు. అతడి కళ్ల ముందే ఎంతో మంది టీమిండియా తరఫున వన్డేల్లో డెబ్యూ చేశారు. ఇక అయితే జస్‌ప్రీత్ బుమ్రా అందుబాటులో లేకపోవడంతో 2025లో ఆస్ట్రేలియా సిరీస్, ఈ ఏడాది జనవరిలో న్యూజిలాండ్ వన్డేల కోసం అతడిని తిరిగి జట్టులోకి తీసుకున్నారు. 2025లో దక్షిణాఫ్రికాతో స్వదేశంలో జరిగిన సిరీస్ కోసం బుమ్రా తిరిగి వచ్చినప్పుడు, సిరాజ్ మరోసారి తుది జట్టులో చోటు కోల్పోయాడు. నిజానికి వైట్ బాల్ క్రికెట్‌లో సిరాజ్‌ను ఆడించడం అనేది.. ప్రణాళికల్లో భాగం కాదు అనే విషయం గణాంకాల ద్వారా తెలిసిపోతోంది. ఎందుకంటే పనిభారం కారణంగా బుమ్రా తప్పుకున్నప్పుడే.. ఈ హైదరాబాదీ పేసర్ వన్డే, టీ20లలో ఆడాడు. అందులో భాగంగానే ఇంగ్లాండ్, ఐర్లాండ్ టీ20ఐల కోసం బుమ్రాకు మళ్లీ విశ్రాంతినివ్వడంతో, సిరాజ్‌ను జట్టులోకి తీసు తీసుకున్నారు. కానీ జట్టును ప్రకటించిన కొద్ది రోజులకే 'పనిభార నిర్వహణ' కింద ప్రసిద్ధ్ కృష్ణను తీసుకుంటూ సిరాజ్‌ను తప్పించడం ఆశ్చర్యం కలిగించింది. భారత టీ20 ప్రణాళికల్లో దాదాపుగా చోటు దక్కించుకోలేక, వన్డేలలో కూడా ప్రాధాన్యత కోల్పోయిన ఒక బౌలర్‌కు అకస్మాత్తుగా విశ్రాంతి ఎందుకు అవసరమైంది? అనే ప్రశ్నపై ప్రస్తుతం చర్చ జరుగుతోంది. ఈ ప్రశ్నకు బీసీసీఐ, భారత సెలక్టర్ల వద్ద సమాధానం ఉందా.. అంటే లేదనే సమాధానం వినిపిస్తోంది.



## అక్టోబర్ 4 నుండి ఐసీసీ వన్డే ప్రపంచకప్

### 2027 ప్రపంచకప్ షెడ్యూల్ విడుదల

క్రికెట్ లవర్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఐసీసీ మెన్స్ వన్డే వరల్డ్ కప్ తాత్కాలిక షెడ్యూల్ వచ్చేసింది. అక్టోబర్ 4 నుండి నవంబర్ 21 ఈ మెగా టోర్నీ జరగనున్నట్టు తెలుస్తోంది. దక్షిణాఫ్రికా, జింబాబ్వే, నమీబియాలలో ఈ మ్యాచ్‌లు జరగనున్నట్టు తెలుస్తోంది. గత నెలలో అహ్మదాబాద్ వేదికగా జరిగిన ఐసీసీ బోర్డు మీటింగ్ ఈ తేదీలపై ఏకాభిప్రాయం కుదిరిందని.. జూలైలో ఎడిన్‌బర్గ్‌లో జరగబోయే ఐసీసీ వార్షిక సర్వసభ్య సమావేశంలో ఈ తేదీలపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉందని నివేదికలు స్పష్టం చేశాయి.ఈ నివేదిక ప్రకారం..ఈ మెగా టోర్నీలోని మెజారిటీ మ్యాచ్‌లు దక్షిణాఫ్రికాలోనే జరగనున్నట్టు తెలుస్తోంది. ఈ టోర్నమెంట్ మొత్తంలో 54 మ్యాచ్‌ల జరగనుండగా అందులో సుమారు 41 మ్యాచ్‌లుకు దక్షిణాఫ్రికాలోని 8 స్టేడియాలు ఆతిత్యం ఇవ్వనున్నట్టు తెలుస్తోంది. ఇక జింబాబ్వేలోని విక్టోరియా ఫాల్స్, హరారే స్పోర్ట్స్ క్లబ్, బులవాయోలోని క్వీన్స్ స్టేయాల్లో 8 నుండి 10 మ్యాచ్‌లు జరగనుండగా మిగతా మూడు మ్యాచ్‌లు నమీబియాలో జరగనున్నాయి. అయితే ఇప్పటి వరకు టీ20 ప్రపంచ కప్, ఛాంపియన్స్ ట్రోఫీ, మహిళల టీ20 ప్రపంచ కప్‌లకు ఆతిథ్యం ఇచ్చిన సౌత్రాఫ్రికా 2003 మూడు తర్వాత తొలిసారి మెన్స్ వరల్డ్ కప్ టోర్నమెంట్‌ను నిర్వహించబోతుంది. అయితే ఈ వరల్డ్ కప్ టోర్నమెంట్‌ను పాత పద్దతిలోనే నిర్వహించబోతుంది. గతంలో జరిగిన రెండు ఎడిషన్లలో కేవలం 10 జట్లే పాల్గొనగా.. తాజాగా 2027లో జరగబోయే మెన్స్ వరల్డ్ కప్‌లో మళ్లీ 14 జట్ల ఫార్మాట్‌ను తీసుకురాబోతున్నారు.. అంటే మొత్తం 14 జట్లను రెండు గ్రూప్‌లుగా డివైడ్ చేసి.. ప్రతి గ్రూప్ నుండి టాప్ 3 స్థానాల్లో నిలిచిన జట్లను సూపర్ సిక్స్‌కు ఎంపిక చేస్తారు. ఇక ఐసీసీ సభ్య దేశాలైన దక్షిణాఫ్రికా, జింబాబ్వేలు దీనికి నేరుగా అర్హత సాధించగా, నమీబియా మాత్రం క్వాలిఫికేషన్ మ్యాచ్ ఆడిన తర్వాత సూపర్ సిక్స్‌కు రావాల్సి ఉంటుంది.

## ప్రపంచకప్‌లో ఫియర్‌లెస్ గేమ్ ఆడుతాం

### టీమిండియా కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్

ఐసీసీ మహిళల టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీలో ఫియర్‌లెస్ గేమ్ ఆడుతామని టీమిండియా కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ తెలిపింది. పాకిస్థాన్‌తో జరిగే తొలి మ్యాచ్ నుంచే ఫియర్‌లెస్ అప్రోచ్‌ను అనుసరిస్తామని స్పష్టం చేసింది. దాయాదీ పాకిస్థాన్‌తో ఆదివారం బర్మింగ్‌హామ్ వేదికగా జరిగే తొలి మ్యాచ్‌తో హర్మన్‌సేన్ టీ20 ప్రపంచకప్ క్యాంపైన్‌ను ప్రారంభించనుంది. ఈ మెగా టోర్నీకి ముందు రెండు వామప్ మ్యాచ్‌లు ఆడిన భారత్ ఒకటి గెలిచి మరొకటి ఓడింది. ఇంగ్లండ్‌తో వామప్ మ్యాచ్ పరాజయం అనంతరం మీడియాతో మాట్లాడిన హర్మన్‌ప్రీత్ కౌర్.. ఈ మ్యాచ్‌లు మెగా టోర్నీ ప్రారంభానికి ముందు ఎంతో ఆత్మవిశ్వాసాన్ని ఇచ్చాయని తెలిపింది. 'ఈ రెండు ప్రాక్టీస్ గేమ్స్ మాకు మంచి ఆత్మవిశ్వాసాన్ని ఇచ్చాయి. ఇంగ్లండ్‌తో మ్యాచ్‌లో ఓడిపోయినప్పటికీ.. రిచా ఘోష్ బ్యాటింగ్ మాకు పెద్ద సానుకూల అంశం. క్రీజులో నిలబడితే ఎప్పుడైనా మ్యాచ్‌ను మలుపు తిప్పగలమనే నమ్మకం మాకు కలిగింది. కీలకమైన భాగస్వామ్యాలను నెలకొల్పకపోవడంతోనే ఇంగ్లండ్‌తో మ్యాచ్‌లో ఓటమిపాలయ్యాం. టీ20 క్రికెట్‌లో మిడిల్ ఓవర్లలో భాగస్వామ్యాలు చాలా కీలకం. అవి మాకు దక్కలేదు. కానీ రిచా



అద్భుతంగా బ్యాటింగ్ చేసింది. మెగా టోర్నీకి ముందు జట్టులోని ప్రతీ ప్లేయర్‌కు అవకాశాలు కల్పించడంపై మా మేనేజ్‌మెంట్ ప్రత్యేకంగా ఫోకస్ పెట్టింది. అందరికి తగినన్ని అవకాశాలు వచ్చాయి. టోర్నీలో తొలి మ్యాచ్ నాటికే ఇక్కడి పరిస్థితులపై అవగాహన తెచ్చుకోవడం చాలా కీలకం.తొలి మ్యాచ్‌లోనే పాకిస్థాన్‌ను ఢీకొట్టబోతున్నాం. ప్రపంచవ్యాప్తంగా క్రికెట్ అభిమానులు ఆసక్తిగా చూస్తారనడంలో సందేహం లేదు. బర్మింగ్‌హామ్ మైదానానికి కూడా పెద్ద ఎత్తున వస్తారని భావిస్తున్నా. ప్రేక్షకుల కోలాహలంతో స్టేడియం హోరెత్తిపోతుంది. మేం కూడా మ్యాచ్ కోసం ఆత్రుతగా ఎదురు చూస్తున్నాం. నిర్భయంగా ఆడేందుకు ప్రయత్నిస్తాం. దూకుడును కొనసాగించి విజయం సాధిస్తాం.'అని హర్మన్ ప్రీత్ కౌర్ తెలిపింది.పాకిస్థాన్, ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా, బంగ్లాదేశ్, నెదర్లాండ్స్ జట్లతో భారత్ గ్రూప్-ఏలో ఉంది. మహిళల టీ20 ప్రపంచకప్‌లో భారత్ ఇప్పటి వరకు టైటిల్ గెలవలేదు. 2020లో ఫైనల్ చేరుకున్నప్పటికీ ఆస్ట్రేలియా చేతిలో ఓటమిపాలైంది. తాజా ఎడిషన్ అతిపెద్ద టోర్నీగా నిలవనుంది. ఇందులో తొలిసారిగా 12 జట్లు పోటీపడుతున్నాయి.ఆతిథ్య దేశం ఇంగ్లండ్‌తో పాటు, భారత్, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, పాకిస్థాన్, శ్రీలంక, వెస్టిండీస్, న్యూజిలాండ్ జట్లు నేరుగా అర్హత సాధించాయి. బంగ్లాదేశ్, స్కాట్లాండ్, ఐర్లాండ్, నెదర్లాండ్స్ జట్లు క్వాలిఫయర్ల ద్వారా ఈ టోర్నీకి ఎంపికయ్యాయి. ఈ టోర్నీలో మొత్తం 33 మ్యాచ్‌లు ఏడు వేదికల్లో జరగనున్నాయి. జూన్ 30, జూలై 2న సెమీ-ఫైనల్స్, జూలై 5న లార్డ్స్‌లో ఫైనల్ జరగనుంది.

సాక్ష్యం

CINEMA

హైదరాబాద్
శుక్రవారం 12 జూన్ 2026





## విశాల్ స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన 'మకుటం'.. యాక్షన్ మోడ్‌లో అదిరిన టీజర్

'మార్క్ ఆంటోనీ', 'మద గజ రాజా' చిత్రాలతో విశాల్ మంచి విజయాల్ని అందుకున్నారు. విశాల్ కెరీర్‌లోనే 'మకుటం' ఓ స్పెషల్ ప్రాజెక్ట్‌గా నిలబోతోంది. హీరోగా, దర్శకుడిగా విశాల్ చేసిన తొలి ప్రాజెక్ట్ ఇదే. సూపర్ గుడ్ ఫిల్మ్స్ బ్యానర్‌లో 99వ సినిమాగా 'మకుటం' రూపుదిద్దుకుంటోంది. స్వర్గీయ నిర్మాత ఆర్.బి. చౌదరి ఆధ్వర్యంలో ఈ ప్రతిష్టాత్మక చిత్రం రాబోతోంది. రవి అరసు అందించిన కథ ఈ సినిమాకి ప్రధాన ఆకర్షణ. ఇప్పటి వరకు రిలీజ్ చేసిన పోస్టర్లు, గ్లింప్స్ అన్నింటికీ ఆడియెన్స్ నుంచి అద్భుతమైన రెస్పాన్స్ దక్కింది. ఈ రోజు (జూన్ 11) మేకర్స్ టీజర్‌ను విడుదల చేశారు. మండుతున్న శవం.. అందులోంచి సిగరెట్ వెలిగించుకుంటూ ఇచ్చిన హీరో ఎంట్రీ అదిరిపోయింది. ఇక ఇందులో అంజలి మాస్ యాక్షన్‌ను చూడొచ్చు. అంజలి ఓ కొత్త అవతారంలో కనిపించ నున్నారు. ఇక విశాల్ అయితే మూడు డిఫరెంట్ గెటప్స్‌లో తన విశ్వరూపం చూపించారు. ఈ టీజర్‌లోని విజువల్స్, యాక్షన్ సీక్వెన్స్, బీజీఎం అన్నీ కూడా అద్భుతంగా కుదిరాయి. ఇదొక యాక్షన్ ప్యాక్డ్ మూవీ అని టీజర్‌ని చూస్తేనే తెలుస్తోంది. హీరోగా, దర్శకుడిగా విశాల్ అద్భుతమైన పనితీరుని కనబర్చా రని టీజర్ స్పష్టంగా చెబుతోంది. స్టైలిష్, విజువల్ ట్రీట్‌లా విశాల్ ఈ మూవీని తెరకెక్కించారు. సినిమాటోగ్రాఫర్ రిచర్డ్ ఎం నాథన్, జి.వి. ప్రకాష్ కుమార్ అందించిన నేపథ్య సంగీతం సినిమాకి ప్రధాన బలం కానున్నాయి. ఈ సినిమాకి ఎడిటర్‌గా ఎన్.బి. శ్రీకాంత్, జి. దురైరాజ్ ప్రొడక్షన్ డిజైనర్‌గా పని చేశారు. మొత్తం మీద ఈ టీజర్ ఒక్కసారిగా 'మకుటం'పై భారీ అంచనాల్ని పెంచేసింది. విశాల్ త్రిపాత్రాభినయం, స్టైలిష్ దర్శకత్వం, ఆకట్టుకునే సాంకేతిక నైపుణ్యం, ఆసక్తికరమైన కథనం అన్నీ కలిసి ఈ చిత్రాన్ని అతని కెరీర్‌లోనే క్రేజీ ప్రాజెక్టులలో ఒకటిగా నిలబెట్టాయి. 'మకుటం' జూలైలో విడుదల కానుంది.

## జూలై 2న ప్రపంచవ్యాప్తంగా ప్రీమియర్‌కుసిద్ధమైన 'ఇసాకపట్నం'

### .. ప్రతీకారం, రాజకీయాల చుట్టూ తిరిగే పవర్‌ఫుల్ థ్రిల్లర్

ప్రైమ్ వీడియో తన అత్యంత ఆసక్తికరమైన తెలుగు ఒరిజినల్ సిరీస్'ఇసాకపట్నం' స్ట్రీమింగ్ తేదీని అధికారి కంగా ప్రకటించింది. గ్యారీబీహెచ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ ఏడు ఎపిసోడ్‌ల యాక్షన్ థ్రిల్లర్జూలై 2 నుంచి ప్రపంచవ్యాప్తంగా ప్రైమ్ వీడియో లో ప్రేక్షకులముం దుకు రానుంది. భారతదేశంలో అత్యంత ప్రజాదరణ పొందిన ఓటీటీ వేదిక ప్రైమ్వీడియో తన ప్రతిష్టాత్మక తెలుగు ఒరిజినల్ సిరీస్ 'ఇసాకపట్నం' ప్రపంచవ్యాప్త ప్రీమియర్ తేదీని అధికారికంగా ప్రకటించింది. ప్రతీకారం, అధికారం, కుటుంబ రాజకీయాలు, గ్యాంగ్ వార్నేపథ్యంలో రూపొందిన ఈ యాక్షన్ థ్రిల్లర్ సిరీస్ జూలై 2 నుంచిప్రైమ్ వీడియో లో స్ట్రీమింగ్ కానుంది. గ్యారీ బీహెచ్ దర్శకత్వం వహించిన ఈ సిరీస్‌కు ప్రశాంత్ రాఘతికథా రచన అందించగా, తాజుద్దీన్ సయ్యద్ సంభాషణలు రాశారు. తమడా మీడియా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రాహుల్ తమడా, సైదీప్ రెడ్డిబొర్రా నిర్మించారు. ఒక కల్పిత పోర్ట్ టౌన్ నేపథ్యంలో సాగే 'ఇసాకపట్నం' కథలోఅధికారం కోసం జరిగే పోరాటాలు, కుటుంబ విభేదాలు, రాజకీయకుట్రలు, గ్యాంగ్‌స్టర్ సంఘర్షణలు ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. ఈ సిరీస్‌లో సముద్రఖని, ఐశ్వర్య రాజేష్ ప్రధాన పాత్రల్లో నటించగా, సునీల్, నరేష్ అగస్త్య, మెరిన్ ఫిలిప్, సుధాకర్ కోమకుల, రాజీవ్కనకాల, మైమ్ గోపి, రోహిణి, బెనర్జీ, జ్వాలా కోటి, రవివర్మ, రాజాచెంబోలు తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ సందర్భంగా ప్రైమ్ వీడియో ఇండియా ఒరిజినల్స్ హెడ్ నిఖిల్మాధోక్ మాట్లాడుతూ , "దక్షిణ భారతీయ కథలతో ఇప్పటికేవిభిన్నమైన ఒరిజినల్స్‌ను ప్రేక్షకులకు అందిస్తున్నాం. ఇప్పుడు'ఇసాకపట్నం' ద్వారా మరొక శక్తివంతమైన కథను ప్రపంచవ్యాప్తంగాతీసుకెళ్తు న్నారు. ప్రతీకారం, భావోద్వేగాలు, అనూహ్య మలుపులు నిండిన ఈ సిరీస్ ప్రేక్షకులను పూర్తిగా ఆకట్టుకుంటుందని నమ్ముతున్నాం. సముద్రఖని, ఐశ్వర్య రాజేష్ అద్భుత నటనతో పాటుగ్యారీ బీహెచ్ దర్శకత్వం ఈ కథకు మరింత బలం చేకూర్చాయి" అనితెలిపారు. నిర్మాతలు



రాహుల్ తమడా, సందీప్ రెడ్డి బొర్రా మాట్లాడుతూ, ""ఇసాకపట్నం' ఒక రివెంజ్ థ్రిల్లర్ మాత్రమే కాదు. వ్యక్తిగత నష్టం, విశ్వాసం, కుటుంబ విభేదాలు, రాజకీయ ఆధిపత్య పోరాటం వంటిఅంశాలను భావోద్వేగంగా మిళితం చేసిన కథ ఇది. ఒక పోర్ట్ టౌన్ప్రపంచాన్ని అత్యంత సహజంగా తెరపై ఆవిష్కరించడానికి మాబృందం ఎంతో కృషి చేసింది. ఈ కథను ప్రపంచవ్యా ప్తంగా ప్రేక్షకులముందుకు తీసుకురావడంలో ప్రైమ్ వీడియో లో కలిసి పనిచేయడంఆనందంగా ఉంది" అన్నారు. తెలుగుతో పాటు తమిళ, హిందీ భాషల్లో డబ్బింగ్ వెర్షన్, అలాగేఇంగ్లీష్ సహా 15 భాషల్లో సబ్‌టైటిల్స్‌తో 'ఇసాకపట్నం' జూలై 2 నుంచి భారతదే శంతో పాటు 240కి పైగా దేశాలు, ప్రాంతాల్లోప్రేక్షకులకు అందుబాటులోకి రానుంది. ఇదిలా ఉంటే, ప్రైమ్ డే సందర్భంగా ప్రైమ్ వీడియో అందిస్తున్నప్రత్యేక కంటెంట్ లైనప్‌లో 'ఇసాకపట్నం' కూడా ఒక ప్రధానఆకర్షణగా నిలవనుంది.

## ఉత్కంఠ రేకెత్తించేలా సాగిన 'థాంక్యూ సుబ్బారావు' టీజర్

'ఓ.. పిట్టకథ', 'అన్నపూర్ణ ఫోటో స్టూడియో' 'రేపు ఉదయం పది గంటలకు' వంటి చిత్రాలతో దర్శకుడిగా చెందు ముద్దు మంచి పేరు సంపాదించు కున్నారు. ఆయన దర్శకత్వంలో రానున్న సరికొత్త సినిమా 'థాంక్యూ సుబ్బారావు. ఈ మూవీని కె రాఘవేంద్ర రెడ్డి సమర్పణలో కుర్ర పొడక్షన్స్ బ్యానర్ మీద దినేష్ కుర్ర నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో



చంద్రహాస్ కోట్ల, లావణ్య సాహుకార, రోహిత్ రెడ్డి యర్రంరెడ్డి, మురళీధర్ గౌడ్ తదితరులు ముఖ్య పాత్రల్ని పోషించారు. తాజాగా ఈ మూవీ నుంచి ఫస్ట్ లుక్‌తో పాటుగా టీజర్‌ను రిలీజ్ చేశారు. 'థాంక్యూ సుబ్బారావు' టీజర్‌ను గమనిస్తే ఎన్నో అంశాలను మేళవంచి తెరకెక్కించినట్టుగా కనిపిస్తోంది. కామెడీ, యాక్షన్, లవ్, సస్పెన్స్, థ్రిల్ ఇలా అన్ని అంశాల్ని జోడించి 'థాంక్యూ సుబ్బారావు'ని తెరకెక్కించారు. టీజర్ చాలా ప్లెజెంట్‌గా కనిపిస్తోంది. మురళీధర్ గౌడ్ డైలాగ్స్ కామెడీగా ఉన్నాయి. హీరో హీరోయిన్ల ట్రాక్. ట్రైన్‌లోని అమ్మాయి.. సస్పెన్స్ ఎలిమెంట్స్ ఇలా అన్నీ కూడా ఆసక్తిని పెంచేశాయి. ఇలాంటి ఓ డిఫరెంట్ సబ్జెక్ట్, కంటెంట్ మూవీని ఆడియెన్స్ తప్పకుండా ఆదరిస్తారు. ఈ చిత్రానికి ప్రిన్స్ హెన్రీ సంగీత దర్శకుడిగా, పంకజ్ తొట్టాడ కెమెరామెన్‌గా పని చేస్తున్నారు. డి. వెంకట్ ప్రభు ఎడిటర్‌గా వర్క్ చేస్తున్నారు. ముందుందు మరిన్ని అప్డేట్‌లతో ఆడియెన్స్‌ను అలరించనున్నారు.

## దురంధర్ బాగా నచ్చింది: పవన్ కళ్యాణ్

ఈ మధ్య కాలంలో ఇండస్ట్రీలో సూపర్ హిట్ అందుకున్న చిత్రం 'ధురంధర్'పై ఇప్పటికే సినీ ప్రముఖులు ప్రశంసలు కురిపించగా.. తాజాగా దీని ఫ్యాన్స్ లిస్ట్‌లో అగ్ర కథానాయకుడు పవన్ చేరారు. ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన 'ధురంధర్', 'బారాముల్లా' చిత్రాల గురించి మాట్లాడారు. 'ధురంధర్' మొదటి భాగం తనకు నచ్చిందని పవన్ చెప్పారు. కథను చాలా ధైర్యంగా చూపించారని అన్నారు. దర్శకుడు ఇలాంటి గొప్ప కథను



తెరకెక్కించిన విధానం ఆకట్టుకుందన్నారు. ముఖ్యంగా మేకింగ్ స్టైల్ బాగుందని ప్రశంసించారు. తాను బిజీగా ఉండడం వల్ల 'ధురంధర్ 2' చూడలేకపోయినట్లు వెల్లడించారు. ఇక తనకు హారర్ జానర్ సినిమాలంటే ఇష్టమని తెలిపిన పవన్ 'బారాముల్లా' గురించి ప్రస్తావించారు. 1980ల చివర్లో తాను షూటింగ్‌ల కోసం శ్రీనగర్ వెళ్లిన రోజులను గుర్తుచేసుకున్నారు. 'నాకు హారర్ సినిమాలు చూడడం అంటే ఆసక్తి. అవి మన మనసును కథలో పూర్తిగా లీనం చేస్తాయి. నాకు నిద్ర రానప్పుడు ఏదైనా హారర్ సినిమా చూస్తాను. కశ్మీర్ నేపథ్యంలో తెరకెక్కిన 'బారాముల్లా' నాకు పాత జ్ఞాపకాలను గుర్తుచేసింది. నేను 1987–1989లో షూటింగ్‌ల కోసం కశ్మీర్ వెళు ్తుండేవాడిని. అప్పుడే అక్కడ గందరగోళాన్ని స్వయంగా చూశాను. కశ్మీరీ పండిట్లు పడిన బాధలను గమనించాను. ఎవరైనా గెట్‌అవుట్.. ఇక్కడినుంచి వెళ్లిపోండి అంటే నాకు నచ్చదు. దాన్ని భరించడం చాలా కష్టం.

## 'కొత్త మలుపు' నా జీవితంలో నిజంగానే ఒక కొత్త మలుపు"

### – 'కొత్త మలుపు' హీరోయిన్ భైరవి ఆర్ధ్యా
### – భైరవి ఆర్ధ్యాతో మీడియా ప్రతినిధులు స్పెషల్ చిట్‌చాట్

సింగర్ సునీత తనయుడు ఆకాష్ హీరోగా, భైరవి ఆర్ధ్యా హీరోయిన్‌గా, శివ వరప్రసాద్ దర్శకత్వంలో తాటి బాలకృష్ణ నిర్మించిన 'కొత్త మలుపు' చిత్రం జూన్ 12న ప్రేక్షకుల ముందుకు రానున్న సందర్భంగా హీరోయిన్ భైరవి ఆర్ధ్యా మీడియా ప్రతి నిధులతో ప్రత్యేకంగా ముచ్చటించారు. అస్సాం నుంచి వచ్చి తెలుగు భాష నేర్చుకుని, కొనసీమ అమ్మాయి పాత్రలో నటించిన ఆమె తన సినీ ప్రయాణం, సినిమా విశేషాలు, భవిష్యత్ లక్ష్యాల గురించి ఈ చిట్‌చాట్‌లో ఆసక్తికర విషయాలు పంచుకున్నారు.

**ప్రశ్న: మీ నేపథ్యం గురించి చెప్పండి. అస్సాం నుంచి టాలీవుడ్ వరకు మీ ప్రయాణం ఎలా సాగింది?**

భైరవి ఆర్ధ్యా: నేను అస్సాంకు చెందిన అమ్మాయిని. మా కుటుంబంలో అమ్మ, నాన్న, చెల్లెలు అందరూ అక్కడే ఉంటారు. చిన్నప్పటి నుంచే సినిమాలు, నటన అంటే చాలా ఇష్టం. తెలుగు సినిమాలు కూడా చూస్తూ పెరిగిన నేను ఒక రోజు నటిగా మారాలనే కల కనడం ప్రారంభించాను. ఆ కలనే లక్ష్యంగా పెట్టుకుని అడుగులు వేసాను.

**ప్రశ్న: 'కొత్త మలుపు' సినిమాలో అవకాశం ఎలా వచ్చింది?**

భైరవి: నా చదువుతో పాటు ఆడిషన్స్ ఇవ్వడం మొదలుపెట్టాను. అప్పట్లో నాకు తెలుగు అస్సలు రాదు. అయిన ప్పటికీ వెనక్కి తగ్గలేదు. దాదాపు రెండు మూడు సంవత్సరాల పాటు నిరంతరం ఆడిషన్స్ ఇస్తూ, తెలుగును నేర్చుకునేందుకు ప్రత్యేకంగా ప్రయత్నించాను.
చుట్టుపక్కల వాళ్లతో తెలుగులో మాట్లాడటానికి ప్రయత్నిస్తూ భాషపై పట్టు సాధించాను. ఆ కృషి ఫలితమే ఈ సినిమా.

**ప్రశ్న: సినిమాలో మీ పాత్ర గురించి చెప్పండి.**

భైరవి: ఈ చిత్రంలో నా పాత్ర పేరు వరలక్ష్మి . ఆమె కొనసీమకు చెందిన అమాయకమైన గ్రామీణ యువతి. చాలా స్వేచ్ఛగా, మనసుకు నచ్చినట్టు జీవించే అమ్మాయి. సహజత్వానికి దగ్గరగా ఉండే అందమైన పాత్ర ఇది. నటిగా నాకు మంచి అవకాశాన్ని ఇచ్చిన క్యారెక్టర్.

**ప్రశ్న: కొనసీమ నేపథ్యంలో నటించడం ఎలా అనిపించింది?**

భైరవి: కొనసీమ ప్రకృతి అందాలు నన్ను చాలా ఆకట్టుకున్నాయి. కొబ్బరి తోటలు, అక్కడి సంస్కృతి, ఆహారం అన్నీ నాకు కొత్త అనుభవం. ముఖ్యంగా సీఫుడ్ చాలా నచ్చింది. అస్సంలోని మా జీవన శైలి వేరు ఇక్కడి కొనసీమ లైఫ్‌స్టైల్ వేరుగా ఉంటాయి. అందుకే షూటింగ్ ప్రారంభానికి ముందు నెల రోజుల పాటు అక్కడే ఉండి స్థానికుల జీవనశైలి, డ్రెస్సింగ్, బాడీ లాంగ్వేజ్, యాస అన్నింటినీ పరిశీలించి నేర్చుకున్నాను. అందుకే ఇప్పుడు నన్ను చూసి చాలామంది అస్సాం నుంచి వచ్చానని గుర్తించలేరు. అచ్చ తెలుగమ్మాయి అని అందరూ అంటున్నారు.

**ప్రశ్న: ఈ సినిమాలో మీకు ఎదురైన ప్రధాన సవాళ్లు ఏమిటి?**

భైరవి: భాషే పెద్ద సవాలు. తెలుగు నేర్చుకున్నప్పటికీ గోదావరి ప్రాంత యాసను పట్టుకోవడం అంత సులభం కాదు. అలాగే వర్షాకాలంలో షూటింగ్ జరగడంతో వాతావరణ పరిస్థితులు కూడా కొంత ఇబ్బంది కలిగించాయి. అయితే టీమ్ అందరి సహకారంతో ఆ సవాళ్లను అధిగమించగలిగాను.

**ప్రశ్న: దర్శకుడు, హీరో నుంచి**



**ఎలాంటి సహకారం లభించింది?**

భైరవి: దర్శకుడు శివ వరప్రసాద్ గారు చాలా ఓపికగా ప్రతి సన్నివేశాన్ని వివరించేవారు. ఏ డైలాగ్ అర్థం కాకపోయినా సులభంగా చెప్పి నటించడానికి సహాయపడ్డారు. హీరో ఆకాష్ కూడా ఎంతో సహకరించారు. కొత్త వ్యక్తినైనా ఎక్కడా అసౌకర్యంగా అనిపించలేదు. వీరందరి సహకారంతో నేను ఈ సినిమా బెటర్‌గా చేయగల ిగాను అని చెప్పగలను.

**ప్రశ్న: తెలుగు సినీ పరిశ్రమ గురించి మీ అభిప్రాయం?**

భైరవి: నేను స్కూల్ రోజుల నుంచే తెలుగు సినిమాలకు అభిమానిని. ముఖ్యంగా ఇక్కడి కథలు, భావోద్వేగాలు చాలా బాగుంటాయి. టాలీవుడ్‌లో అందరూ ఎంతో ప్రోత్సాహకరంగా వ్యవహరించారు. ఇక్కడికి వచ్చిన తర్వాత నటనలో కూడా చాలా విషయాలు నేర్చుకున్నాను. హైదరాబాద్‌లోని నటరంగ్ థియేటర్‌లో ఆరు నెలల పాటు యాక్టింగ్ శిక్షణ కూడా తీసుకున్నాను.

**ప్రశ్న: మీకు ఇష్టమైన తెలుగు హీరోలు, హీరోయిన్లు ఎవరు?**

భైరవి: హీరోల్లో పవన్ కళ్యాణ్ గారు, మహేష్ బాబు గారు చాలా ఇష్టం. హీరోయిన్లలో రష్మిక మందనా, సమంత గారిని ఎంతో అభిమాని స్తాను.

**ప్రశ్న: హైదరాబాద్‌లో మీకు నచ్చిన విషయం ఏమిటి?**

భైరవి: హైదరాబాద్ అంటే ముందుగా గుర్తొచ్చేది చికెన్ దమ్ బిర్యానీ. నాకు చాలా ఇష్టం. నగర వాతావరణం, ఇక్కడి ప్రజల ఆతిథ్యం కూడా బాగా నచ్చాయి.

**ప్రశ్న: 'కొత్త మలుపు' సినిమా చూసారా? ఎలా అనిపించింది?**

భైరవి: అవును. నేను ఇప్పటికే మూడు సార్లు సినిమా చూశాను. చాలా బాగా వచ్చింది. ఇందులో కుటుంబ భావోద్వేగాలు, వినోదం, కామెడీ, సస్పెన్స్ అన్నీ ఉన్నాయి. ప్రతి వర్గం ప్రేక్షకుడికి కనెక్ట్ అయ్యే అంశాలు ఉన్నాయి. ప్రేక్షకులు తప్పకుండా ఆదరి స్తారని నమ్ముతున్నాను.

**ప్రశ్న: ఓటీటీ ప్రాజెక్టులపై ఆసక్తి ఉందా?**

భైరవి: ఖచ్చితంగా ఉంది. నాకు మంచి కథ, మంచి పాత్ర. అది సినిమా అయినా, ఓటీటీ ప్రాజెక్ట్ అయినా నేను సిద్ధమే. నటిగా మంచి పేరు తెచ్చుకోవడం, నా తల్లిదండ్రులు గర్వపడేలా చేయడం నా లక్ష్యం.

**ప్రశ్న: మీకు స్ఫూర్తి ఎవరు?**

భైరవి: ఒక్కరి పేరును చెప్పడం కష్టం. ప్రతి సీనియర్ ఆర్టిస్ట్ ప్రయాణం నుంచి ఏదో ఒకటి నేర్చుకుంటున్నాను. వారి కష్టాలు, విజయాలు నాకు స్ఫూర్తినిస్తాయి.

**ప్రశ్న: గ్లామర్‌పై మీ అభిప్రాయం?**

భైరవి: గ్లామర్ ఒక హీరోయిన్‌కు అవసరమే. కానీ అది మాత్రమే సరిపోదు. నటన, పాత్రల ఎంపిక, ప్రేక్షకులను ఆకట్టుకునే ప్రదర్శన కూడా అంతే ముఖ్యమైనవి. మంచి సినిమాలు చేస్తూ నటిగా గుర్తింపు పొందాలని కోరుకుంటున్నాను.

**చివరగా...**
"తెలుగు ప్రేక్షకులు నాకు ఎంతో ప్రేమ చూపిస్తున్నారు. అందరి ఆశీర్వాదాలు, ప్రేమ ఎప్పుడూ ఉండాలి. 'కొత్త మలుపు' సినిమాను థియేటర్లలో చూసి ఆదరించండి. మీ అందరికీ హృదయ పూర్వక ధన్యవాదాలు" అని భైరవి ఆర్ధ్యా తెలిపారు.

అస్సాం నుంచి వచ్చి టాలీవుడ్ స్క్రీన్‌పై వాలిన ఓ ముద్దుగుమ్మ... 'కొత్త మలుపు'తో తెలుగు ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఆమె ప్రయాణం ఎలాంటి కొత్త మలుపులు తిరుగుతుందన్నదే ఇప్పుడు టాలీవుడ్‌లో హాట్ టాపిక్

## "దీవాన" మీ మనసును హత్తుకునే బ్యూటిఫుల్ లవ్ స్టోరీ మూవీ

### – ట్రైలర్ లాంచ్ ఈవెంట్ లో ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్

**"దీవాన" సినిమాను ఎంత నిజాయితీగా రూపొందించారో ట్రైలర్ తోనే తెలుస్తోంది - మాస్ కా దాస్ హీరో విశ్వక్ సేన్**

శుభం సినిమాతో మంచి విజయాన్ని అందుకున్న యంగ్ టాలెంటెడ్ యాక్టర్ హర్షిత్ రెడ్డి హీరోగా నటిస్తున్న కొత్త సినిమా "దీవాన". ఈ చిత్రాన్ని అర్హ మీడియా, వీ స్టూడియోస్ బ్యానర్ పై వాసుదేవ్ కొప్పినేని, శ్రీదేవి కార్యంపూడి నిర్మిస్తున్నారు. ఈ బ్యూటిఫుల్ లవ్ స్టోరీతో హీరోయిన్ స్నేహ మణిమేగలై, దర్శకుడు శ్రీకాంత్ సంగిశెట్టి పరిచయం కానున్నారు. "దీవాన" సినిమా గీతా ఫిల్మ్ డిస్ట్రిబ్యూటర్స్ ద్వారా ఈ నెల 19న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వస్తోంది. ఈ రోజు ఈ చిత్ర ట్రైలర్ లాంచ్ ఈవెంట్ ను హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్, మాస్ కా దాస్ హీరో విశ్వక్ సేన్, ప్రొడ్యూసర్ ధీరజ్ మొగిలినేని అతిథులుగా పాల్గొన్నారు.



Published ,printed and owend by Sudheer Kumar Katepally printed at Sree sesha Sai enterprises , plot no .98/part 1,co-operative industrial estate phase-II, Gandhi nagar Hyderabad,Medchal Malkajgiri , Telangana-500037. Published at 68-5-1/1,Near Municipal Complex , Patamata,N.T.R , Andhra Pradesh-520010 .Editor : Sudheer kumar katepally ph: 9000657700, PRGI NO: APTEL/26/A2264